సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం | 5 అక్టోబర్ 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 343
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం అశ్వయుజ మాసం త్రయోదశి మ.12.52 వరకు, శతభిషం ఉ.6.46 వరకు, వర్జ్యం మ.12.58 నుంచి 2.31 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.10 నుంచి 4.57 వరకు

### పిఓకెను ఇండియాలో
## కలిపేస్తాం


6లో

కేంద్రమంత్రి జైశంకర్ సంచలన ప్రకటన

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాన్ని భారతదేశంలో కలపాలనే డిమాండ్ ఇప్పటిది కాదు. వాస్తవానికి అక్కడి ప్రజలు మనదేశంలో కలవాలని ఎప్పటినుంచో కోరుకుంటున్నారు. ఉద్యమాలు కూడా చేస్తున్నారు. ఆ ఉద్యమాలను పాకిస్తాన్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోంది.

### ముంచుకొస్తున్న
## 'శక్తి' తుఫాన్



- ఏపీ, తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన వాతావరణ శాఖ

వివరాలు లోపలి పేజీల్లో

### యువతలోని నైపుణ్యాభివృద్ధికి
# పీఎం-సేతు
### 62 వేల కోట్ల విలువైన పథకాలను ప్రారంభించిన ప్రధాని

- దేశవ్యాప్తంగా 47 స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు
- విద్య, నైపుణ్యాభివృద్ధి, ఎంట్రప్రెన్యూర్‌షిప్
- 4 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇచ్చే 'స్టూడెంట్ క్రెడిట్ కార్డు'
- బీహార్‌ని పురోగతి మార్గం పట్టించిన ఎన్డీఏ సర్కార్
- 'జన నాయక్' గౌరవాన్ని కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు
- నితీశ్ సర్కార్‌పై మోడీ ప్రశంసలు


2లో

ఆర్జేడీ పాలనలో బిహార్ విద్యాపరంగా వెనుకబడిందని, అందుకే వలసలు పెరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఇలాంటి దుర్భర పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ పురోగతి మార్గం పట్టించిందని ప్రశంసలు కురిపించారు. శనివారం బిహార్లో యువత కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రారంభించిన ప్రధాని మోదీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. "రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీ సభ్యులు తరచుగా జన్ నాయక్ అని ప్రశంసిస్తారు. వాస్తవానికి ఇది ఓబీసీ నాయకుడైన బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్కు సంబంధించిన గౌరవనీయ పదం.

### ఆటో డ్రైవర్ల కోసం
# ఉబర్ తరహా యాప్




- డ్రైవర్ల సంక్షేమం బోర్డు ఏర్పాటు చేస్తాం
- ఆటోలపై జరిమానాల భారం తగ్గిస్తాం
- ఆటో డ్రైవర్ సేవలో...' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 2.90 లక్షల డ్రైవర్ల ఖాతాల్లో రూ.463 కోట్ల జమ

అనవసరంగా ఉన్న జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. చలనా విధానాన్ని సరళీకృతం చేయటంతో పాటు ఆటోలను ఈవీలుగా మారుస్తాం.. దీనికి ప్రభుత్వం సహకరిస్తుంది. ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు... ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉంటాయి. ప్రజలను ఇబ్బంది పెట్టకండి. మీరు సహకరిస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది." అని ముఖ్యమంత్రి అన్నారు. సీఎం క్యాంప్ ఆఫీసు నుంచి సభా ప్రాంగణం వరకు 14 కిలోమీటర్ల దూరం సీఎం ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటిం చారు. ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించి లబ్దిదారులకు చెక్కులు అందించారు.

వివరాలు-2లో

## నవంబరు 23న భారత్‌కు నీరవ్ మోడీ?
### అప్పగింతకు లైన్ క్లియర్!


6లో


### ఆటో డ్రైవర్లకు అండగా
# కూటమి ప్రభుత్వం

- అర్హులైన అందరి ఖాతాల్లో రూ. 15 వేల చొప్పున జమ
- ఆర్థికంగా ఇబ్బందులున్నా ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తున్నాం
- కూటమి పాలనలో ప్రజలకిచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నాం
- గత ప్రభుత్వం గ్రీన్ టాక్స్‌తో నడ్డివిరిస్తే.. కూటమి ప్రభుత్వం ఆదుకుంది
- 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్


2లో

"సమర్థమైన నాయకత్వం, ప్రణాళికాబద్ధమైన పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుంది. అందుకు కూటమి ప్రభుత్వ పాలనే నిలువెత్తు నిదర్శనమ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, హామీలకు కార్యరూపం ఇస్తూ ప్రజలందరికీ అండగా నిలుస్తున్నట్టు తెలిపారు. స్త్రీ శక్తి పథకంతో ఇబ్బందిపడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలు వింటూ ఎల్లప్పుడూ వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

### ఆటో డ్రైవర్లకు అండగా
# కూటమి సర్కార్


3లో

- ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రి కందుల, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని
- ఆటో రిక్షా, క్యాబ్‌ల డ్రైవర్లకు ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం
- రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి
- ఎన్నికల్లో ఇవ్వని హామీని నెరవేర్చిన సీఎం బాబు

### మహిళలు నిలదొక్కుకునేందుకు
# అండగా ఉంటాం

- స్వర్ణలత అనే మహిళ ఆటోలో ప్రయాణించిన లోకేష్
- మహిళల సమస్యలపై చొరవ చూపుతున్న లోకేష్‌కు కృతజ్ఞతలు



3లో

విజయవాడలో ఆటోడ్రైవర్ సేవలో పథకం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సుమారు 11.5 కి.మీ.లు ఆటోలో ప్రయాణించారు. ఉండవల్లి నివాసం నుంచి ప్రకాశం బ్యారేజి, వీఎంసి ఆఫీసు, కాళేశ్వరరావు మార్కెట్, ఏలూరు లాకులు, సీతంపేట గేటు, సింగ్ నగర్ ఫ్లైఓవర్, డాబాకొట్టు సెంటర్ మీదుగా మాకినేని బసవపున్నయ్య స్టేడియంకు చేరుకున్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




మన సెల్‌లో పెడితే బాగుండు చికెన్ బిర్యానీ, సెల్‌ఫోన్ సౌకర్యం దొరికేది !

### అన్ని వర్గాలకు అండగా
# ఎన్డీయే సర్కార్


2లో

- జిల్లాలో 22,955 మంది ఆటో డ్రైవర్లకు రూ.34.43 కోట్లు
- ఇంచార్జి మంత్రి బాల వీరాంజనేయ స్వామి

ప్రభుత్వం చేపట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో " కార్యక్రమం కింద జిల్లాలో 22 వేల 955 మంది డ్రైవర్లకు 34 కోట్ల 43 లక్షలు లబ్ది చేకూరిందని జిల్లా సాంఘిక సంక్షేమ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి డా.డోలా బాల వీరంజనేయ స్వామి వెల్లడించారు. విశాఖపట్నం చిల్డ్రన్ ఏరినాలో "ఆటో డ్రైవర్ల సేవలో "కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వాలన చేసి మంత్రి ప్రారంభించారు.

### ఇచ్చిన హామీలే కాకుండా
# చెప్పని పథకాలు కూడా అమలు

- ఏలూరు జిల్లాలో 10 వేల 655 మంది లబ్ధిదారులకు రూ. 16 కోట్లు పంపిణీ
- ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్


2లో


దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో పాల్గొని ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ దారు లకు 15 వేల రూపాయల చొప్పున చెక్కును స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, మేయర్ షేక్ నూర్జహాన్ లతో కలిసి మంత్రి అందజేశారు.

### 57.11 లక్షల మందికి
# ఉచిత వైద్య పరీక్షలు

- మహిళ ఆరోగ్యం-కుటుంబం, శక్తిమంతం స్ఫూర్తితో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- ముగిసిన 'స్వస్థ్ నారీ' వైద్య శిబిరాల నిర్వహణ



2లో

'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ' నినాదంతో రాష్ట్రంలో గతనెల 17 నుంచి గురువారం వరకు నిర్వహించిన ప్రత్యేక శిబిరాల ద్వారా 57.11 లక్షల మంది మహిళలు, చిన్నారులు వైద్య సేవలు పొందారు. కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు 26 జిల్లాల్లో కలిపి 16రోజులపాటు 25,192 వైద్య శిబిరాలు నిర్వహించినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించినందు వల్లే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ పరీక్షలు జరిగాయని పేర్కొన్నారు.



దీన్ని చేయడానికి చాలా మార్గాలు ఉన్నాయి, కానీ ఉత్తమ మార్గం ప్రారంభించడమే"

- ఎపిజె అబ్దుల్ కలాం



"మీ ముఖాన్ని ఎల్లప్పుడూ సూర్యకాంతి వైపు ఉంచండి - అప్పుడు నీడలు మీ వెనుక పడతాయి."

- రాజేంద్ర ప్రసాద్



"స్వస్థత అంటే నష్టం ఎప్పుడూ లేదని కాదు. అంటే నష్టం ఇకపై మన జీవితాలను నియంత్రించదు"

- సర్వేపల్లి రాధాకృష్ణన్

# ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్

**● డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం ● ఆటోలపై జరిమానాల భారం తగ్గిస్తాం ● ఆటో డ్రైవర్ సేవలో...' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

**● 2.90 లక్షల డ్రైవర్ల ఖాతాల్లో రూ.463 కోట్ల జమ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనవసరంగా ఉన్న జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. చలనా విధానాన్ని సరళీకృతం చేయటంతో పాటు ఆటోలను ఈవీలుగా మారుస్తాం.. దీనికి ప్రభుత్వం సహకరిస్తుంది. ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు... ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉంటాయి. ప్రజలను ఇబ్బంది పెట్టకండి. మీరు సహకరిస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది." అని ముఖ్యమంత్రి అన్నారు. సీఎం క్యాంప్ ఆఫీసు నుంచి సభా ప్రాంగణం వరకు 14 కిలోమీటర్ల దూరం సీఎం ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించి లబ్దిదారులకు చెక్కులు అందించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు వారి బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేశారు. రాష్ట్రంలోని 2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లు జమ చేశారు. సభా ప్రాంగణంలో డ్రైవర్లు అందించిన ఖాకీ చొక్కాలను ధరించి సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ..."కూటమి పాలనలో ప్రజల కష్టాలు తీరాయి. సంక్షేమం దరిచేరింది. ఉబర్, ర్యాపిడో వంటి యాప్ లు ఉన్నాయి. వీటి ద్వారా ఆటో డ్రైవర్లు కొంత మేర ఇబ్బంది పడుతున్నారు. వాటిని ప్రభుత్వం కంట్రోల్ చేయలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఆటో డ్రైవర్ల కోసం ఓ యాప్ తెస్తాం. ఆ యాప్ ద్వారా ఆటో డ్రైవర్లకు బుకింగ్ లు వచ్చేలా చూస్తాం. కిరాయి కోసం ఆటో స్టాండుకు వెళ్లి పడిగాపులు పడే అవసరం లేకుండా టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తాం. ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి యాప్ ద్వారా మీకు అవకాశాలు దొరికేలా చేస్తాం. యాప్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఖర్చు పెడతాం. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి...ఆటో డ్రైవర్ల భవిష్యత్తును మరింత మంచిగా తీర్చిదిద్దేలా పనిచేస్తాం. ఆటో, మాక్సి క్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. ఎవరికి లంచాలు ఇవ్వకుండా, కార్యాలయాలకు తిరగకుండా అర్హుల అందరి బ్యా ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. అర్హులు ఏ ఒక్కరికి డబ్బులు జమ కాకపోయినా ప్రభుత్వానికి చెప్పండి... అర్హతను బట్టి ఖాతాలో వేస్తాం."అని సీఎం చెప్పారు.

**గుంతలు పూడ్చాం... ఆటో రిపేర్ల ఖర్చు తగ్గించాం**

"గత పాలకులు రోడ్లను అస్సలు ఏ మాత్రం పట్టించుకోలేదు... ధ్వంసం చేశారు. మేం వచ్చేసరికి రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. గత పాలకుల హయాంలో వాహనాల్లో ప్రయాణిస్తే ఒళ్లు హూనం అయ్యేది. ఆటోల రిపేర్లకే ఎక్కువ డబ్బులు ఖర్చు అయ్యేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్ల రిపేర్లపై పెద్ద ఎత్తున ఫోకస్ పెట్టాం. రాష్ట్రంలో 23 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసి గుంతలు లేని రోడ్లను తయారు చేశాం. దీంతో వాహనాలు సాఫీగా సాగుతున్నాయి. రిపేర్లు ఖర్చు తగ్గింది. గతంలో ఆటోలపై పెద్ద ఎత్తున జరిమానాలు విధించేవారు.

**ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పండిఆ**

"ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్థిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి. డ్రైవర్లకు పండుగ. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. 15 నెలల్లో ప్రతీ పేదవాడి జీవితంలో మార్పు తెచ్చే దిశగా మెరుగైన పాలన అందిస్తూ వచ్చాం. కూటమి ప్రభుత్వం సూపర్ 6 అమలు చేస్తుంటే... ప్రధాని మోదీ సూపర్ జీఎస్టీ తెచ్చి ఆర్థిక భారం తగ్గించారు. చెప్పిన పని చెప్పినట్లుగా చేసే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. దేశ చరిత్రలో మరే రాష్ట్రంలో లేని సంక్షేమం సూపర్ 6 ద్వారా ఏపీలోనే అమలు చేస్తున్నాం. స్త్రీశక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేసే స్వేచ్ఛ ఇచ్చింది. ఆటో డ్రైవర్ కుటుంబంతో కలిసి ఇవాళ వేదిక వరకూ వచ్చాను... వారి కుటుంబం కష్ట సుఖాలను తెలుసుకున్నాను. అన్నా క్యాంటీన్లలో రూ.5కే ఆహారం పెడుతున్నాం. మధ్యాహ్నం పిల్లలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం. దసరా జరుపుకున్నాం... ఓజీ సినిమా చూశాం.. ఇప్పుడు ఆటో డ్రైవర్ల సేవలో ఉన్నాం. ఇలా నిత్యం ఏదోక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమం చేపడుతూనే ఉన్నాం. ఆటోడ్రైవర్ల ఇంట్లో ఆడబిడ్డలు కూడా రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు ప్రయాణం వాడుకోవచ్చు. స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అయ్యింది. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో అందరికీ ఉచిత ఆరోగ్య బీమా కల్పించాం. 25 లక్షల వరకూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందుతాయి. డ్రైవర్ల కోసమే కాదు... ప్రజలందరికీ మంచి జరిగేలా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. మంచి చేస్తోన్న కూటమి ప్రభుత్వం గురించి డ్రైవర్లంతా ప్రజలకు వాస్తవాలు వివరించాలి. మంచి చేస్తున్న ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి. ప్రజలంతా ఆనందంగా ఉండటమే కూటమికి కావాల్సింది." అని సీఎం వివరించారు.



"దుష్టశక్తులను అంతం చేసినందుకు దసరా, దీపావళి పండుగలు జరుపుకుంటాం. ఈ పండుగలను మనం స్ఫూర్తిగా తీసుకోవాలి. మన సంస్కృతిలో భాగమైన పండుగల్ని ఉత్సాహంతో చేసుకోవాలి. ఆ పండుగల సారాంశాన్ని గ్రహించాలి. రాష్ట్రానికి మళ్లీ దుష్ట శక్తులు రాకుండా జాగ్రత్త పడాలి. ఈ పండుగలు నేర్పించే పాఠాలను అర్థం చేసుకోవాలి. 16 నెలల క్రితం వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. పాలన ఎక్కడికక్కడ ఆగిపోయింది. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూడా గత పాలకులు నడవనీయలేదు. 16 నెలల క్రితం వరకూ పరదాలు కట్టుకుని, గోతులు తవ్వారు. ప్రజల్ని భయాందోళనలో ఉంచారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. పేదల సంక్షేమంలోనూ డబ్బులు బొక్కేసిన వాళ్లు రాజకీయానికి పనికిరారు. ఇలాంటి దుష్టశక్తులు రాకుండా, ప్రజలకు చెడు జరగకుండా కాపాడుకోవాలి. మనకు ఇక ఈ వైకుంఠపాళి వద్దు. గుజరాత్ లో 25ఏళ్లుగా ఉన్న సుస్థిర పాలనను స్ఫూర్తిగా తీసుకోవాలి. కేంద్రంలో 15ఏళ్లుగా ఎన్డీఏ ఉన్నందునే ప్రజల కష్టాలు తీరాయి. వైకుంఠపాళీ వల్ల రాష్ట్రానికి ఇబ్బందులే అందుకే అలాంటి వారి పాలన మనకు వద్దు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అభివృద్ధి. 16 నెలల కాలంలో వ్యవస్థలను గాడిలో పెట్టాం. సంపద సృష్టించి పేదలకు పంచుతూ సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గతంలో మాదిరిగా పరదాలు కట్టుకుని రాలేదు... ఆటోలో దర్జాగా వచ్చాం. 2024లో జరిగిన ఎన్నికలు నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఈ స్ట్రైక్ రేట్ ఇంకా పెరగాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**కష్ట, సుఖాలు తెలుసుకుంటూ ఆటోలో ప్రయాణం...**

సీఎం చంద్రబాబు తన నివాసం నుంచి సభా ప్రాంగణం వరకు ఆటోలో ప్రయాణించారు. సుమారు 14 కిలోమీటర్ల దూరం సీఎం ఆటోలో ప్రయాణించారు. ముఖ్యమంత్రితో పాటు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ వేర్వేరుగా ఆటోల్లో ప్రయాణించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఆటో డ్రైవర్ సేవలో పథకం లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, మాధవ్ ఆటోల్లో ప్రయాణించారు. వారి కుటుంబ స్థితిగతులను నేతలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. రోజుకు 10 నుంచి 12 గంటల పాటు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నామని సీఎం అడిగిన ఓ ప్రశ్నకు ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ సమాధానమిచ్చారు. ఆటో ద్వారా ప్రజలను, ప్రయాణికుల్ని గమ్య స్థానాలకు చేరుస్తూ చేస్తున్న సేవ అభినందనీయమని సీఎం బదులిచ్చారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని సీఎం హామీ ఇచ్చారు. తల్లికి వందనం, దీపం-2.0 వంటి పథకాలు అందాయా..., రేషన్ ద్వారా బియ్యం తీసుకుంటున్నారా అని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అలాగే పిల్లలను చక్కగా చదివించుకోవాలని... పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంచేలా చూడాలని ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ దంపతులకు సీఎం సూచించారు. ఆటోల్లో వెళ్తున్న చంద్రబాబును, ఇతర నేతలను చూసి ప్రజలు సంతోషంతో కేరింతలు కొట్టారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ నేతలు ముందుకు కదిలారు. ప్రకాశం బ్యారేజీ నుంచి కాళేశ్వరరావు మార్కెట్, ఏలూరు లాకులు, ముత్యాలంపాడు గవర్నమెంటు ప్రెస్ మీదుగా సీఎం సహా ఇతర నేతలు ఆటోల్లో ప్రయాణించారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**● అర్హులైన అందరి ఖాతాల్లో రూ. 15 వేల చొప్పున జమ ● ఆర్థికంగా ఇబ్బందులున్నా ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తున్నాం ● కూటమి పాలనలో ప్రజలకిచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నాం ● గత ప్రభుత్వం గ్రీన్ టాక్స్‌తో నడ్డివిరిస్తే.. కూటమి ప్రభుత్వం ఆదుకుంది ● 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 'సమర్థమైన నాయకత్వం, ప్రణాళికాబద్ధమైన పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుంది. అందుకు కూటమి ప్రభుత్వ పాలనే నిలువెత్తు నిదర్శనమ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, హామీలకు కార్యరూపం ఇస్తూ ప్రజలందరికీ అండగా నిలుస్తున్నట్టు తెలిపారు. స్త్రీ శక్తి పథకంతో ఇబ్బందిపడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలు వింటూ ఎల్లప్పుడూ వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. శనివారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో కలసి ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉండవల్లి లోటస్ పాయింట్ నుంచి విజయవాడ సింగ్ నగర్ వరకు జి. రాజేష్ అనే ఆటో డ్రైవర్ కి చెందిన ఆటోలో అతని కుటుంబ సభ్యులతో కలసి ప్రయాణించారు. అనంతరం సింగ్ నగర్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ. "కూటమి ప్రభుత్వం ప్రతి వర్గానికి అండగా ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో వివిధ సందర్భాల్లో ఆటో డ్రైవర్లను కలిసినప్పుడు గ్రీన్ టాక్స్ తో పడుతున్న ఇబ్బందులు నా దృష్టికి తీసుకువచ్చారు. రహదారుల నిర్వహణ చేయకపోవడం వల్ల ఏ విధంగా నష్టపోతున్నది చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిన్నర లోపే ఆ సమస్యలకు పరిష్కారం చూపాం. గత ప్రభుత్వం వాహన మిత్ర పేరిట రూ. 10 వేలు ఇచ్చింది. ఇచ్చిన రూ. 10 వేలు రోడ్ల మీద గుంతలు పూడ్చకపోవడం వల్ల ఆటోలకు మరమ్మత్తులు చేయించుకోవడానికి కూడా చాలేవి కాదు అన్నారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన రోడ్లకు మరమ్మత్తులు చేశాం. అవసరం ఉన్న చోట కొత్త రోడ్లు నిర్మించాం.


**అనతి కాలంలోనే ఇచ్చిన మాట నిలుపుకొన్నాము**

స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కేబినెట్ లో చర్చకు వచ్చినప్పుడు ఆటో డ్రైవర్ల ఇబ్బందుల గురించీ ముందుగా ప్రస్తావించాం. స్త్రీ శక్తి పథకం వారి ఉపాధిని దెబ్బ తీసే అవకాశాలు ప్రస్తావనకు వచ్చినప్పుడు ఆటో డ్రైవర్లను ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయబోమని ముఖ్యమంత్రి గారు మాటిచ్చారు. ఆ ప్రకారం ఈ రోజున ఆటో డ్రైవర్ల అందరి ఖాతాల్లో రూ. 15 వేలు చొప్పున జమ చేయబోతున్నాం. కష్టాల్లో మీకు వెన్నుదన్నుగా నిలవాలని కూటమి ప్రభుత్వ ఉద్దేశం. ఆర్థికంగా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నా ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళ్తున్నందుకు ఆటో డ్రైవర్లందరి తరపున చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎన్నికల ముందు పిఠాపురం పర్యటనలో ఉండగా నేను ఆటోలో ప్రయాణించిన సందర్భంలో ఆ ఆటో డ్రైవర్ ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్ సోదరులకు ఎదురయ్యే ఇబ్బందులను, వారి సమస్యలను నాకు వివరించారు. ఈ రోజున ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం ద్వారా స్త్రీ శక్తి పథకంతో మీకు జరుగుతున్న నష్టాన్ని భర్తీ చేసే ప్రయత్నం చేస్తున్నాం. అర్హులైన 2 లక్షల 90 వేల 234 మందికి ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా లబ్ది చేకూరనుంది. మీ అందరి కోసం కూటమి ప్రభుత్వం రూ. 436 కోట్ల భారాన్ని ఆనందంగా మోస్తుంది. ఆటో డ్రైవర్లకు అండగా నిలబడి, వారి జీవనోపాధి కాపాడటం బాధ్యతగా భావిస్తున్నాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో భవిష్యత్తులోనూ ఆటో డ్రైవర్ సోదరులకు అండగా ఉంటామని తెలియజేస్తున్నాను" అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నా

# జిల్లాలో 22,955 మంది ఆటో డ్రైవర్లకు రూ.34.43 కోట్లు

**● అన్ని వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం ● ఇంచార్జి మంత్రి బాల వీరాంజనేయ స్వామి**

సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేకత ప్రతినిధి : ప్రభుత్వం చేపట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో " కార్యక్రమం కింద జిల్లాలో 22 వేల 955 మంది డ్రైవర్లకు 34 కోట్ల 43 లక్షలు లబ్ది చేకూరిందని జిల్లా సాంఘిక సంక్షేమ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి డా.డోలా బాల వీరంజనేయ స్వామి వెల్లడించారు. విశాఖపట్నం చిల్డ్రెన్ ఏరినాలో "ఆటో డ్రైవర్ల సేవలో "కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వాలన చేసి మంత్రి ప్రారంభించారు. అంతకుముందు ఆయన విశాఖపట్నం తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జిల్లా కలక్టర్ ఎం.ఎన్.హరెంధిర ప్రసాద్ తో కలిసి సర్క్యూట్ గెస్ట్ హౌస్ నుండి ఆటోలో చిల్డ్రెన్ ఎరినాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఈ పథకం క్రింద ప్రతి ఆటో డ్రైవర్ కు ఏడాదికి ప్రభుత్వం 15 వేలు చొప్పున అందిస్తున్నదని, దీనివల్ల ఆటో మెక్సి క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ లకు లబ్ది కలుగుతుందన్నారు. విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 22 వేల 955 మందికి 34.43 కోట్లు ఆటో డ్రైవర్లకు లబ్ది కలిగిందన్నారు. భీమిలి నియోజకవర్గంలో 5892 మందికి, విశాఖ తూర్పులో 3457 మందికి, పశ్చిమలో 2212, విశాఖ దక్షిణలో 2358, ఉత్తర లో 2563, గాజువాకలో 3283, పెందుర్తిలో 3190 మంది ఆటో డ్రైవర్లకు ప్రయోజనం కలిగిందన్నారు. రాజకీయ, వర్గాలకు అతీతంగా ముఖ్యమంత్రి ఈ పథకం అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 436 కోట్లతో 2 లక్షల 90 వేల 669 మందికి ఈ పథకం వర్తింప చేయగా, వీరిలో సుమారు బిసిలు 1 లక్ష 61 వేల 700, కాపులు 25 వేల 800, ఎస్సిలు 70 వేల 900, ఎస్టీలు 13 వేల 670, మైనార్టీలు 3 వేల 800, రెడ్లు 7 వేల మంది, కమ్మ 2 వేల 600, బ్రాహ్మణులు 3365, క్షత్రియులు 513, ఆర్య వైశ్యులకు 120 మందికి ఇబిసీ లు 4170 మందికి అందించినట్లు తెలిపారు. 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం ఆటోలకు లైఫ్ టాక్స్ మినహాయించిందని, ఇటీవల గ్రీన్ టాక్స్ కూడా రద్దు చేసిందని మంత్రి తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యలు ఉన్నట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామన్నారు. అర్హులై ఈ పథకం వర్తించకపోతే సచివాలయం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని, వీటిని పరిశీలించి తగిన చర్య తీసుకుంటామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అందుబాటులో ఉంటుందని, కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన 16 నెలల కాలంలో ప్రతినెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మహిళలకు ఉచితంగా 3 గ్యాస్ కనక్షన్లు, రైతులకు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మత్స్యకారుల సేవలో, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాన్ని అమలుచేసిన్దన్నారు. గత ప్రభుత్వం మూసి వేసిన అన్న కేంటీన్లను ఈ ప్రభుత్వం పునరుద్దరిందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న అప్పులకు వడ్డీలు కడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా సి యం.అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పేదరికం పోయి ప్రతి ఒక్కరినీ ఉన్నత స్థితికి తీసుకురావాలని పథకాన్ని అమలు చేస్తూ ఇప్పటివరకు 66 వేల మంది మార్గాదర్శులను గుర్తించామన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో 3457 మంది ఆటో డ్రైవర్లకు 5 కోట్ల 18 లక్షల 55 వేల రూపాయలు లబ్ది చేకూరిందన్నారు. సూపర్ 6 పథకాలను సూపర్ హిట్ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. రాష్ట్రం అప్పులు పాలైన ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. ఆటో డ్రైవర్లకు 15 వేలు ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేయాలన్నారు. జిల్లా కలక్టర్ ఎం.ఎన్.హరెంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు అండగా, తోడుగా ఈ పథకం ఉంటుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విశాఖ నగర అభివృద్ధికి ప్రభుత్వం కొత్త పెట్టుబడులు తీసుకు వస్తుందని టిసిఎస్, సిటిఎస్ వంటి కంపెనీలు విశాఖకు వస్తున్నాయని, రాబోయే రెండు మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయిలో ఇవి




పనిచేస్తాయని సుమారు 50 వేల మందికి ఉపాధి అవకాశాలు కలిగే విధంగా పెట్టుబడులు వస్తాయన్నారు. ఉపాధి అవకాశాలు పెరగడం వలన ఆటో డ్రైవర్లకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు చెన్నా శ్రీధర్, రాంబాబు మాట్లాడుతూ చిన్న చిన్న రిపేర్లు చేసుకోవడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని ఆటో డ్రైవర్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఏటా 15 వేలు ఇస్తున్నందుకు చంద్రబాబుకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు మెగా చెక్కును మంత్రి పంపిణీ చేశారు.**

ఈ కార్యక్రమంలో మాజీ %మీాజ% దువ్వారపు రామారావు బిసి కార్పోరేషన్ డైరెక్టర్ ప్రసాద్, టిటిడి బోర్డు మెంబరు పట్టాభి పలువురు కార్పొరేటర్లు,ప్రజా ప్రతినిధులు డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ శ్రీనివాసరావు, రవాణా శాఖ అధికారులు,ఎస్. సి కార్పొరేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, పలువురు అధికారులు, అనధికారులు ,ఆటో డ్రైవర్ లు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 57.11 లక్షల మందికి ఉచిత వైద్య పరీక్షలు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ అక్టోబర్ 04 : 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ' నినాదంతో రాష్ట్రంలో గతనెల 17 నుంచి గురువారం వరకు నిర్వహించిన ప్రత్యేక శిబిరాల ద్వారా 57.11 లక్షల మంది మహిళలు, చిన్నారులు వైద్య సేవలు పొందారు. కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు 26 జిల్లాల్లో కలిపి 16రోజులపాటు 25,192 వైద్య శిబిరాలు నిర్వహించినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించినందు వల్లే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ పరీక్షలు జరిగాయని పేర్కొన్నారు. 'ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం' స్ఫూర్తి తో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

**బీపీ నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ వరకు...**

"రాష్ట్రంలో నిర్వహించిన శిబిరాల ద్వారా ప్రధానంగా బీపీ నిర్ధారణ పరీక్షలు 12,01,657 మంది, మధుమేహ పరీక్షలు 11,42,001, హిమోగ్లోబిన్ 9,70,386, టీబీ 2,69,655, సికిల్ సెల్ స్క్రీనింగ్ పరీక్షలు 37,561 మంది చొప్పున చేయించుకున్నారు. ఓరల్ క్యాన్సర్ 6,36,949 మంది, బ్రెస్ట్ క్యాన్సర్ 3,61,083, సర్వైకల్ క్యాన్సర్ 2,43,933 మందికి చొప్పున వైద్యులు స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. మరికొందరికి ఇతర పరీక్షలు జరిగాయి. 83,451 మంది చిన్నారులకు టీకాలు వేశారు.

**10,225 మంది రక్తదానం**

"ఈ వైద్య శిబిరాల్లో 10,225 మంది రక్తదానం చేశారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్డులను 1,73,685 మందికి పంపిణీ చేశారు. సూపర్ స్పెషాల్టీ వైద్యుల ద్వారా ఈ పరీక్షలు జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు " అని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. శిభిరాల నిర్వహణలో కోనసీమ (3603), వెస్ట్ గోదావరి (3237) డిస్ట్రిక్ట్స్ ప్రథమ, దితీయ స్థానాల్లో ఉన్నాయి.

**గతనెల 17న ప్రధాని మోడీతే ప్రారంభం**

గతనెల 17న ప్రధాని మోడీ మధ్యప్రదేశ్ లో 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' నినాదంతో వైద్య శిబిరాలు ప్రారంభించారు. ఆరోజు నుంచే రాష్ట్రంలో ప్రారంభమైన పరీక్షలు గురువారంతో ముగిశాయి అని ఆయన తెలిపారు.


## ఇచ్చిన హామీలే కాకుండా చెప్పని పథకాలు కూడా అమలు



ఏలూరు, ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో : దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో పాల్గొని ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ దారులకు 15 వేల రూపాయల చొప్పున చెక్కును స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, మేయర్ షేక్ నూర్జహాన్ లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తున్నదని, గత సంవత్సరం 46 వేల కోట్ల రూపాయలను సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేశామన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఏలూరు జిల్లాలోని 10 వేల 655 మంది లబ్దిదా రులకు రూ. 16 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇంకా అర్హులెవరైనా మిగిలి ఉంటె, దగ్గరలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొన్నదన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను రాజకీయ లబ్ది కోసం కాకుండా బాధ్యతగా నెరవేరుస్తున్నా మన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకం సూపర్ హిట్ అయిందన్నారు. అవ్వా ,తాతలకు పెన్షన్ ను 4 వేల రూపాయలకు పెంచామన్నారు, ప్రతీ నెల 2712 కోట్ల రూపాయలు పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. గత దీపావళికి ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేసే సమయానికి గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు రైతులకు, 1674 కోట్ల రూపాయలు, మిల్లర్లకు వెయ్యి కోట్ల బకాయిలు పెట్టిన బకాయిలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి ఉచిత గ్యాస్ పంపిణీకి ముందుకు వెళ్లండని చెప్పారని, 2500 కోట్ల రూపాయలతో రాష్ట్రంలో ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 2. 81 కోట్ల గ్యాస్ సిలెండర్లను కోటీ 4 లక్షల కుటుంబాలకు అందించామన్నారు. స్త్రీ శక్తీ పథకం కింద 96 శాతం మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించు కుంటున్నారన్నారు. మహిళల విద్య, ఉపాధికోసం దూర ప్రాంతాలకు వెళ్లే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో ఉపయోగపడుతున్న దన్నారు. తల్లికివందనం పథకాన్ని కుటుంబంలో ఒక్కరికి అమలు చేసేందుకే గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని, కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నప్పటికీ అందరికీ తల్లికి వందనం కార్యక్రమం అమలుచేశామన్నారు. తమ ప్రభుత్వం ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే ప్రభుత్వమని, ఆటో డ్రైవర్లు గ్రీన్ టాక్స్ సమస్యపై తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చినప్పుడు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండవ కేబినెట్ మీటింగ్ లో పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బంది లున్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి లో ఎక్కడా వెనుకడుగువేయబోమని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. ఆటోలపై విధించిన అపరాధ రుసుము తగ్గించేలా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువస్తానన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో వాహనానికి భీమా, ఫిట్నెస్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఏలూరు జిల్లాను రాష్ట్రంలోని అభివృద్ధిలో మొదటి 5 స్థానాలలో నిలిపేందుకు కృషి చేస్తున్నా మన్నారు. జీఎస్టీ 2.లో 800 కు పైగా వస్తువులపై పన్నులను తగ్గించామన్నారు. కొత్త ఆటో కొనుగోలులో 24 వేల రూపాయల వరకు ఆదా చేయవచ్చన్నారు. విద్యా, వైద్యం, భీమా లపై జీఎస్టీ ని ఎత్తివేశామన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకంలో 10 వేల 655 మంది అర్హులుగా గుర్తించామని, వీరికి 15 రూపాయలు చొప్పున 15. 98 కోట్ల రూపాయలు అందిస్తున్నామన్నారు.

## కొనసాగుతున్న భవానీ భక్తులరద్దీ

**సాయంత్రం హారతికి దర్శనం ఆపే సమయానికి 1,27,996 భక్తుల దర్శనం**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దసరా ఉత్సవాలు పురస్కరించుకొని ఇంద్రకీలాద్రికి విచ్చేస్తున్న భవానీ భక్తులరద్దీ కొనసాగుతుంది. శనివారం ఉదయం 2 గంటల నుండి అమ్మవారి దర్శనం కొరకు ప్రధాన ఆలయం తెరచినా, సాయంత్రం వరకు అదే రద్దీ నడుస్తుంది. హోల్డింగ్ ఏరియా నుండి వినాయక టెంపుల్ మీదుగా ఘాట్ రోడ్ నుండి భక్తులు కొండ పైకి చేరుతున్నారు. సాయంత్రం హరతులుకు దర్శనం ఆపే సమయానికి 1,27,996 మంది భక్తులు దర్శించుకున్నారు. రాత్రి వరకు ఇదే రద్దీ ఉండొచ్చు అని భావిస్తున్నామని ఈవో తెలిపారు. అమ్మవారి దర్శనం, మహా మండపం దిగువున మాల విరమణ ఏర్పాటు, అన్నప్రసాదం, లడ్డు ప్రసాదం నిమిత్తం ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు ఈవో శీనా నాయక్ తెలిపారు. ఉత్సవాల ముగింపు సమయం లో భావానీల రద్దీ ఎప్పుడు ఉన్నా, ఈ సంవత్సరం మరింతగా భక్తులసంఖ్య పెరిగింది. భక్తుల రద్దీ తగ్గట్టు అన్న ప్రసాదం, లడ్డు ప్రసాదం కొనసాగిస్తున్నట్లు, ఒక్కో భక్తునికి 12 లడ్డులు గల (6o6) బాక్స్ లు ఇస్తున్నట్లు, మూడు లడ్డు తయారు కేంద్రాలు వినియోగిస్తున్నట్లు ఈవో తెలిపారు.



"ఆశావాదం అనేది సాధనకు దారితీసే విశ్వాసం. ఆశ మరియు విశ్వాసం లేకుండా ఏమీ చేయలేము."
హెలెన్ కెల్లర్




"దేవాలయాలు పెరగనివ్వండి, వాణిజ్యం వృద్ధి చెందనివ్వండి ఒక రాజు విధి నిర్మించడం, పాలించడం మాత్రమే కాదు."
రాజ రాజ చోళ



"ఒక పాలకుడు నిర్మించగల గొప్ప ఆలయం ఆమె ప్రజల ఆనందం."
అహల్యాబాయి హోల్కర్

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి సర్కార్


- ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రి కందుల , కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని
- ఆటో రిక్షా, క్యాబ్‌ల డ్రైవర్ల కు ఏటా రూ. 15, వేలు ఆర్థిక సాయం
- రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి
- ఎన్నికల్లో ఇవ్వని హామీని నెరవేర్చిన సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆటో డ్రైవర్లకు అండగా కూటమి సర్కార్ ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ భరోసానిచ్చారు. శనివారం గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా ఇంచార్జ్ మంత్రి కందుల దుర్గేష్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని వివరించారు. ఆటోలో తమ ప్రయాణ అనుభూతులను గుర్తు చేసుకున్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలని నినదించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా సొంత వాహనం కలిగిన ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు 2,90,669 మంది లబ్ధిదారుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15, వేల చొప్పున రూ.436 కోట్లు నేరుగా జమ చేస్తున్నామన్నారు. గుంటూరు జిల్లాలో 13,194 మంది లబ్ధిదారుల ఖాతాల్లో దాదాపు రూ.20 కోట్లు జమ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లినా ప్రయాణీకులు ముందుగా ఆధారపడేది ఆటోలపైనే అని మంత్రి దుర్గేష్ అన్నారు. బస్సులు సైతం వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు కూడా ఆటోలు వెళ్తూ ప్రయాణీకులకు సేవలు అందిస్తున్నాయన్నారు. పగలు, రాత్రి కష్టపడుతూ స్వయం కృషితో ఎదిగిన ఆటో డ్రైవర్లకు మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో ఇవ్వని హామీని కూడా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని మంత్రి చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేసినప్పుడు తాము ఆర్థికంగా నష్టపోతున్నామని ఆటోడ్రైవర్లు తమకు విన్నవించారని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారి బాధలు, గాథలు విన్న కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా కూడా ఆటో డ్రైవర్లకు సేవలో కార్యక్రమం ద్వారా ఆర్థిక భరోసా అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడుకు ఆటో డ్రైవర్ల తరపున మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ. నిరంతరం స్టీరింగ్ తో బతుకు ప్రయాణాన్ని కొనసాగిస్తున్న ఆటోడ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బాగుండే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో రోడ్లు బాగుపడ్డాయన్నారు. తద్వారా వాహన యజమానులకు మరమ్మత్తుల ఖర్చులు తగ్గాయన్నారు. ఆటో డ్రైవర్లపై భారం పడకుండా గ్రీన్ ట్యాక్స్ తగ్గించామన్నారు. ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీవో అధికారుల నుండి ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. శాంతి భద్రతలకు పెద్దపీట వేసి గంజాయి వాడకాన్ని తగ్గించామన్నారు. బడ్జెట్ లో 60 శాతానికి పైగా సంక్షేమానికి ఖర్చు చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర సమిష్టి కృషితో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో చేపడుతున్నామన్నారు.


## విశాఖలో వేడిగంజి పడి చిన్నారులకు గాయాలు

- ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి
- మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విశాఖ సీతంపేటలోని బెల్లం గణపతి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో గంజి పడి చిన్నారులు గాయపడిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని విశాఖ జిల్లా కలెక్టరును ఆదేశించారు. దుర్గాదేవి మండపం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం వద్ద గంజి పడి చిన్నారులు గాయపడిన ఘటనలో చిన్నారులకు ఎలాంటి ఆపద లేదని కలెక్టర్ తెలిపారు. మొత్తంగా 20 మంది చిన్నారులను ఆస్పత్రికి తీసుకెళ్లామని.. ఆరుగురు చిన్నారులకు గాయాలు కొంచెం ఎక్కువగా ఉండడంతో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఇక స్వల్పంగా గాయాలైన పిల్లలకు ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారని వెల్లడించారు. వారి ఆరోగ్య పరిస్థితిని మానిటర్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉందని... ఎలాంటి ప్రాణాపాయం లేదని అధికారులు చెప్పారు.

# దూసుకొస్తున్న శక్తి తుఫాన్



- తీవ్రమైన సైక్లోనిక్ స్టార్మ్‌గా మారే అవకాశం
- ఎవాక్యుయేషన్ ప్లాన్‌లు రూపకల్పన
- మత్స్యకారులు సముద్రం లోకి వెళ్లవద్దని ఆదేశాలు
- అక్టోబర్ 7 వరకు భారీ వర్షాలు పడే అవకాశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఈ ఏడాది దేశవ్యాప్తంగా వర్షాలు ఎక్కడా ఆగడం లేదు. విపరీత వర్షాలు ఎలాంటి అనర్థాలకు దారితీస్తాయో అనేంతలా ఉంది పరిస్థితి. భారత వాతావరణ శాఖ 'శక్తి'వంతమైన తుపాను గురించి సమాచారం అందించింది. దీనికి 'శక్తి' అని నామకరణం చేసి ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. మహారాష్ట్రలోని కొన్ని జిల్లాలకు'శక్తి' తుఫాను ప్రమాద హెచ్చరికలు జారీ చేసింది. నేటి నుంచి 7 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వార్నింగ్ ఇచ్చింది. ఈ తుఫాను ప్రభావంతో మహారాష్ట్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ముఖ్యంగా నేటి అక్టోబర్ 7 వరకు కుండపోత వర్షాలుంటాయని తెలిపింది. ఈ తుపాను.. ఉత్తర తూర్పు అరేబియన్ సముద్రంలో ఏర్పడింది. ద్వారకకు 240 కి.మీ. దూరంలో దీని కేంద్రం ఉంది. ఇది తీవ్రమైన సైక్లోనిక్ స్టార్మ్‌గా మారే అవకాశం ఉంది. దీంతో గంటకు 45 కి.మీ. నుంచి 65 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు, ఇవి మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని కూడా వెల్లడించింది. ఉత్తర మహారాష్ట్ర తీరప్రాంతాల్లో సముద్రం చాలా అల్లకల్లోలంగా ఉంటుందని అక్టోబర్ 5 వరకు ఇది కొనసాగుతుందని వెల్లడించింది. ఫలితంగా ముంబై, థానే, పల్ఘర్, రాయ్‌గఢ్, రత్నాగిరి, సింధుదుర్గ్ వంటి తీరప్రాంత జిల్లాలు తీవ్రంగా ప్రభావితమవుతాయని తెలిపింది. ఇక, అంతర్గత ప్రాంతాలైన ఈస్ట్ విదర్భ, మరాఠవాడా ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నార్త్ కొంకణ్‌లోని కొన్ని ప్రదేశాల్లో వరదలు కూడా రావచ్చని పేర్కొంది. తుపాను హెచ్చరికల నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగాలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లను యాక్టివేట్ చేయాలని, తీరప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో ఎవాక్యుయేషన్ ప్లాన్‌లు రూపొందించాలని జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వం సూచించింది. తుపాను సమయంలో ప్రజలు సముద్రంలోకి వెళ్లకుండదని, భారీ వర్షాల సమయంలో జాగ్రత్తలు పాటించాలని వాతావరణ శాఖ పేర్కొంది. మత్స్యకారులు 6వ తేదీ వరకు అరేబియా సముద్రంలోకి వెళ్లకూడదని ఐఎండి స్పష్టం చేసింది. ఈ తుఫాను ప్రధానంగా ఆఫ్‌షోర్‌లోనే ఉంటుందని, కానీ గుజరాత్, ఉత్తర మహారాష్ట్ర తీరాలపై కూడా ప్రభావం చూపిస్తుందని వెల్లడించింది.

## తన పెళ్లికి రావాలని లోకేష్‌కు ఓ అభిమాని ఆహ్వానం

- అభిమాని ఇంట ప్రత్యక్షమైన యువనేత నారా లోకేష్
- ఆనందంతో పొంగిపోయిన పెళ్లి కుమార్తె కుటుంబం



అమరావతి: తాను ఎంతటిస్థాయిలో ఉన్నా అభిమానులు, పార్టీ కార్యకర్తల కోసం ఎందాకైనా వెళ్లే నైజం యువనేత నారా లోకేష్ సొంతం. లోకేష్ లోని ఆ విలక్షణమైన వ్యక్తిత్వమే లక్షలాదిమంది యువతను ఆయనకు అభిమానులుగా మార్చింది. తమ పెళ్లికి రావాలని ఓ మహిళా అభిమాని పంపిన ఆహ్వానాన్ని మన్నించిన లోకేష్ శనివారం అకస్మాత్తుగా వారి ఇంట ప్రత్యక్షం కావడంతో ఆ అభిమాని నోట మాటరాలేదు. యువగళం ద్వారా లక్షలాదిమంది యువతీయువకుల్లో చైతన్యాన్ని రగిల్చి జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించడంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర కీలకపాత్ర పోషించింది. యువగళంలో భాగంగా 2023 ఆగస్టు 20వతేదీన యువనేత నారా లోకేష్ విజయవాడ నగరంలో నిర్వహించిన పాదయాత్రకు నభూతో నభవిష్యత్ అన్నవిధంగా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఆరోజు విజయవాడలో లోకేష్ ప్రారంభించిన పాదయాత్ర మరుసటిరోజు (21-8-2023) తెల్లవారుజామున 3.30గంటల వరకు కొనసాగింది. అర్థరాత్రి వేళలో సైతం వేలాదిమంది ప్రజలు రోడ్లవెంట నిలబడి యువనేతకు బ్రహ్మరథం పట్టారు. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన భవానీ (భవ్య) అనే యువతి ఆనాటి పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొని సంఘీభావం తెలిపింది. యువగళం యాత్ర ద్వారా లోకేష్ అభిమానిగా మారిన భవ్య... తన పెళ్లికి విచ్చేసి ఆశీర్వదించాలంటూ ఇటీవల మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానపత్రిక పంపించారు. శనివారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్టు సమీపంలోని ఓ కళ్యాణ మండపంలో భవ్య వివాహం జరగనుంది. బిజీ షెడ్యూలు ఉన్నప్పటికీ మంత్రి లోకేష్ శనివారం మధ్యాహ్నం మొగల్రాజపురంలోని తన అభిమాని భవ్య ఇంటికి వెళ్లి ఆమెకు ఆశీర్వచనాలు అందజేశారు. అకస్మాత్తుగా అభిమాన నేత లోకేష్ తమ ఇంటికి రావడంతో భవ్యతోపాటు ఆమె తల్లిదండ్రులు నాగుమోతు రాజా, లక్ష్మి ఆనందంతో పొంగిపోయారు. యువనేత లోకేష్ ను చూసి వారి ఉద్వేగానికి గురయ్యారు.

# చేతులు కలిపి..ప్రాణం నిలిపి

- అపస్మారక స్థితిలో ఉన్న మహిళకు ప్రాణం పోసిన ఎన్టీఆర్ జిల్లా ఉన్నతాధికారులు
- స్వయంగా వెళ్లి అంబులెన్స్‌ను తీసుకువచ్చిన నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు
- కుప్పకూలిన మహిళకు సపర్యలు చేసిన డీసీపీ కేజీవి సరిత
- నాడి కొట్టుకోవడం లేదని గ్రహించి తక్షణ చికిత్స చేసి ప్రాణం నిలిపిన డిఎంహెచ్వో డాక్టర్ సుహాసిని
- విజయవాడ ముఖ్యమంత్రి సభలో ఘటన
- ఆసుపత్రిలో కోలుకుంటున్న బాధితురాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వైద్య, పోలీస్ శాఖల ఉన్నతాధికారుల సత్వర స్పందనతో ఓ మహిళ ప్రాణాలు నిలిచాయి. హోదాలను పక్కనపెట్టి బాధితురాలి కాళ్ళను పట్టుకొని చేసిన చికిత్స ఆమెకు పునర్జన్మను ప్రసాదించింది. ముఖ్యమంత్రి పాల్గొన్న "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం సభలో జరిగిన ఈ సంఘటన అధికారుల సేవా దృక్పథానికి సజీవ తార్కాణంగా నిలుస్తోంది. విజయవాడ వాంబే కాలనీ ఏఎస్ నగర్ కు చెందిన గట్టి నాగజ్యోతి శనివారం జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో" సభకు హాజరైంది. శాశ్వత మానసిక వైకల్యం (మెంటల్ రిటార్డేషన్) ఉన్న తన ఐదు సంవత్సరాల కుమార్తెకు ప్రభుత్వ సాయం కోసం వచ్చిన ఆమె ఉన్నట్టుండి కుప్పకూలిపోయింది. ఆమెను గమనించిన విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు స్వయంగా వెళ్లి అంబులెన్స్ ను తీసుకువచ్చారు. అక్కడే ఉన్న పోలీస్ డిప్యూటీ కమిషనర్ కేజీవి సరిత ఆమెను ఒడిసి పట్టుకున్నారు. తన కాళ్ళను చాపి చేతులతో రాపిడి కలగజేశారు. దీన్ని గమనించిన ఎన్టీఆర్ జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ సుహాసిని హుటాహుటిన బాధితురాలి వద్దకు వచ్చారు. నాగజ్యోతి నాడి కొట్టుకోవడం లేదని, పరిస్థితి విషమంగా ఉందని గ్రహించారు. బాధితురాలు సెరిబ్రల్ ఎనాక్సియా (మెదడుకు ఆక్సిజన్ అందకపోవటం) కు గురైందని గుర్తించి తక్షణం ఆమె కాళ్ళను తన భుజంపై ఉంచుకొని మెదడుకు రక్తప్రసరణ జరిగేలా చేశారు. ఈ చర్య వల్ల బాధితురాలి లో నాడీ స్పందనలు మొదలయ్యాయి. వెంటనే ఆమెను అంబులెన్సులో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నాగజ్యోతి ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. నాగజ్యోతికి పునర్జన్మ ప్రసాదించిన ఉన్నతాధికారులను ప్రజలు, అధికారులు ప్రశంసిస్తున్నారు. శాశ్వత మానసిక వైకల్యం ఉన్న తన ఐదేళ్ల చిన్నారిని ప్రభుత్వం ఆదుకోవాలని నాగజ్యోతి కోరుతున్నారు.

## స్వచ్ఛాంధ్ర పురస్కారాలలో మెప్మాకు నాలుగు రాష్ట్రస్థాయి అవార్డులు!


- బెస్ట్ సోషల్ మీడియా మేనేజ్ మెంట్' అవార్డుతో సత్తా చాటిన మెప్మా
- పట్టణ పేదరిక నిర్మూలనకు కృషిచేస్తున్న మెప్మా సంస్థ,

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి బెస్ట్ సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ అవార్డు: స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిర్వహించిన ఈ పోటీలో 19 ప్రభుత్వ శాఖలు పాల్గొనగా, ఈ అవార్డును మెప్మా దక్కించుకోవడం విశేషం.. కంటెంట్ నాణ్యత, సృజనాత్మక ప్రచారాలు, రెగ్యులర్ పోస్టింగ్‌లు, ఎంగేజ్‌మెంట్ (లైక్స్, షేర్స్) స్వచ్ఛాంధ్ర థీమ్‌లను సమర్థంగా ప్రచారం చేసినందుకు ఈ గుర్తింపు లభించింది. మూడు స్టేట్ స్వచ్ఛ రాష్ట్ర స్థాయి అవార్డులు: టెర్రస్ గార్డెన్, హోమ్ కంపోస్ట్ విభాగాల్లో జరిగిన పోటీల్లో మెప్మాకు చెందిన ప్రకాశం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు అవార్డులను గెలుచుకున్నాయి.

**అవార్డుల ప్రదానం:** ఈ ప్రతిష్టాత్మక అవార్డులను సోమవారం (ఈ నెల 6వ తేదీన) విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ ఈ సోషల్ మీడియా అవార్డును అందుకోనున్నారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ మార్గదర్శకత్వం, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్ పర్యవేక్షణకు దక్కిన గౌరవం ఈ పురస్కారాలని మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. ఈ విజయాన్ని మెప్మా బృందం, పట్టణ స్వయం సహాయక సంఘాలకు అంకితమిచ్చారు.

# మహిళలు నిలదొక్కుకునేందుకు అండగా ఉంటాం


- స్వర్ణలత అనే మహిళ ఆటోలో ప్రయాణించిన లోకేష్
- మహిళల సమస్యలపై చొరవ చూపుతున్న లోకేష్‌కు కృతజ్ఞతలు



అమరావతి: విజయవాడలో ఆటోడ్రైవర్ సేవలో పథకం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సుమారు 11.5 కి.మీ.లు ఆటోలో ప్రయాణించారు. ఉండవల్లి నివాసం నుంచి ప్రకాశం బ్యారేజి, వివిఎంసి ఆఫీసు, కాళేశ్వరరావు మార్కెట్, ఏలూరు లాకులు, సీతంపేట గేటు, సింగ్ నగర్ ఫ్లైఓవర్, డాబాకొట్లు సెంటర్ మీదుగా మాకినేని బసవపున్నయ్య స్టేడియంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణలత అనే మహిళకు చెందిన ఆటోలో ప్రయాణించిన లోకేష్... ఆమెతో ముచ్చటిస్తూ కుటుంబ నేపథ్యం, ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాల వివరాలను వాకబు చేశారు. తాము విజయవాడ ఆటోనగర్ లో నివాసం ఉంటున్నామని, మహిళను అయినప్పటికీ తన భర్త నమ్మకంతో తనను ఈ వృత్తిలో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. 2014లో నాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు శిక్షణ పొందానని, బాబు గారి చేతులమీదుగానే షి ఆటోలను మాకు అందజేశారని ఆమె తెలిపింది. తమ కుమార్తె సిఏ చదువుతోందని, కుమారుడు ఆర్మీలో చేరాలని ఆసక్తిగా కనబరుస్తున్నాడని చెప్పింది. ప్రస్తుతం పెట్రోలు ఖర్చులు పోను నెలకు పదివేల వరకు సంపాదిస్తున్నానని తెలిపింది. ఎక్కువగా తమ ఆటోలో మహిళలే ప్రయాణిస్తుంటారని చెప్పింది. మహిళల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడంలో మీరు చూపుతున్న చొరవకు హ్యాట్సాఫ్ అని లోకేష్ కు స్వర్ణలత కృతజ్ఞతలు తెలిపారు. ఆటోడ్రైవర్ సేవలో పథకం కింద ప్రభుత్వం రూ.15వేలు అందజేస్తున్నందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. భార్యాభర్తలిద్దరూ చెరొక పని చేసుకుంటే కుటుంబాన్ని సాఫీగా నడపవచ్చని చెప్పిన మంత్రి లోకేష్.. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి సర్కార్

- రాష్ట్ర వ్యాప్తంగా 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి
- ప్రభుత్వ విధానాల విషయంలో గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి తేడా గమనించాలని కేంద్ర మంత్రి వర్మ పిలుపు



ఏలూరు, ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో : ఆటో డ్రైవర్లకు అండగా కూటమి సర్కార్ ఉంటుందని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ భరోసానిచ్చారు. శనివారం భీమవరం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా సొంత వాహనం కలిగిన ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు 2,90,669 మంది లబ్ధిదారుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున రూ.436 కోట్లు నేరుగా జమ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని వివరించారు. ఆటోలో తమ ప్రయాణ అనుభూతులను గుర్తు చేసుకున్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 8,489 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.12.73 కోట్లు జమచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లినా ప్రయాణీకులు ముందుగా ఆధారపడేది ఆటోలపైనే అని కేంద్ర మంత్రి అన్నారు. బస్సులు సైతం వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు కూడా ఆటోలు వెళ్తూ ప్రయాణీకులకు సేవలు అందిస్తున్నాయన్నారు. పగలు, రాత్రి కష్టపడుతూ స్వయం కృషితో ఎదిగిన ఆటో డ్రైవర్లకు కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అభినందనలు తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ప్రజలను కోరారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆటో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మ అని కొనియాడారు. ఆటో డ్రైవర్లు స్వయం కృషితో ఉపాధి సృష్టించుకొని చరిత్ర సృష్టిస్తున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు తీర్చడం కోసం ప్రభుత్వం అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గాల వారీగా తణుకు 1,317 మందికి రూ.1,97,55,000, పాలకొల్లు 1,139 మందికి 1,70,85,000 తాడేపల్లిగూడెం 1,265 మందికి రూ.1,89,75,000, భీమవరం 1,244 మందికి 1,86,60,000, ఆచంట 805 మందికి రూ.1,20,75,000, ఉండి 1,536 మందికి రూ.2,30,40,000, నరసాపురం 880 మందికి రూ.1,32,00,000 ఉంగుటూరు నియోజకవర్గంలోని గణపవరం 303 మందికి రూ.45,45,000 లు జిల్లాలోని మొత్తం 20 మండలాల్లో 8,489 మందికి రూ.12,73,35,000 ఆటో డ్రైవర్ల సేవా పథకంలో భాగంగా ఆటో డ్రైవర్ల ఖాతాల్లో నగదును జమ చేయడం జరిగిందని తెలిపారు.

**శాసనసభ్యులు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ** ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేసినప్పుడు తాము ఆర్థికంగా నష్టపోతున్నామని ఆటోడ్రైవర్లు తమకు విన్నవించారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారి బాధలు, గాథలు విన్న కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా కూడా ఆటో డ్రైవర్లకు సేవలో కార్యక్రమం ద్వారా ఆర్థిక భరోసా అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడుకు ఆటో డ్రైవర్ల తరపున ఎమ్మెల్యే రామాంజనేయులు ధన్యవాదాలు తెలిపారు. గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించామన్నారు. తద్వారా సజావుగా ప్రయాణం సాగి, పెట్రోల్ ఆదా జరుగుతుందన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, అధికారులు, ఆటో చోదకులు, తదితరులు వర్చువల్ గా తిలకించారు. పశ్చిమగోదావరి జిల్లాకి సంబంధించి 8,489 మంది లబ్ధిదారులకు రూ.12.73 కోట్ల రూపాయల నమూనా చెక్కును ఆటో యూనియన్ ప్రతినిధులకు కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. తొలుత భీమవరం ఓల్డ్ బస్టాండ్ నుండి 200 ఆటోలతో ఏర్పాటు చేసిన ఆటో ర్యాలీని భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. పాత బస్టాండ్ నుండి ఆటోలోనే జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ప్రయాణించి ఆటో డ్రైవర్లను ఉత్సాహపరిచారు. చివరిగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజును ఆటోలో ఎక్కించుకొని స్వయంగా ఆటో నడపడం అందరిలో ఒకింత ఆశ్చర్యం, ఆనందాన్ని కలిగించాయి. ఈసాగి, పెట్రోల్ ఆదా జరుగుతుందన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, అధికారులు, ఆటో చోదకులు, తదితరులు వర్చువల్ గా తిలకించారు. పశ్చిమగోదావరి జిల్లాకి సంబంధించి 8,489 మంది లబ్ధిదారులకు రూ.12.73 కోట్ల రూపాయల నమూనా చెక్కును ఆటో యూనియన్ ప్రతినిధులకు కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎం. సత్యనారాయణ, జిల్లా చేనేత అధికారి, స్పెషల్ ఆఫీసర్ కె.అప్పారావు, జిల్లా రవాణా అధికారి కే ఎస్ ఎన్ బి కృష్ణారావు, భీమవరం ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్ర రెడ్డి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి వై.దోసిరెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, పగలు, రాత్రి కష్టపడుతూ స్వయం కృషితో ఎదిగిన ఆటో డ్రైవర్లకు కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అభినందనలు తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలన్నారు. ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, మైనార్టీ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ ఎండి షబీనా, స్థానిక నాయకులు మెంటే పార్థసారథి, రామలింగరాజు, చంద్రశేఖర్, బండి రమేష్, మద్దాల రాము, గోవింద్, మాదాసు కనకదుర్గ, గంధం రాధా, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో అంబటి కూతురి పెళ్లి!

ట్రంప్ దెబ్బకు ఇక్కడా జరిపానంటున్న రాంబాబు

అమరావతిః వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు పెద్ద కుమార్తె డాక్టర్ శ్రీజ వివాహం అమెరికాలో ఘనంగా జరిగింది. అమెరికాలోని ఇల్లినాయిస్లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ హర్షతో ఆమె వివాహం హిందూసాంప్రదాయ ప్రకారం జరిగింది. ఈ శు భ కార్యక్రమం మహాలక్ష్మీ ఆలయంలో తెలుగు ఆచారాల ప్రకారం జరిగింది. దగ్గరి బంధువులు, స్నేహితులు ఈ వివాహానికి హాజరయ్యారు. ఇండియా నుండి నుండి చాలా మంది స్నేహితులు, బంధువులు వర్చువల్గా హాజరై తమ ఆశీస్సులను అందించారు. త్వరలోనే ఏపీలో రిసెప్షన్ను కూడా ప్లాన్ చేస్తామని అంబటి రాంబాబు వెల్లడించారు. కాగా డాక్టర్ శ్రీజ అక్కడే చదువుకుని ప్రస్తుతం ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయంలో ఎండోక్రినాలజీలో ఫెలోషిప్ వర్క్ చేస్తున్నారు. ఆమె భర్త హర్ష యునైటెడ్ స్టేట్స్లోని డ్యూయిష్ బ్యాంక్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్నారు. అంబటి అల్లుడు హర్షది పశ్చిమగోదావరి జిల్లా తణుకు కాగా.. ఆయనది కమ్మ సామాజిక వర్గం. శ్రీజ, హర్షలను అంబటి రాంబాబు అందరికి పరిచయం చేస్తూ ఓ వీడియో చేశారు. ఈ వీడియోలో ఆయన మాట్లాడుతూ.. తన అల్లుడి గురించిన వివరాలు సరిగా తెలియదని.. తన కుమార్తె ప్రేమించి పెళ్లి చేసుకుందన్నారు. తమ కుమార్తె వివాహం ఆంధ్రప్రదేశ్లోనే జరగాల్సి ఉండగా, అమెరికాలో ఉన్న కొన్ని వీసా/నిబంధనల (ట్రంప్ ప్రభుత్వ విధానాల) కారణంగా కొద్దిమంది సమక్షంలో అక్కడే చేసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. తన అల్లుడు హర్ష తల్లిదండ్రులు కూడా వివాహానికి రాలేకపోయారని.. వారికి వీసా సమస్యలు ఎదురైనట్లు తెలిపారు. మూడుసార్లు ప్రయత్నం చేసినా వీసా రాలేదన్నారు.. అందుకే వారు లైవ్లో పెళ్లి చూడాల్సి వచ్చిందన్నారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
5 అక్టోబర్ 2025



సంపాదకీయం

## మిత్రమా ..నేనున్నా!

ప్రపంచ వాణిజ్య వేదికపై అగ్రరాజ్యం అమెరికా విధించిన సుంకాల దాడిని భారత్ ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్కు బలమైన చేయూతనిచ్చారు. ట్రంప్ పరిపాలన నుంచి ఎదురవుతున్న ఆర్థిక ఒత్తిడికి విరుగుడుగా, భారతదేశం నుంచి వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఔషధాల దిగుమతులను పెంచుతామని పుతిన్ ప్రకటించారు. చారిత్రక మిత్రదేశాలైన ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పుతిన్ తీసుకున్న ఈ నిర్ణయం, అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ యొక్క వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి రష్యా ఇస్తున్న పూర్తి మద్దతును స్పష్టంగా తెలియజేస్తోంది. రష్యాలోని సోచి వేదికగా జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన చేసిన ఈ ప్రకటన, రెండు దేశాల మధ్య ఉన్న దశాబ్దాల మైత్రిని, మరియు ప్రస్తుత అమెరికా చర్యలపై మాస్కో యొక్క దృఢమైన వైఖరిని తెలియజేస్తుంది. రష్యా నుంచి భారత్ భారీగా ముడి చమురు దిగుమతి చేసుకుంటున్న కారణంగా, ఇరు దేశాల మధ్య వాణిజ్య అసమతుల్యత ఏర్పడింది. ఈ అసమతుల్యతను సరిదిద్దడానికి, అలాగే అమెరికా సుంకాల వల్ల భారత్కు కలిగే నష్టాన్ని సమన్వయం చేసేందుకు పుతిన్ ఈ చర్యలు తీసుకున్నారు. భారతదేశం నుంచి వ్యవసాయ ఉత్పత్తులు, నాణ్యమైన ఔషధాల కొనుగోలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులకు సూచించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు భారత్పై అమెరికా అదనంగా సుంకాలు విధించడాన్ని ఆయన అన్యాయమైన చర్యగా అభివర్ణించారు. ఈ చర్యలతో భారత్కు కలిగే నష్టం, రష్యా ముడి చమురు దిగుమతుల ద్వారా సమన్వయం అవుతుందని పుతిన్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పుతిన్ భారత నాయకత్వాన్ని ప్రశంసించారు. ప్రధాని నరేంద్ర మోదీని 'సమతుల్యత కలిగిన, జ్ఞానవంతుడైన నాయకుడిగా' అభివర్ణించారు. భారత ప్రజలు తమ దేశం ఎవరి ఒత్తిడికి లొంగి అవమానాన్ని సహించదని, మోదీ నాయకత్వంలో భారతదేశం తన జాతీయ ప్రయోజనాల కోసం స్వతంత్ర వైఖరిని కొనసాగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అందుకే అమెరికా ఒత్తిడి ఉన్నప్పటికీ, రష్యా నుంచి చమురు దిగుమతుల విషయంలో భారత్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదని అన్నారు. డిసెంబర్లో తాను ఢిల్లీ పర్యటనకు వచ్చి 'తన మిత్రుడు' మోదీని కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పుతిన్ తెలిపారు. భారత్తో తమది ప్రత్యేకమైన మరియు విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యం అని ఆయన పునరుద్ఘాటించారు. భారత్-రష్యా మైత్రి కేవలం నేటి ఆర్థిక సంబంధాలకో, రాజకీయ అవసరాలకో పరిమితమైంది కాదుబీ ఇది దశాబ్దాల తరబడి క్లిష్ట పరిస్థితుల్లో ఒకరికొకరు అండగా నిలబడిన చారిత్రక బంధం. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, రక్షణ అవసరాల కోసం పాశ్చాత్య దేశాలు సహాయం చేయడానికి నిరాకరించినప్పుడు, అప్పటి సోవియట్ యూనియన్ వెంటనే ముందుకు వచ్చింది. భారత సైన్యానికి అవసరమైన యుద్ధ విమానాలు, ట్యాంకులు మరియు అత్యాధునిక ఆయుధాలను అందించింది. ముఖ్యంగా, కేవలం ఆయుధాలను అమ్మడమే కాకుండా, వాటి తయారీకి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా భారత్కు బదిలీ చేసింది. దీనివల్ల భారతదేశం రక్షణ రంగంలో స్వావలంబన సాధించడానికి బలమైన పునాది పడింది. భారతదేశ చరిత్రలో అత్యంత క్లిష్టమైన సమయాల్లో 1971 నాటి బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం ఒకటి. ఆ సమయంలో అమెరికా, చైనాలు పాకిస్తాన్కు మద్దతు పలికి, భారత్పై తీవ్రమైన ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నించాయి. అమెరికా తన శక్తివంతమైన ఏడో నౌకాదళాన్ని బంగాళాఖాతంలోకి పంపగా, సోవియట్ యూనియన్ తక్షణమే స్పందించింది. సోవియట్ నౌకాదళం రంగంలోకి దిగి, అమెరికా నౌకాదళానికి ప్రతిగా నిలిచింది. యుద్ధానికి కొన్ని నెలల ముందే, 1971లో కుదిరిన ఇండో-సోవియట్ శాంతి, మైత్రీ మరియు సహకార ఒప్పందం భారత్కు ఒక రక్షణ కవచంగా నిలిచి, అంతర్జాతీయంగా భారత్ను ఒంటరి కాకుండా కాపాడింది.

రక్షణ మరియు యుద్ధ సమయాల మద్దతుతో పాటు, భారతదేశ పారిశ్రామికీకరణలో కూడా సోవియట్ యూనియన్ కీలక పాత్ర పోషించింది. స్వాతంత్ర్యం తర్వాత భారత్ భారీ పరిశ్రమలను స్థాపించాలని నిర్ణయించినప్పుడు, భిలాయ్ , బొకారో వంటి భారీ ఉక్కు కర్మాగారాల నిర్మాణం, విద్యుత్ కేంద్రాలు మరియు ఇతర కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధికి సోవియట్ యూనియన్ ఆర్థికంగా, సాంకేతికంగా అపారమైన సహాయం అందించింది. అలాగే, కాశ్మీర్ వంటి ముఖ్యమైన అంశాలపై అంతర్జాతీయ వేదికలపై భారత్కు వ్యతిరేకంగా తీర్మానాలు వచ్చినప్పుడు, సోవియట్ యూనియన్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తన వీటో అధికారాన్ని ఉపయోగించి, భారత్ ప్రయోజనాలను నిలబెట్టింది. ఈ విధంగా, భారత్-రష్యాల మధ్య ఉన్న బంధం కేవలం ఒక సాధారణ స్నేహం కాదుబీ ఇది దశాబ్దాలపాటు కష్టకాలంలో అండగా నిలబడిన నమ్మకమైన భాగస్వామ్యం. భారతదేశానికి కష్టకాలంలో రష్యా (సోవియట్ యూనియన్) అండగా నిలిచినట్లే, అంతర్జాతీయ వేదికలపై రష్యాకు అవసరమైనప్పుడు భారత్ కూడా స్థిరంగా మద్దతు ఇచ్చింది. సోవియట్ యూనియన్ ప్రపంచంలో తన స్థానాన్ని నిలబెట్టుకోవడానికి, ముఖ్యంగా పశ్చిమ దేశాల నుంచి ఎదురైన వ్యతిరేకతను ఎదుర్కోవడానికి భారత్ యొక్క దౌత్య మద్దతు చాలా ముఖ్యమైనది. ప్రచ్ఛన్న యుద్ధం సమయంలో, ప్రపంచం రెండు ప్రధాన శిబిరాలుగా విడిపోయినప్పుడు, భారత్ అసంగత విధానాన్ని అనుసరించినప్పటికీ, మాస్కోకు అనుకూలంగా ఉండేలా జాగ్రత్తపడింది. సోవియట్ యూనియన్ చర్యలపై పశ్చిమ దేశాలు విమర్శలు గుప్పించిన సందర్భాలలో, భారత్ ఆ విమర్శలను ఖండించకపోయినా, తరచుగా తటస్థంగా ఉంటూ సోవియట్కు పరోక్షంగా మద్దతు ఇచ్చింది. సోవియట్ యూనియన్ బలహీనపడి, పతనమైన తర్వాత ఏర్పడిన రష్యన్ ఫెడరేషన్కు కూడా భారత్ తన స్నేహాన్ని కొనసాగించింది. పశ్చిమ దేశాలు రష్యాపై ఆంక్షలు విధించినప్పుడల్లా, భారత్ వాటిలో పాల్గొనడానికి నిరాకరించింది. ఇది రష్యా యొక్క ఆర్థిక మరియు దౌత్యపరమైన ఒంటరితనాన్ని తగ్గించడానికి ఉపయోగపడింది. ఉదాహరణకు, రష్యా క్రిమియాను తనలో కలుపుకున్నప్పుడు, ఐక్యరాజ్యసమితి లో రష్యాకు వ్యతిరేకంగా వచ్చిన తీర్మానాలకు భారత్ దూరంగా ఉంది. రష్యా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా, ఇరు దేశాల జాతీయ ప్రయోజనాల ఆధారంగా విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నామని భారత్ స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో కూడా, రష్యా నుంచి చమురు మరియు రక్షణ పరికరాలను కొనుగోలు చేసే విషయంలో అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురైనప్పటికీ, భారత్ వెనక్కి తగ్గకుండా రష్యాకు ఆర్థికంగా మరియు వాణిజ్యపరంగా తన మద్దతును కొనసాగిస్తోంది. ఈ విధంగా, అంతర్జాతీయ రాజకీయాల్లో ఎన్ని మార్పులు వచ్చినా, భారత్ ఎప్పుడూ రష్యాకు ఒక నమ్మకమైన భాగస్వామిగా నిలబడింది. ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులు మరియు అమెరికా విధించిన సుంకాల నేపథ్యంలో, రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్కు అండగా నిలవడం కేవలం తాత్కాలిక వాణిజ్య నిర్ణయం కాదు, ఇది దశాబ్దాల నాటి విశ్వాస బంధానికి నిదర్శనం. అమెరికా ఒత్తిడికి లొంగకుండా, వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాల దిగుమతిని పెంచడం ద్వారా రష్యా... భారత్ యొక్క వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని గౌరవిస్తోందని స్పష్టం చేసింది. అమెరికా-రష్యా సంబంధాలు ప్రచ్ఛన్న యుద్ధం నాటి శత్రుత్వాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, భారత్ మాత్రం ఈ ఇద్దరితోనూ తనదైన ధోరణిలో వ్యవహరిస్తోంది. కష్టకాలంలో రక్షణ, పారిశ్రామిక సహాయం అందించిన రష్యా పట్ల కృతజ్ఞతను చాటుతూనే, తన జాతీయ ప్రయోజనాల ఆధారంగా తటస్థ మరియు సమతుల్య విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోంది. భారత్-రష్యా (సోవియట్ యూనియన్) మైత్రి అనేది 1971 నాటి యుద్ధంలో, లేదా భిలాయ్ ఉక్కు కర్మాగారం నిర్మాణంలోనే కాదు, అంతర్జాతీయంగా రష్యాపై ఆంక్షల పర్వం నడిచినప్పుడు ఐక్యరాజ్యసమితిలో భారత్ పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా నిలబడిన ప్రతి సందర్భంలోనూ రుజువైంది. అమెరికా సుంకాల రూపంలో పెట్టిన ఒత్తిడి, నిజానికి ఈ బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడింది. ఎందుకంటే, సుంకాల రూపంలో భారత్కు కలిగిన నష్టాన్ని, మరింత బలమైన వాణిజ్య భాగస్వామ్యం ద్వారా పూడ్చేందుకు రష్యా ముందుకు రావడం, ఈ భాగస్వామ్యం ఎంతటి లోతైన పునాదులపై ఆధారపడి ఉందో స్పష్టం చేసింది. ఈ పరిణామం, ప్రపంచంలో ఏ ఒక్క అగ్రరాజ్యానికీ లొంగకుండా, బహుళ ధ్రువ ప్రపంచాన్ని భారత్ కోరుకుంటున్న విధానానికి బలం చేకూర్చింది.

రష్యా ప్రకటించిన ఈ మద్దతు కేవలం వాణిజ్య చర్చలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు, ఇది భౌగోళిక రాజకీయాల పరంగా ఒక ముఖ్యమైన సందేశం. 'నిజమైన స్నేహితులు ఆంక్షలు విధించరు' అనే సూత్రానికి కట్టుబడి, రష్యా ఈ రోజు భారత్కు అండగా నిలిచింది. ఈ సంఘటన, దశాబ్దాలుగా నమ్మకంతో నిర్మించిన సంబంధాల విలువను ప్రపంచానికి చాటింది. రాబోయే కాలంలో, రష్యా నుంచి పెరిగే వ్యవసాయ, ఔషధ దిగుమతుల కారణంగా భారత్ యొక్క వాణిజ్యం కొత్త మార్పులను చూడనుంది. ఇది భారత్కు ఆర్థిక స్థిరత్వాన్ని ఇవ్వడమే కాక, అంతర్జాతీయ ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన దౌత్య బలాన్ని కూడా ఇస్తుంది.

# అగ్రరాజ్యమా? అట్టడుగు రాజ్యమా?

- ఉద్యోగ సంక్షోభం దిశగా పయనిస్తోన్నఅమెరికా
- దిగుమతి వస్తువులపై భారీ పన్నులతో ఆర్థిక అస్థిరత
- ట్రంప్ అనాలోచిత నిర్ణయాలతో నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు
- దేశం ఏమైపోయినా వ్యక్తిగత ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణలు
- క్రిప్టో రంగంలో ట్రంప్ కంపెనీల పెరుగుతున్న వాటాలతో భారత జనంపైనే



తేజస్విని
హైదరాబాద్

ట్రంప్ పరిపాలనలో, ఒకప్పుడు ప్రపంచానికి మార్గదర్శిగా ఉన్న అగ్రరాజ్యం అమెరికా ఉద్యోగ సంక్షోభం దిశగా పయనిస్తోందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ అనుసరించిన సుంకాల విధానాలు (టారిఫ్లు), అంటే దిగుమతి చేసుకునే వస్తువులపై భారీ పన్నులు విధించడం వల్ల దేశంలో ఆర్థిక అస్థిరత పెరిగింది. ఈ అనిశ్చితి కారణంగా, అనేక అమెరికన్ కంపెనీలు కొత్త ఉద్యోగులను నియమించుకోవడానికి వెనుకాడాయి. ముఖ్యంగా, ఆయన తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రభుత్వ కార్యకలాపాలు నిలిచిపోయినప్పుడు (గవర్నమెంట్ షట్డౌన్), వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు లేకుండా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఉద్యోగ కల్పన ఆశించిన స్థాయిలో లేకపోగా, కొన్ని నెలల్లో ఉద్యోగాలు కోల్పోవడం కూడా జరిగింది. ఇటీవల నివేదికల ప్రకారం, ఒక నెలలో కేవలం 22,000 కొత్త ఉద్యోగాలు మాత్రమే చేర్చబడ్డాయి, ఇది ఉద్యోగ మార్కెట్ బలహీనపడటాన్ని స్పష్టంగా సూచిస్తుంది.

ట్రంప్ తరచుగా తన విధానాలు అమెరికన్ పౌరులకు మేలు చేస్తాయని చెబుతున్నప్పటికీ, అనేకమంది విమర్శకులు ఆయన స్వలాభానికి (వ్యక్తిగత ప్రయోజనాలకు) ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఆయన క్రిప్టోకరెన్సీ రంగం పట్ల చూపుతున్న ఆసక్తి దీనికి బలం చేకూర్చింది. గతంలో క్రిప్టోను మోసంగా విమర్శించిన ట్రంప్, ఇప్పుడు దాన్ని బలంగా సమర్థిస్తున్నారు. ఆయన పేరుతో విడుదల చేసిన క్రిప్టో టోకెన్స్ మరియు క్రిప్టో సంస్థల్లో ఆయనకు ఉన్న వాటాల విలువ అసాధారణంగా పెరిగింది. ట్రంప్కు సంబంధించిన క్రిప్టో ప్రాజెక్టుల మొత్తం విలువ బిలియన్ డాలర్లలోకి దూసుకుపోయింది. ఒకవైపు దేశంలో ఉద్యోగ మార్కెట్ మందగిస్తుంటే, మరోవైపు క్రిప్టో నియంత్రణలు సడలించడానికి ఆయన తీసుకున్న నిర్ణయాల కారణంగా ఆయన వ్యక్తిగత సంపద భారీగా పెరగడంపై అనేక నైతిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయన ఒక్క సంవత్సరంలోనే క్రిప్టోకరెన్సీ, గోల్ఫ్ క్లబ్లు మరియు లైసెన్సింగ్ రుసుము వంటి వివిధ వ్యాపారాల ద్వారా 600 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని ఆర్జించినట్లు వెల్లడైంది. ఈ నివేదికలు ఆయన వ్యాపార సామ్రాజ్యం యొక్క విస్తరణను, ముఖ్యంగా డిజిటల్ ఆస్తుల రంగంలో ఆయన చేస్తున్న భారీ పెట్టుబడులను స్పష్టం చేశాయి. ఈ ఆదాయంతో పాటు, ఆయన ఆస్తుల కనీస విలువ 1.6 బిలియన్ డాలర్లుగా (సుమారు 13,300 కోట్ల రూపాయలు) అంచనా వేయబడింది. ఆయన వ్యాపార లావాదేవీల యొక్క అంతర్జాతీయ స్వభావం, క్రిప్టో రంగంలో పెరుగుతున్న వాటా మరియు తన బ్రాండ్ను నేరుగా ఉత్పత్తులకు ఉపయోగించడం వంటివి అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు నైతిక సమస్యలను మరియు ప్రయోజనాల వైరుధ్యాలను పెంచుతాయి. ఈ నివేదిక, ఆయన తన వ్యాపారాలను ఒక ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నప్పటికీ, ఆ ఆదాయం అంతిమంగా ఆయనకే చేరడం వలన, నిర్ణయాలు తీసుకునేటప్పుడు స్వప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందనే చర్చను తిరిగి తెరపైకి తెచ్చింది.

ట్రంప్ అనుసరించిన 'అమెరికా ఫస్ట్' అనే ఏకపక్ష విధానం, సాంప్రదాయ మిత్రదేశాల నుంచి అమెరికాను దూరం చేసింది. కీలక అంతర్జాతీయ ఒప్పందాలు, సంస్థల నుంచి అమెరికా వైదొలగడం, సుంకాల ద్వారా మిత్రదేశాలతో కూడా వాణిజ్య యుద్ధాలు ప్రకటించడం వంటి చర్యలు అమెరికా ప్రపంచ నాయకత్వ స్థానాన్ని ప్రశ్నించాయి. అంతర్గత ఆర్థిక అనిశ్చితి, నాయకుల స్వప్రయోజనాలపై దృష్టి పెట్టడం మరియు అంతర్జాతీయంగా ఏకాకి కావడం వంటి పరిణామాలు ప్రపంచాన్ని బహుళ ధ్రువ ప్రపంచం (అమెరికాయే కాక, ఇతర దేశాలూ శక్తిమంతంగా ఉండే పరిస్థితి) వైపు వేగంగా నెడుతున్నాయి. ఈ పరిస్థితులు అమెరికా యొక్క ఆర్థిక మరియు దౌత్యపరమైన బలాన్ని దెబ్బతీసి, అది తన అగ్రరాజ్య హోదాను కోల్పోయే ప్రమాదాన్ని పెంచుతున్నాయని అంతర్జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అమెరికన్ల ఉద్యోగ భవిష్యత్తుపై కాకుండా, నాయకులు తమ వ్యక్తిగత సంపదపై దృష్టి సారించడం ఆ దేశ పతనానికి దారితీస్తుందనే ఆందోళన పెరుగుతోంది.

డొనాల్డ్ ట్రంప్ పరిపాలనలో, అమెరికా దాదాపు అన్ని రంగాలలో వృద్ధి మందగమనాన్ని ఎదుర్కొంది. ఆర్థిక వ్యవస్థ మందగించడం, ఉపాధి కల్పనలో స్థిరత్వం లేకపోవడం మరియు అంతర్జాతీయంగా ఏకాకితనం పెరగడం వంటివి దీనికి ప్రధాన కారణాలు. ట్రంప్ అనుసరించిన 'అమెరికా ఫస్ట్' అనే సంరక్షణవాద విధానం , అంటే దేశీయ పరిశ్రమలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం, ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీసింది. చైనా వంటి దేశాలపై భారీగా సుంకాలు విధించడంతో, అమెరికన్ వినియోగదారులపై ధరల భారం పడింది. దీని ఫలితంగా, కొత్త ఉద్యోగ కల్పన ఆశించినంత వేగంగా జరగలేదు, మరియు తయారీ రంగం లో కూడా వృద్ధి మందగించింది. అమెరికా ఆర్థిక వృద్ధిలో స్థిరత్వం లోపించి, నిరంతర సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి.

ట్రంప్ తీసుకున్న అత్యంత వివాదాస్పద నిర్ణయాలలో ఒకటి, అమెరికాకు దశాబ్దాలుగా మిత్రులుగా ఉన్న దేశాలను దూరం చేసుకోవడం. ఆయన కెనడా, మెక్సికో మరియు యూరోపియన్ యూనియన్ వంటి సాంప్రదాయ మిత్రదేశాలపై కూడా సుంకాలు విధించి, వాణిజ్య యుద్ధాలు ప్రకటించారు. ఈ చర్యలు ఆయా దేశాలకు కోపాన్ని తెప్పించాయి, దీనితో అమెరికా ఏకాకిగా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇరాన్ అణు ఒప్పందం మరియు పారిస్ వాతావరణ ఒప్పందం వంటి కీలక అంతర్జాతీయ ఒప్పందాల నుండి వైదొలగడం, మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ వంటి అంతర్జాతీయ సంస్థలను విమర్శించడం వంటి చర్యలు అమెరికా యొక్క ప్రపంచ నాయకత్వ హోదాను బలహీనపరిచాయి.

ట్రంప్ యొక్క కఠిన విధానాలు, ముఖ్యంగా చైనా మరియు రష్యా పట్ల ఆయన అనుసరించిన వైఖరి, ఈ దేశాలతో అమెరికా సంబంధాలను పూర్తిగా దెబ్బతీశాయి. ఒకవైపు మిత్రదేశాలు అమెరికాకు దూరమవుతుంటే, మరోవైపు చైనా, రష్యా, ఇరాన్ వంటి దేశాలు సరికొత్త కూటమిగా ఏర్పడటానికి అవకాశం దొరికింది. అమెరికా దృష్టి అంతర్గత సమస్యలపై, వ్యక్తిగత ప్రయోజనాలపై కేంద్రీకరించడం వల్ల, ప్రపంచ వేదికపై ఈ శత్రు దేశాలు మరింత శక్తివంతంగా మారాయి. ఫలితంగా, ప్రపంచ వ్యవస్థ బహుళ ధ్రువ వ్యవస్థగా మారుతోంది. అంటే, అమెరికా మాత్రమే అగ్రరాజ్యంగా కాకుండా, ఇతర పెద్ద దేశాలు కూడా శక్తి కేంద్రాలుగా ఉద్భవిస్తున్నాయి. ఈ పరిణామం అమెరికా భవిష్యత్తుపై, మరియు దాని అంతర్జాతీయ ప్రభావంపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తింది.

డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన ఏకపక్ష విధానాలు, ముఖ్యంగా ఇజ్రాయెల్-పాలస్తీనా సంక్షోభం మరియు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో, అనేక అంతర్జాతీయ వైరుధ్యాలకు, మిత్రదేశాల మధ్య విభేదాలకు దారితీశాయి. ఆయన విధానాలు 'అమెరికా ఫస్ట్' నినాదంతో సాగినా, ప్రపంచ వేదికపై అమెరికా నాయకత్వ స్థానం బలహీనపడటానికి కారణమయ్యాయి. ట్రంప్ తన పరిపాలనలో ఇజ్రాయెల్కు సంపూర్ణ మద్దతుదారుగా నిలిచారు. ఈ ఏకపక్ష వైఖరి మధ్యప్రాచ్యంలో తీవ్ర విభజనను సృష్టించింది. జెరూసలేంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించి, అమెరికన్ రాయబార కార్యాలయాన్ని తరలించడం వంటి చర్యలు పాలస్తీనియన్లు మరియు అనేక అరబ్ దేశాలను అమెరికాకు దూరం చేశాయి. ఈ చర్య పాలస్తీనా శాంతి ఆశలను దెబ్బతీసింది, సమస్య పరిష్కారానికి బదులు వైరుధ్యాన్ని పెంచింది. ఇజ్రాయెల్ ప్రయోజనాలకు పూర్తిగా అనుకూలంగా ఉండేలా ట్రంప్ రూపొందించిన శాంతి ప్రణాళికలు పాలస్తీనా మరియు ఇతర ముస్లిం దేశాలలో అమెరికా పట్ల వ్యతిరేకతను పెంచాయి. ఈ వైఖరితో, మధ్యప్రాచ్యంలో అమెరికా ఒక నిష్పక్షపాత మధ్యవర్తి పాత్రను కోల్పోయింది. గాజా యుద్ధం విషయంలో ట్రంప్ తరచుగా ఇజ్రాయెల్ పక్షాన్ని సమర్థించడం, హమాస్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టుబట్టడం వంటివి శాంతి చర్చలకు ఆటంకం కలిగించాయి. పాలస్తీనా ఆకాంక్షలను విస్మరించి, కేవలం ఒక పక్షాన్ని మాత్రమే బలపరచడం వైరుధ్యాలను పెంచింది.

%-%ఉక్రెయిన్-రష్యా యుద్ధం విషయంలో ట్రంప్ అనుసరించిన వైఖరి, అమెరికా యొక్క నాటో మిత్రదేశాల మధ్య తీవ్ర అనుమానాలు మరియు భయాన్ని పెంచింది. నాటో కూటమిలోని దేశాలు రక్షణ కోసం తగినంత ఖర్చు చేయట్లేదని ట్రంప్ నిరంతరం విమర్శించారు. మరీ ముఖ్యంగా, సభ్య దేశాలు తమ బాధ్యతలను నెరవేర్చకపోతే, రష్యా దాడి చేసినా వాటిని అమెరికా రక్షించాల్సిన అవసరం లేదని ప్రకటించారు. ఈ ప్రకటన నాటో కూటమి యొక్క ఐక్యతను, మరియు సమిష్టి రక్షణ సిద్ధాంతాన్ని దెబ్బతీసింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో ట్రంప్ సన్నిహితంగా ఉండటం, ఉక్రెయిన్కు సైనిక సహాయం అందించే విషయంలో సంకోచం వ్యక్తం చేయడం వంటివి యూరోపియన్ మిత్రదేశాలలో ఆందోళన కలిగించింది. ఉక్రెయిన్కు మద్దతు ఇవ్వడంపై ఆయన వైఖరిలో స్పష్టత లేకపోవడం, రష్యాకు అనుకూలంగా మారుతున్నారనే అనుమానాలు పెంచింది. ట్రంప్ విధానాల కారణంగా అమెరికా అంతర్జాతీయంగా ఒంటరిగా మారుతోందనే భావన పెరిగింది. మిత్రదేశాలు అమెరికా నాయకత్వంపై ఆధారపడటం తగ్గించి, స్వతంత్రంగా రక్షణ చర్యలు తీసుకోవడం లేదా ఇతర ప్రపంచ శక్తుల వైపు మొగ్గు చూపడం ప్రారంభించాయి, ఇది ప్రపంచంలో శక్తి సమతుల్యతను మార్చింది. ఈ విధంగా, ట్రంప్ ఇజ్రాయెల్ పట్ల చూపిన ఏకపక్ష మద్దతు అరబ్ ప్రపంచాన్ని దూరం చేయగా, ఉక్రెయిన్ పట్ల ఆయన అనుమానాస్పద వైఖరి ఐరోపా మిత్రదేశాలను కలవరపరిచి, అన్ని ప్రాంతాలలో వైరుధ్యాలు మరియు అస్థిరత పెరగడానికి కారణమయ్యాయి.

ట్రంప్ పరిపాలనలో పాకిస్తాన్తో అమెరికా సంబంధాలు కొన్ని సందర్భాల్లో మెరుగుపడినప్పటికీ, భారతదేశంతో చారిత్రక బంధం నెమ్మదిగా బలహీనపడింది. పాకిస్తాన్తో ముఖ్యంగా ఉగ్రవాద వ్యతిరేక పోరాటం మరియు ఆఫ్ఘనిస్తాన్ నుండి అమెరికన్ దళాల ఉపసంహరణ విషయంలో ట్రంప్ సహకారాన్ని పెంచారు. ట్రంప్ పరిపాలన ప్రారంభంలో పాకిస్తాన్కు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని తగ్గించడం వంటి కఠిన చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ, ఆఫ్ఘనిస్తాన్ నుండి త్వరిత ఉపసంహరణ కోసం పాకిస్తాన్ యొక్క సహకారం అవసరం కావడంతో, ఆయన విధానం మృదువైంది. ఈ విధానం కారణంగా, ప్రాంతీయ స్థాయిలో కీలక శక్తిగా ఎదుగుతున్న భారతదేశం, అమెరికాతో తన సంబంధాలలో కొంత నిస్సత్తువను ఎదుర్కొంది. అమెరికా తన చారిత్రక భౌగోళిక రాజకీయ విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందనే భావన భారతదేశంలో పెరిగింది. పాకిస్తాన్తో సహకారం పెంచడం, భారత్తో రక్షణ మరియు వాణిజ్య భాగస్వామ్యాన్ని ఆశించినంత వేగంగా విస్తరించకపోవడం వంటి అంశాలు భారతదేశాన్ని నిరాశపరిచాయి. ఈ కారణాల వల్ల, భారత్ తన విదేశాంగ విధానంలో మరింత స్వతంత్రత పాటించడం మొదలుపెట్టింది.

ట్రంప్ పరిపాలనలో మెక్సికో మరియు కెనడాల పట్ల అనుసరించిన విధానం పూర్తిగా బెదిరింపులు మరియు వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో సాగింది. మెక్సికో సరిహద్దులో గోడ నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలని మెక్సికో ప్రభుత్వాన్ని బెదిరించడం, అలాగే దక్షిణ సరిహద్దు నుండి వలసదారులను అరికట్టడానికి సుంకాలు విధిస్తామని బెదిరించడం వంటివి అమెరికా-మెక్సికో సంబంధాలలో అస్థిరతను సృష్టించాయి. ఈ బెదిరింపుల కారణంగా మెక్సికో, అమెరికన్ డిమాండ్లకు అనుగుణంగా సరిహద్దు నియంత్రణలను పెంచవలసి వచ్చింది. అదేవిధంగా, కెనడాపై కూడా వాణిజ్య సుంకాలు విధించడం, ముఖ్యంగా ఉక్కు మరియు అల్యూమినియంపై సుంకాలు పెంచడం వంటి చర్యలు తీసుకున్నారు. ఉత్తర అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం స్థానంలో కొత్తగా తీసుకొచ్చిన ఒప్పందం విషయంలో కూడా ఆయన కెనడాను పదే పదే బెదిరించారు. ఈ విధానం అమెరికా యొక్క రెండు కీలక పొరుగు మిత్రదేశాల మధ్య అవిశ్వాసం మరియు అసంతృప్తిని పెంచింది. ఈ బెదిరింపులు రెండు దేశాలను అమెరికాకు వ్యతిరేకంగా నిలబెట్టేందుకు ప్రయత్నించాయి, ఇది ఉత్తర అమెరికాలో ప్రాంతీయ ఐక్యతను తీవ్రంగా దెబ్బతీసింది.

ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి, అమెరికా మొదట తన సంప్రదాయ మిత్రదేశాలతో తెగిన బంధాలను తిరిగి కలుపుకోవాలి. నాటో మరియు ఆసియాలోని ప్రధాన భాగస్వాములతో మరింత సమిష్టిగా వ్యవహరించడం ద్వారా, రష్యా మరియు చైనా వంటి వ్యతిరేక శక్తుల పెరుగుతున్న ప్రభావాన్ని అరికట్టవచ్చు. ఇజ్రాయెల్-పాలస్తీనా వంటి సున్నితమైన అంశాలలో ఏకపక్ష మద్దతు ఇవ్వకుండా, నిష్పక్షపాతంగా మరియు సమతుల్యంగా వ్యవహరించడం ద్వారా మధ్యప్రాచ్యంలో శాంతి మరియు విశ్వాసాన్ని తిరిగి స్థాపించాలి. అలాగే, అంతర్జాతీయ ఒప్పందాలను గౌరవించడం ద్వారా మరియు అంతర్జాతీయ సంస్థలలో చురుకైన పాత్ర పోషించడం ద్వారా ప్రపంచంలో అమెరికా పట్ల ఏర్పడిన అవిశ్వాసాన్ని తొలగించాలి.

అంతర్గత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, కేవలం సంరక్షణవాద విధానాలపై ఆధారపడకుండా, ప్రామాణికమైన వాణిజ్య ఒప్పందాలపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా మెక్సికో, కెనడా వంటి పొరుగు దేశాలతో సహకారంతో కూడిన వాణిజ్య సంబంధాలను పెంపొందించడం ద్వారా, ఉత్తర అమెరికా ప్రాంతీయ ఆర్థిక వృద్ధిని ప్రేరేపించవచ్చు. దేశీయంగా తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి, దీర్ఘకాలిక పరిశోధన మరియు అభివృద్ధిలో పెట్టుబడులు పెట్టాలి. చివరగా, రాజకీయంగా ఉన్న తీవ్ర ధ్రువీకరణను తగ్గించి, అంతర్గతంగా ఐక్యంగా ఉండటం ద్వారా మాత్రమే, ప్రపంచ సంక్షోభాలను ఎదుర్కొనే ఆర్థిక మరియు నైతిక బలాన్ని అమెరికా తిరిగి పొందగలదు.

# అమెరికా షట్డౌన్ ఎందుకు ? మనపై ప్రభావం ఎంత?




డి జయరాం
9440485824

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తి అయిన అమెరికాలో ఒక వింత సమస్య తరచుగా తలెత్తుతుంది. అదే ప్రభుత్వ కార్యకలాపాల నిలుపుదల లేదా షట్డౌన్. ఇది కేవలం తాత్కాలిక పాలనాపరమైన ఇబ్బంది కాదు. రాజకీయ నాయకులు దేశ బడ్జెట్ విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోతే, దేశ కార్యకలాపాలే ఆగిపోయే ప్రమాదకరమైన సంక్షోభం ఇది. అమెరికాలో ప్రభుత్వ కార్యకలాపాలు సజావుగా సాగాలంటే అక్కడి పార్లమెంటు అయిన కాంగ్రెస్ ఖర్చు పెట్టడానికి చట్టపరమైన అనుమతి ఇవ్వాలి. ఈ విధానం యాంటీడిఫిషియెన్సీ చట్టం (ఏడీఏ) అనే పాత చట్టంలో ఉంది. ఫెడరల్ ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు అందించేందుకు పార్లమెంట్ తప్పనిసరిగా ప్రతి సంవత్సరం ఒక బడ్జెట్ను లేదా తాత్కాలిక ఖర్చు బిల్లును ఆమోదించాలి. ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి, అంటే అక్టోబర్ 1వ తేదీలోపు, కాంగ్రెస్ ఈ నిధుల బిల్లులను ఆమోదించడంలో విఫలమైతే, ప్రభుత్వంలో అత్యవసరం కాని విభాగాల సేవలు తాత్కాలికంగా మూసివేయబడతాయి. దీనినే ప్రభుత్వ షట్డౌన్ అంటారు.

గత దశాబ్దాలలో ఈ పరిస్థితి తరచుగా సంభవించడం పెరిగింది. ఇది ఒక సాధారణ ప్రక్రియ లోపం కాస్తా, అపారమైన నష్టం కలిగించే శక్తివంతమైన రాజకీయ అస్త్రంగా మారింది. కొన్ని నిధులను ఆమోదించి, మరికొన్నింటిని ఆమోదించకపోతే అది పాక్షిక షట్డౌన్ అవుతుంది. ఇది అధ్యక్షుడు ఇష్టపూర్వకంగా తీసుకునే నిర్ణయం కాదు. బడ్జెట్ కేటాయింపుల్లో కాంగ్రెస్ విఫలమైనప్పుడు చట్టం ప్రకారం స్వయంచాలకంగా జరిగే ప్రక్రియ ఇది. అందుకే, ఈ వైఫల్యానికి కారణం, పరిష్కారం రెండూ కాంగ్రెస్ చేతుల్లోనే ఉంటాయి. నిజానికి, ఈ చట్టాన్ని డబ్బు వృథా కాకుండా ఉండాలనే ఉద్దేశంతో తెచ్చారు. కానీ ఇప్పుడు, రాజకీయ పార్టీలు తమ విధానపరమైన డిమాండ్లను నెరవేర్చుకోవడానికి బడ్జెట్ ఆమోదాన్ని అడ్డుకోవడం ద్వారా దీనిని ఒక రాజకీయ ఒత్తిడి సాధనంగా ఉపయోగిస్తున్నాయి. అంటే, డబ్బును నియంత్రించే చట్టం, ప్రభుత్వ కార్యకలాపాలను ఆపేసే సాధనంగా మారిందన్నమాట.

షట్డౌన్కు అసలు అధికారం అమెరికా రాజ్యాంగంలోని ప్రాథమిక నిర్మాణంలో ఉంది. యుఎస్ రాజ్యాంగంలోని ఆర్టికల్ %×%, సెక్షన్ 9, క్లాజ్ 7 ప్రకారం, "చట్టం ద్వారా చేసిన కేటాయింపుల పర్యవసానంగా తప్ప, ఖజానా నుండి డబ్బు తీయరాదు." ప్రభుత్వ ఖజానాపై అంతిమ అధికారం పూర్తిగా కాంగ్రెస్కే చెందుతుంది. దీని అర్థం, ప్రభుత్వ కార్యకలాపాలు సాగడానికి కాంగ్రెస్ డబ్బును ఆమోదించాలి. ఒకవేళ ఆమోదించకపోతే, చట్టబద్ధంగా కార్యకలాపాలు ఆగిపోతాయి. కాంగ్రెస్ నిధులను ఆమోదించడంలో విఫలమైతే, చట్టాన్ని గౌరవించి, ఖర్చును ఆపడం తప్పనిసరి. అందుకే, షట్డౌన్ అనేది బడ్జెట్ ఆమోదం విఫలమైనప్పుడు ఆటోమేటిక్గా సంభవించే ఒక పరిణామం.

**షట్డౌన్కు ప్రస్తుత కారణాలు:** ఈ షట్డౌన్కు ప్రధాన కారణం పార్టీల మధ్య ఉన్న తీవ్రమైన విభేదాలు. ఈ సంక్షోభం కేవలం ఆర్థిక సమస్య కాదు, ఇది తీవ్రమైన రాజకీయ విభేదాల ఫలితం. ఉదాహరణకు, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకవైపు, డెమొక్రాట్ పార్టీ మరోవైపు మొండి పట్టుదలకు పోవడం ఈ సంక్షోభానికి దారితీస్తుంది. సాధారణంగా, ఆరోగ్య సంరక్షణ నిధులు అంటే మెడికేయిడ్ కోతలు, వలస విధానాలు వంటి కీలక అంశాలపై రాజకీయ డిమాండ్లను నిధుల బిల్లుకు జతచేయాలని డెమోక్రాట్లు ప్రయత్నించడం వల్ల ప్రతిష్టంభన ఏర్పడుతుంది. డెమొక్రాట్లు ఆరోగ్య సంరక్షణ పథకాలకు నిధులు కొనసాగించాలని పట్టుబడుతుంటే, అధ్యక్షుడు ట్రంప్ దీన్ని తన రాజకీయ ఆయుధంగా వాడుకుంటారు. డెమొక్రాట్ల పాలనలోని రాష్ట్రాలకు కేటాయించిన అభివృద్ధి నిధులను నిలిపివేయడం, అలాగే ప్రభుత్వ ఉద్యోగులలో తనకు వ్యతిరేకంగా ఉన్నవారిని తొలగిస్తానని బహిరంగంగా బెదిరించడం వంటి చర్యలు అమెరికా రాజకీయాల స్థాయిని దిగజార్చాయి. 1980 తరువాత పాత ఏడీఏ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం మొదలుపెట్టాక షట్డౌన్లు తప్పనిసరి అయ్యాయి. ఈ విధంగా, బడ్జెట్ కేటాయింపుల్లో కాంగ్రెస్ వైఫల్యం చెందితే, ఆ పరిణామాలకు కారణం, పరిష్కారం రెండూ కాంగ్రెస్ చేతుల్లోనే ఉంటాయి.

**షట్డౌన్ల చరిత్ర, -పర్యవసానాలు:** 1976వ సంవత్సరం నుండి అమెరికా 20 సార్లకు పైగా నిధుల కొరతను ఎదుర్కొంది. ఈ సమస్య ఇప్పుడు మరింత తరచుగా, ఎక్కువ రోజులు కొనసాగుతోంది. ఇది రాజకీయ నాయకులు పార్టీ ప్రయోజనాలను దేశ పాలన కంటే ముఖ్యమని భావిస్తున్నారనడానికి నిదర్శనం. చారిత్రక ఉదాహరణలను పరిశీలిస్తే, 1996 లో బిల్ క్లింటన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 21 రోజులు ఈ షట్డౌన్ కొనసాగింది. 2013లో బరాక్ ఒబామా ప్రెసిడెంట్గా ఉన్నప్పుడు ఆరోగ్య సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలనే డిమాండ్పై 16 రోజులపాటు షట్డౌన్ జరిగింది. ఇక, 2018%-%19లో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సరిహద్దు గోడ నిర్మాణానికి నిధులు ఇవ్వాలనే డిమాండ్తో రికార్డు స్థాయిలో 35 రోజులు షట్డౌన్ జరిగింది.

**అమెరికాపై షట్డౌన్ ప్రభావం:** షట్డౌన్ జరిగినా, ప్రాణాలు, ఆస్తులను కాపాడే జాతీయ భద్రత, పోలీసు సేవలు వంటివి కొనసాగుతాయి. సామాజిక భద్రత వంటి తప్పనిసరి కార్యక్రమాల నిధులు కూడా ఆగవు. అయితే, ఈ విభాగంలో పనిచేసే ఉద్యోగులు జీతం లేకుండా పనిచేయాలి. ఫెడరల్ పార్కులు, శాస్త్రీయ పరిశోధన, కొన్ని ప్రభుత్వ అనుమతులు ఇచ్చే కార్యాలయాలు మూసివేయబడతాయి. దాదాపు 7.5 లక్షల మంది ఫెడరల్ ఉద్యోగులు జీతాలు లేకుండా బలవంతంగా సెలవులో ఉండాల్సి వస్తుంది. రోజుకు సుమారు 400 మిలియన్ల డాలర్ల జీతం నష్టం జరుగుతుంది. జీతం తిరిగి వచ్చినప్పటికీ, ఈ మధ్యలో వచ్చే ఆర్థిక కష్టాలు, ఇంటి అద్దెలు కట్టలేని పరిస్థితి ఇబ్బంది పెడుతుంది. కాంట్రాక్టు ఉద్యోగులకు పోయిన జీతం తిరిగి రాదు.

**అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం:** అమెరికా ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కాబట్టి, ఇక్కడి ఆర్థిక అనిశ్చితి వల్ల ప్రపంచ స్టాక్ మార్కెట్లు, విదేశీ మారక మార్కెట్లు, వస్తువుల మార్కెట్లలో అస్థిరత పెరుగుతుంది. అమెరికా ప్రభుత్వం తన బడ్జెట్ను నిర్వహించలేకపోవడం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఇది ప్రపంచ పెట్టుబడుల ప్రవాహాన్ని తగ్గిస్తుంది. అంతేకాక, ద్రవ్యోల్బణం వంటి కీలక ఆర్థిక సమాచారాన్ని సేకరించే సంస్థలు ఆగిపోతాయి. ఈ సమాచారం లేకపోవడం వల్ల, ప్రపంచ బ్యాంకులతో సహా అంతర్జాతీయ సంస్థలు, ఫెడరల్ రిజర్వ్ వంటివి సరైన నిర్ణయాలు తీసుకోలేవు. షట్డౌన్ ఎక్కువ కాలం కొనసాగితే, అమెరికా వృద్ధి మందగించడం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. తరచుగా షట్డౌన్లు రావడం వల్ల, అమెరికా ఒక స్థిరమైన, నమ్మదగిన దేశం అనే పేరును కోల్పోతుంది. అంతర్జాతీయ సహాయ కార్యక్రమాలు, వీసా ప్రక్రియలు వంటివి ఆగిపోవడం వల్ల విదేశీ సంబంధాలు దెబ్బతింటాయి.

**మన దేశంపై ప్రభావం:** అత్యంత తక్షణ, బాధాకరమైన ప్రభావం హెచ్-1బి వీసా, గ్రీన్ కార్డ్ ప్రక్రియల్లో ఏర్పడిన అంతరాయం. నిధుల కొరత కారణంగా యుఎస్ కార్మిక శాఖ లోని ఫారిన్ లేబర్ సర్టిఫికేషన్ కార్యాలయం అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తుంది. కొత్త హెచ్-1బి వీసా పిటిషన్ను దాఖలు చేయడానికి లేదా ఉద్యోగాన్ని మార్చడానికి, ముందుగా లేబర్ కండిషన్ అప్లికేషన్ను డీఓఎల్ ధృవీకరించాలి. ఓఎఫ్ఎల్సీ పనిచేయకపోవడంతో కొత్త ఎల్సీలు దాఖలు చేయడానికి వీలు లేకుండా పోయింది. దీని అర్థం హెచ్-1బి వ్యవస్థ నుండి అత్యధికంగా లబ్ధి పొందుతున్న నైపుణ్యం గల భారతీయ నిపుణులు వేలాది మంది అనిశ్చితిలో చిక్కుకున్నారు. వారి ఉద్యోగ మార్పిడులు, కొత్త నియామకాలు నిరవధికంగా ఆగిపోయాయి. అదేవిధంగా, శాశ్వత నివాసానికి అవసరం అయిన గ్రీన్ కార్డ్ దరఖాస్తుల ప్రక్రియ కూడా స్తంభించింది. ఈ ప్రక్రియకు కూడా డీఓఎల్ నుండి ధృవీకరణలు లేదా ప్రస్తుత వేతనాల నిర్ధారణలు అవసరం. ఇది ప్రవాస భారతీయులకు ఇప్పటికే కఠినంగా ఉన్న నిరీక్షణ సమయాన్ని మరింత పెంచుతోంది. షట్డౌన్ ఎక్కువ కాలం కొనసాగితే అమెరికన్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకుంటాయి. దీని వల్ల మన దేశ ఐటీ సేవల ఎగుమతులు తగ్గిపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి పెరిగి, భారత స్టాక్ మార్కెట్లు నష్టపోవడం, రూపాయి విలువ తగ్గడం వంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావచ్చు.

**ప్రజాస్వామ్యానికి హెచ్చరిక:** అమెరికా ప్రభుత్వ షట్డౌన్ అనేది రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం ఉపయోగించే ఒక ఖరీదైన ఆయుధం. దీనివల్ల వందల కోట్ల డాలర్ల నష్టం, ప్రజలకు కష్టాలు, దేశ ప్రతిష్ఠకు నష్టం తప్ప, దీర్ఘకాలికంగా పెద్దగా లాభం లేదు. ఎక్కువ మందికి ప్రయోజనం కలిగించే పెన్షన్లు, ఆరోగ్య సంరక్షణ వంటివి ఆగవు కాబట్టి, సామాన్య ప్రజలు వెంటనే ఇబ్బంది పడరు. దీంతో రాజకీయ నాయకులకు త్వరగా రాజీ పడాల్సిన అవసరం కనిపించదు, సంక్షోభ భారం ఎక్కువగా ఉద్యోగులు, చిన్న వ్యాపారాలపై పడుతుంది. ఈ సమస్యను సృష్టించిన కాంగ్రెస్ నాయకులు, షట్డౌన్ సమయంలో కూడా జీతాలు తీసుకుంటూ తమ కార్యకలాపాలను కొనసాగిస్తారు. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశం తన సొంత బడ్జెట్ను ఆమోదించుకోలేక పదే పదే ఇలా పాలనను స్తంభింపజేయడం ఒక విచిత్రమైన, విచారకరమైన విషయం. పౌరుల సంక్షేమం కంటే రాజకీయ పంతాలకే ఎక్కువ విలువ ఇవ్వడం వల్ల వ్యవస్థ బలహీనపడుతోంది. అమెరికా తన విశ్వసనీయతను కోల్పోవడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తానికే మంచిది కాదు. రాజకీయ వైరుధ్యాలు సహజమే అయినప్పటికీ, దేశ అభివృద్ధిని, ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక నిర్ణయాల విషయంలో రాజీ పడటం ఎంత అవసరమో ఈ అమెరికన్ షట్డౌన్ స్పష్టంగా చెబుతున్న హెచ్చరిక.

# బిజినెస్



## కోకా-కోలా మహిళల క్రికెట్ ప్రపంచ కప్ భాగస్వామ్యం

కోకా-కోలా ఇండియా మరియు అంతర్జాతీయ క్రికెట్ మండలి కలిసి ఐసిసి మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025 ను ఉత్సాహభరితంగా జరుపుకుంటున్నారు. తమ 8 సంవత్సరాల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, మహిళల క్రీడలకు ప్రోత్సాహం ఇస్తూ తదుపరి తరాన్ని స్ఫూర్తిపరుస్తున్నారు. థమ్స్ అప్ ఎక్స్‌ఫోర్స్ అధికారిక పానీయం, బాడీఆర్మర్ లైట్ ఓ.ఆర్.ఎస్. హైడ్రేషన్ భాగస్వామిగా ఉండటం ద్వారా ఆటగాళ్లకు మరియు అభిమానులకు శక్తి, ఆదరణను అందించనున్నారు. ఈ ప్రపంచ కప్ గువాహతి, ఇండోర్, వైజాగ్, నవీ ముంబై వంటి నగరాల్లో జరుగుతూ, కోకా-కోలా వారి పానీయాల పూర్తి శ్రేణిని అందిస్తూ అందరినీ వినోదాన్ని కలిసిస్తారు. తమ క్రీడా వారసత్వాన్ని ఆధారంగా, ఇరు బ్రాండ్లు – థమ్స్ అప్ ఎక్స్‌ఫోర్స్ మరియు బాడీఆర్మర్ లైట్ %ూూూ% – క్రీడా ప్రియులకు ఉత్తమ అనుభూతిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి.

కోకా-కోలా ఇండియా విస్తృత పంపిణీ వ్యవస్థ ద్వారా దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను చేరుకుంటుంది. ఈ భాగస్వామ్యం ద్వారా క్రీడాకారులు మాత్రమే కాక, అభిమానులకూ క్రికెట్ అనుభవాన్ని మరింత సమగ్రంగా, భావపూర్వకంగా అందించడానికి సదుపాయాలను కల్పిస్తారు. భారతదేశంలో మహిళల క్రీడ పెరుగుతున్న నేపథ్యానికి ఈ భాగస్వామ్యం ఎంతో ప్రేరణ. కోకా-కోలా నిరంతరం క్రీడలకు మద్దతు ఇచ్చి, క్రీడా ఉత్సవాలను ప్రజల హృదయాలకు చేరువ చేస్తూ కొత్త మార్పులు సృష్టిస్తోంది. ఐసిసి మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025 ద్వారా క్రీడా సంస్కృతి మరింత వికసించనుంది. ఈ భాగస్వామ్యం కేవలం ఉత్సాహానికే కాకుండా, మహిళల క్రీడల పట్ల సానుకూల దృక్పథాన్ని మార్చుతూ, సమాన అవకాశాలకు దోహదపడనుంది. థమ్స్ అప్ ఎక్స్‌ఫోర్స్ దైనందిన ధైర్యాన్ని ప్రతిబింబిస్తే, బాడీఆర్మర్ లైట్ ఓ.ఆర్.ఎస్. ఆధునిక హైడ్రేషన్‌తో క్రీడాకారుల సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ రెండు బ్రాండ్లు కలిసి, క్రీడను ఒక పండుగగా మార్చే ప్రయత్నంలో భాగస్వాములవుతున్నాయి.



## మహీంద్రా వాహన విక్రయాల్లో 16% వృద్ధి నమోదు

సెప్టెంబర్ 2025లో మహీంద్రా & మహీంద్రా కంపెనీ మొత్తం 1,00,298 వాహనాలు విక్రయించి 16% వృద్ధిని సాధించింది. యుటిలిటీ వాహన విభాగంలో 56,233 యూనిట్లు దేశీయంగా అమ్ముడై 10% వృద్ధి నమోదైంది. వాణిజ్య వాహనాల విభాగంలో దేశీయ అమ్మకాలు 26,728 యూనిట్లతో 18% పెరిగాయి. నవరాత్రి తొమ్మిది రోజులలో ఎస్‌యూవీల విక్రయాలు 60% వృద్ధి చెందగా, వాణిజ్య వాహనాలు 70% వృద్ధిని నమోదు చేశాయి. ట్రాక్టర్ అమ్మకాల లోనూ పండుగ డిమాండ్ ప్రభావం చూపిస్తుండగా, కంపెనీ ఎగుమతుల్లోనూ బలమైన వృద్ధిని కొనసాగిస్తోంది. ఎగుమతుల్లో కూడా 43% వృద్ధి నమోదైంది.

## నెస్లే ఇండియా - ఆహార మంత్రిత్వశాఖ మధ్య ఒప్పందం



వరల్డ్ ఫుడ్ ఇండియా సమ్మిట్ 2025 సందర్భంగా నెస్లే ఇండియా, ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వశాఖతో ఒడిశా మరియు ఇతర తయారీ కేంద్రాల్లో గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టులకు పెట్టుబడులు వేగవంతం చేయడానికి ఒప్పందం చేసుకుంది. ఇది వచ్చే 2–3 సంవత్సరాల్లో అమలులోకి రానుంది. ఈ ప్రాజెక్టులు ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి అవకాశాలను కల్పించనున్నాయి. నెస్లే ఇండియా దశాబ్దాలుగా 1 లక్ష మందికి పైగా రైతులతో కలిసి పనిచేస్తూ, 9 తయారీ కేంద్రాల ద్వారా 5.2 మిలియన్ లీటర్ బెటర్ టెక్నాలజీ ఆధారిత పాల సేకరణను అందిస్తోంది. పోషణ, విద్య, శుద్ధమైన నీరు, వ్యర్థ నిర్వహణ వంటి సామాజిక కార్యక్రమాల ద్వారా 1.6 కోట్ల మందికి పైగా జీవితాలను ప్రభావితం చేసింది. ఈ ఒప్పందం "ఆత్మనిర్భర్ భారత్" దిశగా కంపెనీ యొక్క కట్టుబాటును బలపరిచింది.

## పెన్షన్ జీవితానికి డబ్బు ఎలా పొదుపు చేయాలి?



వృద్ధాప్య జీవితాన్ని ఆర్థికంగా సురక్షితంగా గడపాలంటే, పదవీ విరమణ ప్రణాళిక తప్పనిసరి. భారతదేశంలో ఆయుష్షు పెరుగుతోందిగా, వైద్య ఖర్చులు అధికమవుతున్నాయి. ఉద్యోగం అనంతర జీవన ప్రమాణం కోల్పోకుండా ఉండటానికి ఇప్పుడు నుండే ఆదాయ మార్గాలను ఏర్పరచుకోవాలి. ఇందుకోసం నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్), మ్యూచువల్ ఫండ్లలో సిప్, గోల్డ్ ఇటిఎఫ్ లు, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లు (ఆర్.ఇ.ఐ.టి.) వంటివి వృద్ధికి సహాయపడతాయి. 25–30 సంవత్సరాల మధ్య ప్రారంభించాలి అంటే సంపద పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వృద్ధాప్యం సమీపిస్తున్న కొద్దీ, ఇన్వెస్ట్మెంట్లు కన్సర్వేటివ్ ఆప్షన్లకు మార్చడం ఉత్తమం. పెట్టుబడుల పోర్ట్‌ఫోలియో తరచూ సమీక్షిస్తూ అవసరమైతే బ్యాలెన్స్ చేయాలి. అవసరమైన మొత్తం వ్యక్తిగత అవసరాలపై ఆధారపడి ఉంటుంది. చివరికి, లక్ష్యంగా పెట్టుకున్న నిధితో అన్యుటీ ప్లాన్లలో పెట్టుబడి పెట్టి జీవితాంత స్థిర ఆదాయం పొందవచ్చు. ఈ విధంగా ముందస్తు ప్రణాళికతో, ఉద్యోగం అనంతర జీవితం శాంతియుతంగా గడిపే అవకాశం ఉంటుంది.

## సామ్‌సంగ్ వేడుకలకు 4 గంటల ఇన్‌స్టాలేషన్ సర్వీస్



సామ్‌సంగ్ ఇండియా తమ వినియోగదారులకు వేడుకల కాలంలో వేగవంతమైన సేవలు అందించేందుకు '4 గంటల ఇన్‌స్టాలేషన్ & డెమో సర్వీస్'ను ప్రారంభించింది. టీవీలు, ఫ్రిజ్, వాషింగ్ మెషిన్, ఏసీ, మైక్రోవేవ్, టీవీ వంటి కొత్తగా కొనుగోలు చేసిన ఉత్పత్తులను పట్టణ పరిమితుల్లో 4 గంటల్లోనే ఇన్‌స్టాల్ చేయించుకోవచ్చు. సేవా ఇంజినీర్లు వ్యక్తిగతంగా డెమో ఇచ్చి, ఉత్పత్తుల ప్రత్యేక ఫీచర్లను, ఉపయోగించే చిట్కాలను వివరించనున్నారు. అదనంగా, 'స్మార్ట్‌థింగ్స్' యాప్ ద్వారా పరికరాలను కనెక్ట్ చేసే ఐఓటీ స్మార్ట్‌గా మార్చే మార్గాలను కూడా సూచించనున్నారు. ఈ సేవ వినియోగదారుల సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, సామ్‌సంగ్ ఉత్పత్తుల పరిపూర్ణ అనుభవాన్ని మొదటి రోజే అందించడమే లక్ష్యంగా ఉంది.

## స్లీప్‌వెల్ ప్రారంభించిన "యోర్ స్పేస్, యోర్ కంఫర్ట్" ప్రచారం



ప్రీమియం హోమ్ లినెన్ బ్రాండ్ స్పేస్ తన తాజా ప్రచారం "యోర్ స్పేస్, యోర్ కంఫర్ట్" ను ప్రారంభించింది. ఇది ఇంటికి చేరిన ఆనందాన్ని, వ్యక్తిగత స్థలాల్లోని నిత్య జీవిత ఆనందకర క్షణాలను హృద్యంగా ఆవిష్కరిస్తుంది. వర్క్ డే తర్వాత బెడ్‌షీట్‌లో పడుకోవడం, సెలబ్రేషన్ అనంతరం కమ్‌ఫర్ట్ బాత్‌రోబ్‌లో రిలాక్స్ అవడం వంటి అనుభూతులను ప్రచారం హైలైట్ చేస్తోంది. వెల్‌స్పన్ లివింగ్ ఎండీ & సీఈఓ దీపాలి గోయెంకా ఈ ప్రచారం ద్వారా బ్రాండ్ దాని డిజైన్ తత్వాన్ని – ప్రజల జీవితాల్లో ముడిపడే వినూత్న, శైలితో కూడిన, భావోద్వేగ సంబంధిత ఉత్పత్తులను రూపొందించడం – మరింత బలపరుస్తున్నదని తెలిపారు. స్పేస్ బిజినెస్ హెడ్ రుచికా అరోరా మాట్లాడుతూ, "వ్యక్తిగత అనుభూతుల్ని గుర్తించి రూపొందించిన మా ఉత్పత్తులు, ఇంటికి వచ్చే ప్రతి క్షణాన్ని ఆనందకరంగా మార్చే అనుభవాల్ని ప్రతిబింబిస్తాయి," అన్నారు. ఈ ప్రచారం యథార్థ జీవితాన్ని ఆధారంగా చేసుకుని, డిజిటల్, సినిమా, ప్రింట్, అవుట్-ఆఫ్-హోమ్ (ఓఓహెచ్) ద్వారా విస్తృతంగా ప్రచారం చేయనున్నారు.

## హెచ్ అండ్ ఎం బ్యూటీ భారతదేశంలో ప్రారంభం



ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ హెచ్ అండ్ ఎం తమ బ్యూటీ కాన్సెప్ట్‌ను తొలిసారిగా భారతదేశంలో ప్రారంభించింది. మేకప్, సుగంధ ద్రవ్యాలు, బ్యూటీ టూల్స్ కలిపి 200కి పైగా ఉత్పత్తులతో రూపొందించిన ఈ సేకరణను హైదరాబాద్‌లోని ఇర్రమ్ మంజిల్ మాల్‌లో అందుబాటులోకి తెచ్చారు. స్థానికంగా తయారు చేసిన ఉత్పత్తులతో పాటు, అంతర్జాతీయంగా ఎంపిక చేసిన ఉపకరణాలు కూడా ఇందులో ఉన్నాయి. అన్ని ఉత్పత్తులు వెగన్ మరియు క్రూరత్వం లేని విధానంలో తయారవ్వగా, ధరలు అందరికీ అందుబాటులో ఉండేలా సంస్థ తెలిపింది. అక్టోబర్ 2, 2025 నుంచి దేశవ్యాప్తంగా అన్ని స్టోర్లు మరియు అధికార వెబ్‌సైట్‌లో ఈ ఉత్పత్తులు లభించనున్నాయి.

## ప్రీమియర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ డిఆర్‌హెచ్‌పి సెబీలో దాఖలు



ప్రీమియర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్ వెల్డింగ్ వినియోగ వస్తువుల రంగంలో పోటీలు మరియు వైర్లు రెండు విభాగాల్లో వేగంగా ఎదుగుతున్న తయారీదారులలో ఒకటి. కంపెనీ సెబీకి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) దాఖలు చేసింది. ఈ ఐపీఓలో 2.79 కోట్ల షేర్లు ఉంటాయి, అందులో 2.25 కోట్లు కొత్త షేర్లుగా, మిగతా 54 లక్షలు ఆఫర్ ఫర్ సేల్. కంపెనీ ఈ నిధులను మహారాష్ట్రలో కొత్త వైర్ తయారీ సదుపాయాన్ని నిర్మించడానికి, ఇప్పటికే ఉన్న ఫ్యాక్టరీని విస్తరించడానికి, అలాగే వర్కింగ్ క్యాపిటల్ మరియు సాధారణ వ్యయాలకు ఉపయోగించుకోనుంది.

## పేమెంట్స్ ఇండస్ట్రీ ఏఐ కి దూసుకెళ్తోంది, సవాళ్లు

పేయూ, ఎన్‌పిసిఐ ఇటీవల విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం, పేమెంట్స్ పరిశ్రమ వేగంగా ఏఐ ఆధారిత భవిష్యత్తుకు దూసుకెళ్తున్నప్పటికీ, గవర్నెన్స్, నిబంధనలు లేకపోవడంతో సవాళ్లు ఎదుర్కొంటోంది. 99% సంస్థలు ఏఐ వాడుతున్నా, 91% ఎగ్జిక్యూటివ్‌లు దీని ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 60% సంస్థలు ప్రస్తుతం ఉన్న ఏఐ ఫ్రాడ్ డిటెక్షన్‌ను సంతృప్తిగా భావించవు. సుమారు అధిక సంస్థలు అధికారిక ఏఐ విధానాలు లేకుండా పనిచేస్తున్నాయి. ప్రత్యేకంగా యూరోప్‌లో 81% ఎగ్జిక్యూటివ్‌లు భవిష్యత్తుకు సిద్ధంగా లేవు. 52% సంస్థలు 18–24 నెలల్లో స్వయంచాలక వ్యవస్థలు ఏర్పాటుపై దృష్టి పెట్టుతున్నా, కేవలం 17% మాత్రమే పూర్తిగా అమలులో ఉన్నాయి.

## ప్రైడ్ హోటల్స్ ఐపీఓ కోసం డిఆర్‌హెచ్‌పి దాఖలు

### ₹260 కోట్ల తాజా ఇష్యూ, 3.92 కోట్ల షేర్ల అమ్మకం



న్యూఢిల్లీలో కేంద్రంగా ఉన్న ప్రైడ్ హోటల్స్ లిమిటెడ్ దేశీయ పబ్లిక్ ఇష్యూకు సంబంధించి సెబీకి తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) దాఖలు చేసింది. ఇది మిడ్‌స్కేల్, అప్పర్ మిడ్‌స్కేల్, అప్‌స్కేల్ సెగ్మెంట్లలో వైడ్ ఓన్డ్ ఇన్వెంటరీ పరంగా భారతదేశంలో ఆరో అతిపెద్ద హోటల్ బ్రాండ్‌గా నిలిచింది. ఈ ఐపీఓలో ₹260 కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్ల ఇష్యూ, 3.92 కోట్ల షేర్లకు పైగా ఆఫర్ ఫర్ సేల్ (ఆఫ్స్) భాగంగా ఉంది. ఇందులో ప్రమోటర్లు మరియు ప్రమోటర్ గ్రూప్‌కు చెందిన వ్యక్తులు, సంస్థలు పాల్గొంటున్నారు.

ఈ ప్యాక్ మొబిలిటల్ ఓన్లీ మరియు జేఎం ఫైనాన్షియల్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. తాజా ఇష్యూ ద్వారా సమకూరే నిధులను ప్రస్తుత హోటల్స్ పునరుద్ధరణ, రుణాల తిరిగి చెల్లింపు మరియు సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు.

38 ఏళ్ల అనుభవం గల ఈ దేశీయ హాస్పిటాలిటీ బ్రాండ్ ప్రస్తుతం 34 హోటల్స్, రిసార్ట్‌లతో కూడిన 2,723 రూమ్స్ ఆపరేట్ చేస్తోంది. ఇందులో 7 హోటల్స్ స్వంతంగా నిర్వహించబడుతూ, మిగిలినవి మేనేజ్‌మెంట్ ఒప్పందాల ఆధారంగా నడుపబడుతున్నాయి. షేర్లు ఎన్ఎస్ఇ మరియు బిఎస్ఇ పై లిస్టవ్వనున్నాయి. అలాగే ₹52 కోట్ల వరకు ప్రీ-ఐపీఓ ప్లేస్‌మెంట్ చేసే అవకాశం కూడా కంపెనీ పరిశీలిస్తోంది.

## ఆర్బీఐ విధాన ప్రకటన మార్కెట్ రిఫార్ములకు దిక్సూచి



ఆర్బీఐ తాజా విధాన ప్రకటన మార్కెట్ సంస్కరణల దిశగా ప్రభావవంతమైన అడుగుగా నిలిచిందని, ఇది వడ్డీ రేట్ల నిర్ణయాలను మించి ముందుకు సాగిందని ఎస్బీఐ మరియు ఐబీఏ చైర్మన్ శ్రీ సి.ఎస్. శెట్టి పేర్కొన్నారు. రిస్క్ ఆధారిత డిపాజిట్ ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రవేశపెట్టడం వల్ల బలమైన బ్యాంకుల లాభదాయకత పెరగనుందని చెప్పారు. నిర్దిష్ట రుణగ్రహీతలపై ఉన్న ప్రేమ్‌వర్క్ తొలగించడమూ, ఇండియన్ బ్యాంకులు విలీనాలు %ు% కొనుగోళ్లకు ఫైనాన్స్ చేసే అనుమతి కల్పించడమూ క్రెడిట్ ప్రవాహాన్ని ప్రోత్సహించే నిర్ణయాలుగా అభివర్ణించారు. ఎస్బీఐ ఖాతాల్లోని నగదు తిరిగి పంపుకోవడంలో, మర్చంటింగ్ ట్రేడ్ లావాదేవీలకు విదేశీ మారక ద్రవ్య ఖర్చుల విషయంలో గడువు పెంపు, అలాగే ఎడిఐఎంఎస్ / ఐడిఐఎంఎస్ పోర్టల్‌లో సులభీకరణ వంటి చర్యలు ఎగుమతిదారులకు అనుకూలంగా ఉంటాయని అన్నారు. కస్టమర్ సంతృప్తి, రక్షణ పెంపు మరియు అంతర్జాతీయ లావాదేవీల్లో రూపాయి వినియోగాన్ని పెంచే చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలంగా బలాన్ని చేకూరుస్తాయని వ్యాఖ్యానించారు.

## ఎంఎస్ఎంఈలలో గ్రీన్ ఫైనాన్సింగ్ అవగాహన లోపం

కినారా క్యాపిటల్ విడుదల చేసిన ఐదవ ఎడిషన్ ఎంఎస్ఎంఈ ఇన్‌సైట్స్ నివేదిక ప్రకారం, ముగ్గు లో నాలుగు ఎంఎస్ఎంఈలు గ్రీన్ ఫైనాన్సింగ్ పరిష్కారాల గురించి అవగాహన లేకపోవడం ప్రధాన ఆటంకంగా ఉందని వెల్లడైంది. 73.2% మంది ఎంఎస్ఎంఈలు తమకు గ్రీన్ లోన్ల సమాచారం లేదని పేర్కొనగా, 11.2% మంది ప్రక్రియ స్పష్టత లేకపోవడం వల్ల వెనక్కి తగ్గారు. అయినప్పటికీ, 51.7% మంది గ్రీన్ లోన్ల కోసం దరఖాస్తు చేసినవారికి నిధులు లభించాయి, ఇది ఈ రంగంలో క్రెడిట్ సిద్ధత మరియు పర్యావరణ అనుకూలతపై ఆసక్తిని సూచిస్తుంది. గ్రీన్ ఫైనాన్సింగ్‌లో ఎంఎస్ఎంఈలు ఎక్కువగా ఎన్బీఎఫ్‌సీలు మరియు ఫిన్‌టెక్ సంస్థల వైపే మొగ్గుచూపుతున్నాయి. 46.7% మంది ఇలాంటి



సంస్థలతో లోన్లు పొందగా, ప్రైవేట్ బ్యాంకులను 24.1% మరియు జాతీయ బ్యాంకులను 17.5% మాత్రమే ఎంచుకున్నారు.

ఇది వేగవంతమైన మరియు సాంకేతికత ఆధారిత రుణ సౌకర్యాలపై ఎంఎస్ఎంఈల నమ్మకాన్ని చూపిస్తుంది. ఎక్కువ మంది గ్రీన్ పరిష్కారాలను ఉపయోగించేందుకు ఆసక్తిని వ్యక్తం చేశారు, ముఖ్యంగా సౌర శక్తి ఉత్పత్తులు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ ఎఫిషియెంట్ యంత్రాలు వంటి అంశాలపై.

ఈ అధ్యయనంలో భాగంగా దేశంలోని 100కు పైగా పట్టణాల్లో ఉన్న ఎంఎస్ఎంఈలు భాగస్వామ్యం చేశారు. తమ వ్యాపారాల్లో పర్యావరణ హితమైన మార్పులకు పెట్టుబడి పెట్టాలనుకునే ఉద్దేశం కలిగినవారు మరియు పుదుచ్చేరి ఎంఎస్ఎంఈలలో అత్యధికంగా (37.5%) ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ (31.6%) రెండవ స్థానంలో ఉండగా, కర్ణాటక (22.1%) మూడవ స్థానంలో నిలిచింది. కస్టమైజ్డ్ మరియు మెటల్ సంబంధిత ఉపకరణాలు గ్రీన్ అనుసరణలో ముందుండగా, ట్రేడింగ్ రంగంలో బి2బి రిటైల్ వ్యాపారాలు ప్రధానంగా ఉండటం గమనార్హం.

## పేటీఎంలో చెల్లింపులకు గోల్డ్ కాయిన్స్, డిజిటల్ గోల్డ్‌గా మార్చండి!

పేటీఎం తన వినియోగదారుల కోసం కొత్తగా ప్రారంభించిన గోల్డ్ కాయిన్స్ కార్యక్రమం ద్వారా, ప్రతి లావాదేవీతో పొదుపు చేసే అవకాశం కల్పిస్తోంది. స్కాన్ %ు% పే, బిల్ పేమెంట్లు, రీచార్జ్‌లు, డబ్బు బదిలీలు, ఆన్‌లైన్ షాపింగ్ వంటి అన్ని లావాదేవీలకు గోల్డ్ కాయిన్స్ లభిస్తాయి.

ప్రతి లావాదేవీ విలువలో 1% మేరకు గోల్డ్ కాయిన్స్ లభించగా, క్రెడిట్ కార్డులు మరియు రూపే క్రెడిట్ కార్డుల ద్వారా చేసిన యూపీఐ చెల్లింపులకు డబుల్ రివార్డ్స్ అందుబాటులో ఉంటాయి.

సంపాదించిన గోల్డ్ కాయిన్స్‌ను డిజిటల్ గోల్డ్‌గా మార్చుకోవడానికి ప్రక్రియ చాలా సులభం. పేటీఎం యాప్ ఓపెన్ చేసి "గోల్డ్ కాయిన్స్" విడ్జెట్‌పై ట్యాప్ చేయాలి.




గోల్డ్ కాయిన్ బ్యాలెన్స్ 1,500 కాయిన్లకు చేరిన తర్వాత 'నిజమైన బంగారంగా మార్చండి' అనే ఎంపిక అందుబాటులోకి వస్తుంది. దానిపై ట్యాప్ చేసి 100 గోల్డ్ కాయిన్స్ = ₹1 విలువ గల డిజిటల్ గోల్డ్‌గా మార్చుకోవచ్చు. అదనంగా డిజిటల్ గోల్డ్‌ను కొనుగోలు చేసే అవకాశమూ ఉంటుంది. ఈ పథకం ద్వారా పేటీఎం వినియోగదారులు తమ దైనందిన లావాదేవీలతో బంగారంలో స్థిరమైన పొదుపు ప్రారంభించవచ్చు. ఇది వ్యక్తిగత వినియోగదారులు మాత్రమే కాకుండా వ్యాపారాలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చే విధంగా రూపొందించబడింది.

పేటీఎం గోల్డ్ కాయిన్స్ ద్వారా వినియోగదారులకు నమ్మకమైన అప్పి అయిన బంగారంపై స్వల్పమైన చెల్లింపుల ద్వారానే పొదుపు చేయగల అవకాశాన్ని కల్పిస్తోంది.

## మహీంద్రా లాజిస్టిక్స్‌కి తూర్పు భారతంలో భారీ విస్తరణ

మహీంద్రా లాజిస్టిక్స్ లిమిటెడ్ తూర్పు భారతంలో తమ సేవలను విస్తరిస్తూ గౌహతి మరియు అగర్తలలో రెండు ఆధునిక గ్రేడ్-ఎ గిడ్డంగులను ప్రారంభించింది. ఈ రెండు గిడ్డంగులు కలిపి 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగి ఉన్నాయి. ఈ ప్రాజెక్టు వారి 'గో-ఈస్ట్' వ్యూహంలో భాగంగా అమలు అవుతోంది, ఇది తూర్పు ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ సేవల పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు రూపొందించబడింది.



నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ కింద లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్‌తో కలిసి మొబైల్ కమ్యూనిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కలిగి ఉన్నాయి. ఎన్ఆర్17, గౌహతి విమానాశ్రయం, మరియు మిర్జా రైల్వే స్టేషన్ వంటి కీలక టచ్ పాయింట్లకు సమీపంగా ఉండటంతో ఇది ప్రాంతీయ కేంద్రంగా వేగంగా సేవలందించగలదు.

గౌహతిలోని 3 లక్షల చదరపు అడుగుల గిడ్డంగి ఉత్తరా తూర్పు భారతదేశంలో అతిపెద్ద మల్టీ-క్లయింట్ ఫెసిలిటీగా నిలిచింది. ఇది

అగర్తలలోని 1.3 లక్షల చదరపు అడుగుల గిడ్డంగి త్రిపుర, మిజోరం, మేఘాలయ, మరియు మణిపూర్ రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్‌కు వ్యాపార సంబంధాలను బలోపేతం చేస్తుంది. ఇది ఫస్ట్-మైలు, లాస్ట్-మైలు డెలివరీల కోసం కీలక కేంద్రంగా పనిచేస్తుంది. ఈ విస్తరణతో 2000కి పైగా ఉద్యోగాలు కల్పించబడనున్నాయి, స్థానిక సమూహాలు నుంచి 50% వైవిధ్యంతో వృత్తిపరంగా సిబ్బందిని తయారు చేయడమే లక్ష్యమని కంపెనీ తెలిపింది. ఈ ప్రాజెక్టు తూర్పు భారతదేశాన్ని దేశవ్యాప్తంగా లాజిస్టిక్స్ రంగంలో మరింత బలంగా అనుసంధానం చేస్తుంది.

## సామ్‌సంగ్ "గో సేవ్ టుడే" పండుగ ఆఫర్లు

సామ్‌సంగ్ భారతదేశంలో తమ అత్యాధునిక బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్ లపై "గో సేవ్ టుడే" పేరుతో పండుగ ఆఫర్లను ప్రకటించింది. ఈ క్యాంపెయిన్ మూడు ముఖ్యమైన స్తంభాలపై ఆధారపడింది – జీఎస్టీ తగ్గింపు, ఎక్కువ వారంటీ, మరియు ఎనర్జీ సేవింగ్. వినియోగదారులు రూ. 21,000 వరకు ప్రయోజనాలు పొందవచ్చు, ఇది సెప్టెంబర్ 22 నుండి నవంబర్ 10, 2025 వరకు కొనుగోళ్లు చేసిన వారికి వర్తిస్తుంది.

ఈ బెస్పోక్ ఏఐ ఏసీలు కొనుగోలు చేసే వినియోగదారులకు 5 నెలల అదనపు వారంటీ,




ఉచిత ఇన్‌స్టాలేషన్, మరియు రూ. 4000 వరకు బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. జీఎస్టీ తగ్గింపుతో పాటు, మొత్తం రూ. 12,000 విలువైన వారంటీ ప్రయోజనాలు వినియోగదారులకు అందనున్నాయి. ఇవి అధునాతన సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకువచ్చేలా చేస్తున్నాయి.

బెస్పోక్ ఏఐ ఏసీలు ఏఐ ఎనర్జీ మోడ్ ద్వారా 30% వరకు విద్యుత్ ఆదా చేస్తాయి. విండ్‌ఫ్రీ కూలింగ్, 5 స్టెప్ కన్వర్టబుల్ మోడ్, మరియు వై-ఫై, స్మార్ట్ థింగ్స్ యాప్ కంట్రోల్ వంటి ఫీచర్లు ఈ ఉత్పత్తిని ఆధునిక గృహాలకు అనువైనదిగా మార్చుతున్నాయి.

ఈ పండుగ కాలంలో సామ్‌సంగ్ అధికార్టీ స్టోర్లు, శామ్‌సంగ్.కామ్ మరియు ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్ లో ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి.

## అలియా భట్‌తో టైటాన్ రాగా గ్లిమర్స్



టైటాన్ రాగా బ్రాండ్ కొత్తగా 'గ్లిమర్స్' సేకరణను ప్రారంభించింది, దీని ప్రచారంలో ప్రముఖ నటి అలియా భట్ ప్రధాన పాత్ర పోషించారు. ఈ సేకరణ జీవితం లోని మెరిసే క్షణాలను, స్త్రీ ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. ఉత్సాహాలు, ఆనందాలు, అనుబంధాలు ఈ గ్లిమర్స్ ద్వారా ప్రత్యేక శైలి రూపంలో వ్యక్తమవుతాయి. ఈ సేకరణలో ఉన్న ప్రతి వాచ్ ఒక ఆభరణంలా మెరిసి, స్త్రీలకు వారి ప్రత్యేకతను, సౌంద వెలుగును ప్రదర్శించే అవకాశాన్ని ఇస్తుంది. ఈ సేకరణలో ప్రధానంగా మూడు ప్రత్యేక వాచీలు ఉన్నాయి: 'రేడియంట్ హార్ట్' కదిలే బెజెల్తో, 'సెలెస్ట్ బో' బో ఆకారంలో, మరియు 'సీక్రెట్ ఆవర్' రెవర్సిబుల్ డయల్ తో. ఈ వాచీలు మెరిసే, ఫ్యాషన్ ఫార్వర్డ్ డిజైన్ కలిగి ఉండగా, పండుగలు, పార్టీలు, లేదా రోజువారీ ఉపయోగాలకు సరిగ్గా సరిపోతాయి. ఈ వాచీలు ఆభరణాల్లా ఉండి, స్త్రీ వ్యక్తిత్వాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాయి. మార్కెటింగ్ హెడ్ అపర్ణ రవి మాట్లాడుతూ, ఈ సేకరణ ద్వారా స్త్రీ వెలుగును, ఆశను, సంతోషాన్ని ప్రతిబింబించడానికి లక్ష్యం ఉందని చెప్పారు. అలియా భట్ ఈ భావనకు జీవం పోస్తూ, ఉత్సాహం నిండిన ఈ సేకరణ మరింత ప్రజాదరణ పొందుతుందని పేర్కొన్నారు. టైటాన్ రాగా గ్లిమర్స్ 16 విభిన్న డిజైన్లతో 8,395 నుండి 28,795 రూపాయల మధ్య ధరలో అందుబాటులో ఉంది. ఈ సేకరణ ద్వారా స్త్రీలు వారి అంతరంగ కాంతిని బయటపెట్టి, ప్రతి సందర్భాన్ని మరువలేని విధంగా తీర్చిదిద్దవచ్చు.

ఈ సేకరణ ప్రత్యేక పంటలో, ప్రతి వాచ్ లో ఉన్న శిల్పకళ మరియు ఆధునిక రూపకల్పన కలయిక. బో ఆకారపు కేసులు, అనుసంధమైన డయల్స్, చతురస్ర ఆకారాలు, క్రిస్టల్ నక్షత్రాలతో సుదీర్ఘ బంధాలు వంటి అంశాలు ప్రతిష్ఠను ప్రత్యేకంగా అద్దుతాయి. ప్రతి వాచీ ఒక కళాఖండంగా తీర్చిదిద్దబడింది. ఈ డిజైన్లు స్త్రీ తత్వాన్ని గుర్తించి ప్రకటించేలా ఉంటాయి. ప్రతి వాచ్ తాకే ఒక కథ చెప్తుంది. ఇది ఆ స్వతంత్ర, ధైర్యవంతమైన స్త్రీలకు స్ఫూర్తి ఇస్తుంది, వారి ప్రతి క్షణాన్ని మెరిసేలా చేస్తుంది. గ్లిమర్స్ సేకరణ ఆ క్షణాల సందర్భంలో మాత్రమే కాకుండా, సౌంద రోజువారీ జీవితం లో కూడా ప్రత్యేక శైలి మరియు వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే మార్గంగా నిలుస్తుంది. మార్కెటింగ్ హెడ్ రేమతి అపర్ణ రవి ప్రకారం, ఈ సేకరణ స్త్రీల కాంతిని, ఆశను ప్రతిబింబించేలా రూపొందించబడింది. ఉత్సాహాలు, అనుబంధాలు, ప్రతి మెరిసే క్షణంలో ఈ వాచీలు ప్రత్యేక గుర్తింపును ఇస్తాయి. అందుబాటులో ఉంది.

## క్యాంపస్ స్పోర్ట్స్ షూ ప్రదర్శనలో కొత్త పోర్ట్‌ఫోలియో



పుణెలో జరిగిన క్యాంపస్ యాక్టివ్‌వేర్ రిటైలర్ మీట్ 2025 కార్యక్రమంలో 186కి పైగా రిటైల్ భాగస్వాములు పాల్గొన్నారు. "మూవ్ టుగెదర్, గ్రో టుగెదర్" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ ఆధునిక డిజైన్లు, స్నీకర్లలో కొత్త శైలులు, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కలెక్షన్స్, ఎయిర్ క్యాపూల్ ప్రో టెక్నాలజీ వంటివి ప్రదర్శించాయి. యువతలో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ట్రెండ్-ఫార్వర్డ్ డిజైన్లు ప్రవేశపెట్టిన క్యాంపస్, 23,000కి పైగా రిటైలర్లతో కలిసి దేశవ్యాప్తంగా వ్యాపారాన్ని విస్తరిస్తోంది. ఈ సమావేశం భాగస్వాములపై నమ్మకం, టెక్నాలజీ ఆధారిత ఆవిష్కరణలు, మరియు కలిసికట్టుగా ఎదగాలనే లక్ష్యాన్ని ప్రతిబింబించిందని కంపెనీ పేర్కొంది.

## రిలయన్స్ జ్యూయల్స్ కోసం రవీనా, రషా తొలి బ్రాండ్ ఆవిష్కరణ



ఈ దీపావళి సందర్భంగా రిలయన్స్ జ్యూయల్స్ తన కొత్త పండుగ కలెక్షన్‌ను విడుదల చేయడంతో పాటు, బాలీవుడ్ నటి రవీనా టండన్ మరియు ఆమె కుమార్తె రషా థడానీని తమ తొలి బ్రాండ్ అంబాసిడర్లుగా పరిచయం చేసింది. సాంప్రదాయాలకు మరియు ఆధునికతకు ప్రతీకంగా నిలిచిన ఈ మాతృకుమార్తెలు, ఆభరణాల పట్ల భావోద్వేగ సంబంధాన్ని ప్రతిబింబిస్తున్నారు. దీపావళి, ధంతేరాస్, వివాహ వేడుకల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కలెక్షన్‌లో లక్ష్మీ మోటిఫ్, రంగోలీ, దీపాలు, గ్లులకలు, పిచ్చుకలు వంటి డిజైన్లు కలిగి ఉన్న బంగారు, వజ్రాల ఆభరణాలు ఉన్నాయి. పాత బంగారు ఆభరణాలకు 100% ఎక్స్ఛేంజ్ విలువతో పాటు, మేకింగ్ ఛార్జీలపై 45% వరకు, వజ్రాలపై 35% వరకు రాయితీలు లభిస్తున్నాయి. ఈ ప్రత్యేక కలెక్షన్ దేశవ్యాప్తంగా 140కి పైగా షోరూమ్‌లలో అందుబాటులో ఉంది.

## హౌసింగ్ ఫైనాన్స్‌కి స్థిరతే బలం: మను సింగ్



కొటక్ మహీంద్రా బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ విభాగాధిపతి మను సింగ్ వెల్లడించిన ప్రకారం, రెపో రేటును 5.50% వద్ద స్థిరంగా ఉంచిన రిజర్వ్ బ్యాంక్ నిర్ణయం రుణ మార్కెట్‌కు స్థిరతను కలిగించిందని తెలిపారు. తక్షణంగా ఈఎంఐ తగ్గకపోయినా, గతంలో జరిగిన 100 బేసిస్ పాయింట్ల తగ్గింపు ఇప్పటికే హోం లోన్లు మరింత ప్రాప్యతలోకి తెచ్చిందన్నారు. ముఖ్యంగా మధ్య తరగతి, అఫోర్డబుల్ సెగ్మెంట్‌లలో గృహాలపై డిమాండ్ నిలకడగా ఉండేందుకు ఇది తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. పోటీతత్వ రేట్లు, సౌకర్యవంతమైన పరిష్కారాలతో కస్టమర్లకు గృహ యాజమాన్యాన్ని సాకారం చేయడంలో తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు.

## క్రిస్టల్‌కు రూ.370 కోట్ల సామాజిక సంక్షేమ ఒప్పందం

పుణెలోని సామాజిక సంక్షేమ కమిషనరేట్ నుండి క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రూ.370 కోట్ల విలువైన బహుళ ఒప్పందం లభించింది. ఈ ప్రాజెక్ట్‌లో మహారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టళ్లు, నివాస పాఠశాలలు, శిక్షణ సంస్థలు, వృద్ధాశ్రమాలు వంటి సంక్షేమ సంస్థలకు మెకనైజ్డ్ హౌస్‌కీపింగ్ మరియు ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ వంటి సేవలు అందిస్తారు. ఇది లక్షల మందికి నివాసం, విద్య, సంరక్షణ అందించే ఈ సంస్థల వాతావరణాన్ని పరిశుభ్రంగా, గౌరవప్రదంగా మార్చడం ద్వారా ప్రజల జీవిత నాణ్యతను మెరుగుపరచే దిశగా ఇది కీలకమైన అడుగు. సంక్షేమ రంగాన్ని మద్దతుగా నిలబడే ఈ భాగస్వామ్యంతో, క్రిస్టల్ సంస్థ సామాజిక అభివృద్ధిలో తన పాత్రను బలోపేతం చేసుకుంటోంది.

## దసరా ముందుగా ఏపీ, తెలంగాణలో బస్సు రద్దీలో 36% వృద్ధి

సెప్టెంబర్ నెలలో దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో బస్సు రిజర్వేషన్లలో గత సంవత్సరం కంటే 36% పెరుగుదల నమోదైంది. రెడ్‌బస్ ప్లాట్‌ఫామ్ గణాంకాల ప్రకారం, హైదరాబాద్-బెంగళూరు, విజయవాడ-హైదరాబాద్, విజయవాడ-తిరుపతి వంటి ప్రధాన మార్గాలలో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. ఈ ప్రాంతాల్లో 63% మంది ఏసీ బస్సులు, 60% మంది స్లీపర్ బస్సులను ఎంపిక చేయడం ద్వారా అధిక సౌకర్యాన్ని కోరుకుంటున్న ప్రయాణికుల అభిరుచి స్పష్టమవుతోంది. ప్రయాణికులలో 35% మహిళలు ఉండగా, 39% మంది పట్టణాలు, మరొక 39% మంది గ్రామాల నుండి రిజర్వేషన్లు చేశారు. ఈ గణాంకాలు దసరా పండుగ సందర్భంగా ప్రజల ప్రయాణాల పట్ల ఉన్న ఉత్సాహాన్ని మరియు రోడ్ ట్రాన్స్‌పోర్ట్‌కి పెరుగుతున్న ఆదరణను ప్రతిబింబిస్తున్నాయి.

## టీవీఎస్ మోటార్‌కి క్యూ2ఎఫ్‌వై26లో చరిత్రాత్మక అమ్మకాలు

టీవీఎస్ మోటార్ కంపెనీ 2025–26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో తన చరిత్రలోనే అత్యధికంగా 15.07 లక్షల యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. ఇదే త్రైమాసికంలో కంపెనీ మొత్తం అమ్మకాలు 22% పెరిగాయి. ద్విచక్ర వాహనాలు 14.54 లక్షల యూనిట్లతో 22% వృద్ధి, త్రిచక్ర వాహనాలు 0.53 లక్షల యూనిట్లతో 41% వృద్ధిని సాధించాయి. సెప్టెంబర్ 2025లో కంపెనీ మొత్తం అమ్మకాలు 12% పెరిగి 5.41 లక్షల యూనిట్లకు చేరాయి. ఇందులో మోటార్‌సైకిళ్లు 9%, స్కూటర్లు 17%, ఎలక్ట్రిక్ వాహనాలు 8%, ఎగుమతులు 10%, త్రిచక్ర వాహనాలు 60% వృద్ధిని చూపాయి. ఎలక్ట్రిక్ వాహనాల్లో మార్కెట్ కొరత స్వల్పకాలిక సవాలుగా కొనసాగుతుండగా, టీవీఎస్ అంతర్జాతీయ మార్కెట్లలో కూడా బలమైన వృద్ధిని సాధించింది.

## రెపో రేటు స్థిరత్వాన్ని స్వాగతించిన క్రెడై

రెపో రేటును 5.50% వద్ద నిలుపుదల చేసిన ఆర్బీఐ నిర్ణయాన్ని క్రెడై హర్షించింది. ఈ నిర్ణయం గ్లోబల్ అనిశ్చిత మధ్య హౌసింగ్ రంగానికి స్థిరత్వాన్ని ఇస్తుందని, దీని వల్ల కొనుగోలుదారులకు ధైర్యం మరియు డెవలపర్లకు పెట్టుబడుల్లో స్పష్టత లభిస్తుందని పేర్కొంది. జీఎస్టీ తగ్గింపుతో పాటు రేటు స్థిరత గృహ హౌసింగ్ డిమాండ్‌ను ప్రోత్సహిస్తోందని, రియల్ రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో బలమైన మల్టిప్లయర్ ప్రభావాన్ని చూపగలదని తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు విడతలుగా 50 బిపిఎస్ తగ్గింపు ఉంటుందని ఆశిస్తున్న క్రెడై, బ్యాంకులు మరియు హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు తక్షణమే దీని ప్రయోజనాలను వినియోగదారులకు అందజేయాలంటూ విజ్ఞప్తి చేసింది. పండుగకాలంలో గృహ డిమాండ్‌ను నిలబెట్టడంకు ఇది కీలకమని పేర్కొంది.

## ఫార్చ్యూన్ సన్‌ఫ్లవర్ ఆయిల్ కొత్తగా '17% తక్కువ ఆయిల్ శోషణ' ఆవిష్కరణ



ఫార్చ్యూన్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఇప్పుడు కొత్త '17% తక్కువ ఆయిల్ శోషణ' ప్రతిపాదనతో వినియోగదారుల ఆరోగ్యాన్ని మెరుగుపరచే దిశగా ముందడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రచార అవుతున్న కొత్త టీవీ ప్రకటనలతో ఈ ఆవిష్కరణను ప్రచారం చేస్తోంది. ఓగిల్వీ రూపొందించిన టీవీసీలు, వంట సమయంలో తక్కువ ఆయిల్ తో ఆరోగ్యకరమైన, తేలికపాటి భోజనాన్ని ఎలా పొందొచ్చో హృద్యంగా చూపిస్తున్నాయి. 840 గ్రా పౌచ్, 5 లీటర్ జార్ ప్యాకులపై ఈ నూతన లక్షణాన్ని స్పష్టంగా ప్రదర్శిస్తూ, తక్కువ ఆయిల్ శోషణ వలన ఆరోగ్యానికి కలిగే లాభాలను నేరుగా వినియోగదారులకు తెలియజేస్తోంది. దక్షిణ భారతం అనేక ఆరోగ్యంపై ఆధారం ఉన్న మరియు సంప్రదాయ వంటకాలకు ప్రసిద్ధి చెందిన మార్కెట్ కావడంతో, బ్రాండ్ ఈ ప్రాంతాల్లో తన ఆధిపత్యాన్ని బలపరచడానికి లక్ష్యంగా పెట్టుకుంది. టీవీ, డిజిటల్, గ్రౌండ్ ప్రమోషన్ల ద్వారా ప్రచారం మరింత బలోపేతం చేయనుంది.

## మహీంద్రా ట్రాక్టర్లకు భారీ ఆదరణ దేశీయ అమ్మకాల్లో 50% వృద్ధి



మహీంద్రా అండ్ మహీంద్రా ఫార్మ్ ఎక్విప్‌మెంట్ బిజినెస్ సెప్టెంబర్ 2025లో దేశీయంగా 64,946 ట్రాక్టర్లను విక్రయించి, గత ఏడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 50% వృద్ధిని సాధించింది. నవరాత్రుల ముందుగానే ప్రారంభం కావడం, పాజిటివ్ ఖరీఫ్ అవుట్‌లుక్, విస్తృతంగా వర్షిత ఏకరాలు, గొప్ప వర్షాలు మరియు జీఎస్టీ తగ్గింపు వల్ల ఈ పెరుగుదల చోటు చేసుకుంది. మొత్తం అమ్మకాలు 66,111 యూనిట్లకు చేరగా, ఎగుమతులు 1,165 యూనిట్లుగా నమోదయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ వరకు మొత్తం అమ్మకాలు 2.57 లక్షలకు చేరాయి, ఇది గత ఏడాదితో పోల్చితే 20% వృద్ధిని సూచిస్తోంది.



"శీతాకాలపు లోతుల్లో, నాలో ఒక అజేయమైన వేసవి ఉందని నేను చివరికి తెలుసుకున్నాను."

-ఆల్బర్ట్ కాముస్



"ఈ ప్రపంచంలో దాని భారాన్ని మరెవరికీ తగ్గించే వారు ఎవరూ పనికిరానివారు కాదు.'

-చార్లెస్ డికెన్స్



"నీవు నీవే అయి ఉండుబీ మిగతా వారందరూ ఇప్పటికే తీసుకోబడ్డారు."

ఆస్కార్ వైల్డ్



# యువతలోని నైపుణ్యాభివృద్ధికి పీఎం-సేతు



- 62 వేల కోట్ల విలువైన పథకాలను ప్రారంభించిన ప్రధాని మోడీ
- దేశవ్యాప్తంగా 47 స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు
- విద్య, నైపుణ్యాభివృద్ధి, ఎంట్రప్రెన్యూర్ షిప్
- 4 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇచ్చే 'స్టూడెంట్ క్రెడిట్‌కార్డు'
- బీహార్ని పురోగతి మార్గం పట్టించిన ఎన్డీఏ సర్కార్
- నితీశ్ సర్కార్పై మోదీ ప్రశంసలు
- 'జన నాయక్' గౌరవాన్ని కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు

పట్నా: ఆర్జేడీ పాలనలో బిహార్ విద్యాపరంగా వెనుకబడిందని, అందుకే వలసలు పెరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఇలాంటి దుర్భర పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ పురోగతి మార్గం పట్టించిందని ప్రశంసలు కురిపించారు. శనివారం బిహార్లో యువత కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రారంభించిన ప్రధాని మోదీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు."రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీ సభ్యులు తరచుగా జన్ నాయక్ అని ప్రశంసిస్తారు. వాస్తవానికి ఇది ఓబీసీ నాయకుడైన బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్కు సంబంధించిన గౌరవనీయ పదం. దాన్ని ఇప్పుడు కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాల పట్ల బిహార్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని ప్రధాని మోదీ అన్నారు. కర్పూరి ఠాకూర్కు ఎవరూ జన్ నాయక్ అనే బిరుదు ఇవ్వలేదు. కానీ అది ఆయన పట్ల ప్రజల ప్రేమకు ప్రతిబింబం అని మోదీ వ్యాఖ్యానించారు. దివంగత నేత కర్పూరి ఠాకూర్కు గతేడాది మోదీ సర్కార్ భారతరత్న పురస్కారం ప్రకటించారు.

**నితీశ్ సర్కార్ భేష్!**

ఈ సందర్భంగా ప్రధాని మోదీ నితీశ్ సర్కార్పై ప్రశంసల వర్షం కురిపించారు. బిహార్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కొత్త నిర్ణయాలు తీసుకుందని, గత 20 ఏళ్లతో పోల్చితే, వచ్చే ఐదేళ్లలో ఉపాధి పొందుతున్న వారి సంఖ్యలను రెట్టింపు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. బిహార్ యువతకు స్వరాష్ట్రంలోనే ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నితీశ్ సర్కార్ ఆలోచన చేస్తోందన్నారు. 20-25 ఏళ్ల క్రితం బిహార్ విద్యావ్యవస్థపై జరిగిన విధ్వంసం గురించి ప్రస్తుత యువతకు తెలియకపోవచ్చని, ఆర్జేడీ లక్ష్యంగా మోదీ విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ పాలనలో పాఠశాలలు మూతపడి ఉండేవని, ఉపాధ్యాయ నియామకాలు కూడా తక్కువగా జరిగేవని, అందుకే విద్యార్థులు రాష్ట్రం వదిలి ఇతర నగరాలకు వెళ్లాల్సి వచ్చేందని మోదీ అన్నారు. వేర్లు కుళ్లిపోతున్న చెట్టును పునరుద్ధరించడం చాలా కష్టమని, అయితే ఎన్డీఏ సర్కార్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి దిశగా నడిపించడానికి కృషి చేస్తోందన్నారు.

**యువత కోసం రూ.62వేల కోట్లు :** దేశంలో యువతకు సంబంధించిన పలు పథకాలకు ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆంత్రప్రెన్యూర్షిప్కు సంబంధించి రూ.62వేల కోట్ల విలువైన పథకాలను దిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికగా ప్రారంభించారు. దేశంలో ఐటీఐల ఆధునికీకరణకు సంబంధించి 'పీఎం-సేతు' పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.60వేల కోట్లు వెచ్చించనుంది. దీనితో దేశంలోని వెయ్యి ప్రభుత్వ ఐటీఐల్లో ను 200 హబ్ ఐటీఐలు, 800 స్పోక్ ఐటీఐలతో కూడిన హబ్-అండ్-స్పోక్ మోడల్గా అప్గ్రేడ్ చేస్తారు. ప్రతి హబ్ సగటున నాలుగు స్పోక్లకు అనుసంధానించి, అధునాతన మౌలిక సదుపాయాలు, ఆధునిక ట్రేడ్లు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్లు, ఇంక్యుబేటర్ సౌకర్యాలతో కూడిన క్లస్టర్లను ఏర్పాటు చేస్తారు.

**ఒకేషనల్ కోర్సులకు ప్రాధాన్యం :** ప్రధాని మోదీ శనివారం 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 400 నవోదయ విద్యాలయాలు, 200 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 12 వందల ఒకేషనల్ స్కిల్ ల్యాబ్లను ప్రారంభించారు. ఈ స్కిల్ ల్యాబ్లలో ఐటీ, ఆటోమోటివ్, వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్, టూరిజం వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. మరోవైపు బిహార్కు సంబంధించిన పలు పథకాలను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. విద్యార్థులకు ప్రతి నెల రూ.1000 ఇచ్చే 'ముఖ్యమంత్రి నిశ్చయ్ స్వయం సహాయతా బత్తా యోజన', 4 లక్షలు వరకూ వడ్డీలేని రుణాలు ఇచ్చే 'స్టూడెంట్ క్రెడిట్కార్డు' వంటి పథకాలను ఆయన స్వయంగా ప్రారంభించారు. , గత పదేళ్లలో తమ ప్రభుత్వం 4000 ఐటీఐలను ఆధునీకరించిందని ప్రధాని మోదీ తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్పై యువత ఫోకస్ పెట్టాలన్నారు. యువతకు ఎంతో శక్తి ఉందని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జీఎస్టీ సంస్కరణల లాభాలు కూడా బిహార్ యువతకే ఎక్కువగా అందుతున్నాయన్నారు. "గత రెండు దశాబ్దాలలో, బీహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతను ఉపాధితో అనుసంధానించింది. బీహార్ యువతకు దాదాపు 10 లక్షల శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వబడ్డాయి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.

# జపాన్ తదుపరి ప్రధానిగా సనై తకైచి

**తొలిసారి మహిళకు అవకాశం..!**



టోక్యో : పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు రాయిటర్స్ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమె ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో స్వస్థలమైన నారా నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఈ గెలుపు తనకు సంతోషం ఇవ్వడం కంటే.. బాధ్యతను పెంచిందని ఈసందర్భంగా తకైచి పార్టీ సభ్యులతో పేర్కొన్నారు.

# గిరిజన గ్రామ విజన్ 2030

- కేంద్ర మంత్రి జువల్ ఓరం ప్రకటన
- గిరిపుత్రులలో పరివర్తన కలిగించాలి

భారతదేశంలో గిరిజన సంక్షేమానికి, ఆదివాసీల అభివృద్ధియే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం సంకల్ప దీక్ష చేపట్టింది. సామాజిక ఆర్థిక అసమానతలు, సాంస్కృతిక సవాళ్లను ఎదుర్కొంటున్న వారికి చేయూతను అందిస్తోంది. అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ప్రభుత్వం విద్య, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధితో సహా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోంది. గిరిజన జనాభా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ.. వారి సంప్రదాయాలను గౌరవించే సమగ్ర విధానంతో ముందుకు వెళ్తోంది. గిరిజనులు ఎక్కువగా నివసించే గ్రామాలు, తండాల్లో ఆది సేవా పర్వ్ గిరిజన గ్రామ విజన్ 2030 చారిత్రాత్మక దత్తత గిరిజన గ్రామ విజన్ 2030 ప్రకటనను అక్టోబర్ 2, 2025న ప్రత్యేక గ్రామ సభలలో ఆమోదించారు.ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన గ్రాస్రూట్స్ లీడర్షిప్ మిషన్ ను అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలలోని ఒక లక్ష గ్రామాలు, తండాల్లో 11.5 కోట్ల పౌరులకు సాధికారత కల్పిస్తుంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారత ప్రభుత్వం 2024 నవంబర్ 15 నుండి 2025 నవంబర్ 15 వరకు జన జాతీయ గౌరవ్ వర్షా ప్రకటించింది. ఈ చారిత్రాత్మక వేడుకలో భాగంగా, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆది కర్మయోగి అభియాన్ను ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన అట్టడుగు నాయకత్వ మిషన్గా భావించడం జరుగుతోంది. ఇది 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని ఒక లక్ష గ్రామాలు, తండలాల్లో 11.5 కోట్లకు పైగా గిరిజన పౌరులను చేరుకుంది. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి 2025 సెప్టెంబర్ 17న మధ్యప్రదేశ్లోని ధార్లో అధికారికంగా ప్రారంభించారు. 2025 అక్టోబర్ 2న ప్రత్యేక గ్రామ సభల సందర్భంగా గిరిజన గ్రామాలు, తండాల వారి గిరిజన విజన్ 2030 ప్రకటనను అధికారికంగా ఆమోదించడం ద్వారా ఒక చారిత్రాత్మక మైలురాయి సాధించారు. ఈ భాగస్వామ్య ప్రక్రియ ప్రతి గిరిజన సమాజం రాబోయే దశాబ్దానికి దాని స్వంత అభివృద్ధి ప్రాధాన్యతలను నమోదు చేస్తుందని భావిస్తున్నారు. ఇది విక్షిత్ భారత్ఏ2047తో అనుసంధానించడం జరిగింది. ఈ చొరవతో లక్ష గ్రామ విజన్లు, ఆది సేవా కేంద్రాలు పురోగతిలో ఉన్నాయి.

**గిరిజన గ్రామ విజన్‌2030 డిక్లరేషన్‌ముఖ్య లక్షణాలు**

కమ్యూనిటీ నేతృత్వంలోని అభివృద్ధి: స్థానిక అవసరాలు, అవకాశాలను గుర్తించడానికి గ్రామస్తులు ట్రాన్సెక్ట్ వాక్స్, ఫోకస్డ్ గ్రూప్ డిస్కషన్స్ గ్యాప్ అనాలిసిస్లో చురుకుగా పాల్గొన్నారు.

గ్రామ స్థాయి ప్రాధాన్యతలు: ప్రతి డిక్లరేషన్ విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, సామాజిక ఆర్థిక చేరిక మౌలిక సదుపాయాలలో కార్యాచరణ లక్ష్యాలను వివరించడం జరుగుతుంది.

ప్రభుత్వ పథకాలతో ఏకీకరణ: పిఎం జన్మన్ , ధర్తి ఆబా జంజాటియా గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ 2.0 ఇతర కేంద్ర రాష్ట్ర కార్యక్రమాల కింద రూట్ మ్యాప్ రూపొందించడం జరిగింది.

సంస్థాగత యంత్రాంగం: ప్రతి గ్రామంలో ఆది సేవా కేంద్రాలను సింగిల్-విండో పౌర సేవా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. గ్రామస్తులు వారానికి ఒక గంట స్వచ్ఛంద సేవ (ఆది సేవా సమయం) అందిస్తారు.

టెక్నాలజీ-ఎనేబుల్డ్ గవర్నెన్స్: ఏఐ-ఆధారిత ఆది వాణి యాప్ ప్రభుత్వ అధికారులను గిరిజన సంఘాలతో స్థానిక భాషలలో అనుసంధానిస్తుంది. రియల్-టైమ్ కమ్యూనికేషన్, చివరి-మైల్ పథకం డెలివరీని తెలియజేస్తుంది. ఈ భాగస్వామ్య విధానం గ్రామాలను వాటి అభివృద్ధిలో చురుకైన సహ-సృష్టికర్తలుగా మార్చడానికి దోహదపడుతుంది. జవాబుదారీతనాన్ని పెంపొందిస్తుంది. ప్రతి పౌరుడి స్వరం వారి సమాజ భవిష్యత్తును రూపొందిస్తుంది. భాగస్వామ్య స్థాయి (ఆది కర్మయోగి పోర్టల్లో అప్లోడ్ చేయబడిన డేటా ప్రకారం) విలేజ్ విజన్ 2030 లో సుమారు 300 జిల్లాలు, 46,040 గ్రామాలు, 78 లక్షలకు పైగా పాల్గొంటున్నాయి. 7.5 లక్షలకు పైగా ఆది సతి సహాయోగి నిమగ్నమై ఉన్నారు. ఈ కాలంలో, ఆధార్, ఆయుష్మాన్ భారత్, పిఎం కిసాన్, పిఎం జన్ ధన్ వంటి వ్యక్తిగత అర్హత కార్డులను సృష్టించి 23 లక్షల మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

గ్రాస్రూట్స్ లీడర్షిప్ మోడల్ః జూలై 10, 2025 నుండి, 20 లక్షల మంది సీనియర్ అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు గిరిజన యువత 7 రోజుల నివాస పాలన ప్రక్రియ ప్రయోగశాలల ద్వారా ఆది కర్మయోగులుగా శిక్షణ పొందారు.

ప్రభుత్వ పథకాలు చివరి మైలు వరకు అందేలా చూసుకోండి

శాఖాపరమైన వనరుల కలయికను ప్రోత్సహించండి

పాలనలో గిరిజన వర్గాలను సమాన భాగస్వాములుగా చేర్చుకోండి

ఆది కర్మయోగి అభియాన్ ముఖ్యాంశాలు: 1. 20 లక్షల మందికి పైగా నిర్వాహకులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువత శిక్షణ పొందారు. 2. 1 లక్ష గ్రామాలు, 1 విజన్ %-% గిరిజన గ్రామ విజన్ 2030 అధికారికంగా స్వీకరించడం జరిగింది. 3. 1 లక్ష ఆది సేవా కేంద్రాలు %-% వారపు ఆది సేవా గంటతో సింగిల్-విండో పౌర సేవా కేంద్రాల ఏర్పాటు. 4. గ్రామ నేతృత్వంలోని ఫిర్యాదుల పరిష్కారం - సమస్యల సకాలంలో పరిష్కారం పథకం అమలు.



"గిరిజన గ్రామ విజన్ 2030ని స్వీకరించడం అనేది భారతదేశంలోని గిరిజన వర్గాలకు పరివర్తన కలిగించే క్షణమని గిరిజన వ్యవహారాల కేంద్ర మంత్రి జువల్ ఓరం అన్నారు. ఈ చొరవ ప్రతి గ్రామం దాని స్వంత అభివృద్ధి రోడ్మ్యాప్ను రూపొందించుకోవడానికి అధికారం ఇస్తుందన్నారు. ప్రజలచే, ప్రజల కోసం నిర్ణయాలు తీసుకుంటారు. ఇది స్థానిక పాలనను బలోపేతం చేస్తుంది. భాగస్వామ్యాన్ని పెంచుతుంది. అట్టడుగు స్థాయి ఆకాంక్షలను విక్షిత్ భారత్ఏ2047 అనే దార్శనికతతో సహాపడుతుందని కేంద్ర మంత్రి శ్రీ జువల్ ఓరం అన్నారు. ఆది సేవా కేంద్రాల స్థాపన, పాలనలో గ్రామస్తుల చురుకైన భాగస్వామ్యం ద్వారా, సేవల పంపిణీని పునర్నిర్వచిస్తున్నామని కేంద్ర గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయ్కే అన్నారు. ప్రత్యేక గ్రామ సభలు, ట్రాన్సెక్ట్ వాక్లు, %ఖీ+ణ%ల వంటి భాగస్వామ్య యంత్రాంగాలు %ూవీ% జన్ ధన్, కిసాన్ ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు ఎవరినీ వదిలిపెట్టకుండా ప్రతి ఇంటి గుమ్మానికి సమర్థవంతంగా చేరేలా చూస్తాయని కేంద్ర సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయ్కే తెలిపారు."గిరిజన గ్రామ విజన్ 2030 డిక్లరేషన్ జవాబుదారీతనం సమ్మిళిత పాలనలో ఒక చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తుంది. -ఆధారిత ఆది వాణి యాప్ వంటి సాంకేతికతను ఉపయోగించడం ద్వారా మరింత ప్రభుత్వ సేవలు విస్తృతమవుతాయిని గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభు నాయర్ పేర్కొన్నారు.


# ఉత్తరప్రదేశ్‌లో భారీ పేలుడు



లక్నో: ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఫరూఖాబాద్ జిల్లాలోని ఒక కోచింగ్ సెంటర్లో శనివారం అకస్మాత్తుగా జరిగిన పేలుడు తీవ్ర భయాందోళనలకు దారితీసింది. ఖాద్రీ గేట్ పోలీస్ స్టేషన్ ప్రాంతం సాతాన్పూర్ మండి రోడ్లోని ఒక భవనంలో ఈ సంఘటన జరిగింది. ఈ పేలుడు చాలా శక్తివంతంగా ఉండటంతో భవనం పైకప్పుతో సహా అనేక భాగాలు ఎగిరిపోయాయి. సమీపంలోని ఇళ్ల అద్దాల కిటికీలు పగిలిపోయాయి. ఈ ఘటనలో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారు చికిత్స పొందుతున్నారు. పేలుడుకు ఖచ్చితమైన కారణం తెలియలేదు. జిల్లా యంత్రాంగం, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి, దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలంలో భారీ పోలీసు బలగాలను మోహరించారు. బాంబు స్క్వాడ్, ఫోరెన్సిక్ బృందాలను కూడా దర్యాప్తు కోసం పిలిపించారు. పేలుడు గ్యాస్ సిలిండర్, షార్ట్ సర్క్యూట్ లేదా మరేదైనా పేలుడు పదార్థం వల్ల జరిగిందా అని అధికారులు నిర్ధారించడానికి ప్రయత్నిస్తున్నారు.

# ఉక్రెయిన్ రైలుపై రష్యా దాడి

**డ్రోన్ల తో బాంబుల వర్షం - పలువురు ప్రయాణీకుల మృతి**



మాస్కో : ఉక్రెయిన్-రష్యా యుద్ధం మరింత ముదురుతోంది. తాజాగా ఉక్రెయిన్ లోని ఉత్తర సుమీ ప్రాంతంలో ఓ రైల్వే స్టేషన్ను లక్ష్యంగా చేసుకుని రష్యా దళాలు డ్రోన్లతో దాడులు చేశాయి. అదే సమయంలో కీవ్కు వెళ్తోన్న ఓ ప్రయాణికుల రైలుపై బాంబులు పడ్డాయి. దాడి కారణంగా రైల్లోని కొన్ని బోగీలు మంటల్లో కాలిపోయాయి. ప్రమాద తీవ్రత, ప్రాణ నష్టంపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 30 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. మంటలు ఎగిసిపడుతోన్న బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికుల కోసం రెస్క్యూ సిబ్బంది గాలిస్తున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ రష్యాపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**ట్రంప్ సూచన బేఖాతరు..గాజాపై మళ్లీ ఇజ్రాయెల్ దాడులు :** "సుమీ ప్రాంతంలోని రైల్వే స్టేషన్పై రష్యా డ్రోన్ దాడులు జరిపింది. ఇందులో అనేక మంది గాయపడ్డారు. సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకుని రష్యా దాడులు చేస్తోందని ఆ దేశ ప్రజలకు బహుశా తెలియకపోవచ్చు. కానీ, ఈ ఉన్మాద ప్రవర్తన పట్ల ప్రపంచం నిర్లక్ష్య ధోరణి వహించకూడదు. ప్రతి రోజూ రష్యా ఎంతో మంది ప్రాణాలు తీస్తోంది. యుద్ధం పరిష్కారం కోసం ఐరోపా, అమెరికా నుంచి ఎన్నో ప్రకటనలు వింటున్నాం. కానీ, మాకు మాటల సాయం సరిపోదు. బలమైన చర్యలు అవసరం" అని జెలెన్స్కీ రాసుకొచ్చారు.

# నవంబరు 23న భారత్‌కు నీరవ్ మోదీ?

## అప్పగింతకు లైన్ క్లియర్!



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేసి భారత్ నుంచి పరారైన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీపై కీలక అప్డేట్ వచ్చింది. ప్రస్తుతం బ్రిటన్లో దాక్కున్న అతడిని నవంబరు 23న భారత్కు తీసుకొచ్చే అవకాశం ఉందంటూ జాతీయ మీడియాలో కథనాలు ప్రచురితం అయ్యాయి. ఇదే జరిగితే, సుదీర్ఘ కాలంగా బ్రిటన్లో భారత దర్యాప్తు సంస్థలు చేస్తున్న న్యాయపోరాటం ఫలించినట్టు అవుతుంది. నీరవ్ మోదీని ఆర్థిక మోసం, మనీ లాండరింగ్ తప్ప మరే ఇతర అభియోగాల గురించి విచారించేది లేదంటూ అధికారిక సార్వభౌమ పూచీకత్తుతో ఓ లేఖను ఇటీవలే బ్రిటీష్ సర్కారుకు, భారత ప్రభుత్వం అందించింది. సీబీఐ, ఈడీ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్, కస్టమ్స్ అండ్ ఇన్కమ్ ట్యాక్స్ విభాగం సంయుక్తంగా ఈ పూచీకత్తు లేఖను బ్రిటన్ ప్రభుత్వ ఉన్నతాధికారులకు సమర్పించాయి. తాము మినహా మరే ఇతర దర్యాప్తు సంస్థలకు నీరవ్ను అప్పగించేది లేదని ఈ లేఖ ద్వారా హామీ ఇచ్చాయి. నీరవ్ మోదీని భారత్కు తీసుకురాగానే ముంబైలోని ఆర్థర్ రోడ్ జైలుకు తరలిస్తారని సమాచారం. ఈ జైలులో సాధారణ ఖైదీల సెల్లకు దూరంగా హైప్రొఫైల్ ఖైదీల కోసం విశాలమైన ప్రత్యేక సెల్లు ఉన్నాయి. వీటిలోనే ఒకదానిలో (బ్యారక్ నంబర్ 12లో) నీరవ్ మోదీని ఉంచుతారని అంటున్నారు. బ్రిటన్ అధికారులు, కోర్టుల సూచనల మేరకు ఈ సెల్లో నీరవ్కు పలు ప్రత్యేక సౌకర్యాలు కల్పించే ఛాన్స్ ఉంది.

**దిగువ కోర్టుల నుంచి హైకోర్టు దాకా అన్నింటిదీ ఒకేమాట**

పంజాబ్ నేషనల్ బ్యాంక్కు రూ.6,498 కోట్ల కుచ్చుటోపీ పెట్టాడనే అభియోగాలను వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ ఎదుర్కొంటున్నారు. ఈ మోసానికి పాల్పడిన అనంతరం నీరవ్ మోదీ నేరుగా బ్రిటన్కు పారిపోయాడు. దీంతో 2018లో అతడిని భారత సర్కారు ఆర్థిక మోసం చేసి పారిపోయిన వ్యక్తిగా ప్రకటించింది. నీరవ్కు చెందిన దాదాపు రూ.2,598 కోట్లు విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. వీటిలో రూ.981 కోట్లను బాధిత బ్యాంకులకు అందజేశారు. యూకేలో అతడికి ఉన్న రూ.130 కోట్లు విలువైన ఆస్తులను భారత్కు బదిలీ చేయాలనే దానిపై భారత దర్యాప్తు సంస్థలు ఫోకస్ పెట్టాయి. అతడి మోసాల చిట్టాను బ్రిటన్ సర్కారుకు భారత దర్యాప్తు సంస్థలు అందజేశాయి. ఈనేపథ్యంలో బ్రిటన్లో 2019 సంవత్సరం మార్చి నెలలో వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీని అక్కడి దర్యాప్తు సంస్థలు అరెస్టు చేశాయి. ఆయా కేసుల విచారణ కోసం అతడిని భారత్కు అప్పగించాలని బ్రిటన్ కోర్టులను భారత దర్యాప్తు సంస్థలు ఆశ్రయించాయి. బ్రిటన్లోని దిగువ కోర్టుల నుంచి హైకోర్టు దాకా అన్నీ నీరవ్ను భారత్కు అప్పగించాలని ఆదేశించాయి. దీంతో చివరకు ఈ అంశం బ్రిటన్ సర్కారు వద్దకు చేరింది.


**భయమేస్తోంది అంటూ నీరవ్‌మోదీ పిటిషన్‌**

ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం సెప్టెంబరు 19న కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత దర్యాప్తు సంస్థలు విచారణ నిమిత్తం తనను తీసుకెళ్లి వేధిస్తాయని భయమేస్తోంది అంటూ లండన్లోని వెస్ట్ మినిస్టర్ కోర్టులో నీరవ్ మోదీ పిటిషన్ వేశాడు. తనను భారత్కు అప్పగించొద్దని వేడుకున్నాడు. ఈ పిటిషన్ను కోర్టు విచారణకు స్వీకరించింది. అయితే నీరవ్ మోదీకి ఎలాంటి హాని జరగదని, కేవలం ఆర్థిక మోసం, మనీ లాండరింగ్ గురించే అతడిని ప్రశ్నిస్తామని భారత దర్యాప్తు సంస్థలు బ్రిటన్ సర్కారుకు ఇటీవలే హామీ ఇచ్చాయి.

నీరవ్ విచారణకు వేదికగా నిలువనున్న ముంబైలోని ఆర్థర్ రోడ్ జైలు బ్యారక్ నంబర్ 12 వీడియోలను కూడా 2019, 2020 సంవత్సరాల్లోనే బ్రిటన్ కోర్టులకు భారత దర్యాప్తు సంస్థలు అందించాయి. ఐరోపా ప్రమాణాల ప్రకారం వాటిలో ఏర్పాటుచేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లను అక్కడి కోర్టులు కొనియాడాయి. తాజాగా న్యాయ విచారణ సందర్భంగానూ ఈ వీడియోలను వెస్ట్ మినిస్టర్ కోర్టుకు అందించినట్లు తెలిసింది. ఈ సానుకూల అంశాల ప్రాతిపదికన నీరవ్ను భారత్కు అప్పగించేందుకు వెస్ట్ మినిస్టర్ కోర్టు పచ్చజెండా ఊపుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ కోర్టులో నీరవ్ దాఖలు చేసిన పిటిషన్ నవంబరు 23న విచారణకు వస్తుందని భారత దర్యాప్తు సంస్థల అధికార వర్గాలు తెలిపాయి. ఆ పిటిషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశాలే ఎక్కువ ఉన్నాయని పేర్కొన్నాయి.

# పిఓకెను ఇండియాలో కలిపేస్తాం

**కేంద్ర మంత్రి జైశంకర్ సంచలన ప్రకటన**



న్యూఢిల్లీ : పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాన్ని భారతదేశంలో కలపాలనే డిమాండ్ ఇప్పటిది కాదు. వాస్తవానికి అక్కడి ప్రజలు మనదేశంలో కలవాలని ఎప్పటినుంచో కోరుకుంటున్నారు. ఉద్యమాలు కూడా చేస్తున్నారు. ఆ ఉద్యమాలను పాకిస్తాన్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోంది. దీంతో అక్కడి ప్రజలు రకరకాల మార్గాలలో తిరుగుబాటులను ప్రదర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో చాంపియన్స్ ట్రోఫీ జరిగినప్పుడు.. ట్రోఫీని పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో ప్రదర్శించాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్ణయించింది. ఈ విషయం తెలుసుకున్న భారత క్రికెట్ నియంత్రణ మండలి.. పాకిస్తాన్ ప్రయత్నాన్ని నిలువరించగలిగింది. వాస్తవానికి పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో విలువైన ఖనిజ వనరులు ఉన్నాయి. వాటిని సరైన స్థాయిలో వినియోగించుకోలేక పాకిస్థాన్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు తన నిర్లక్ష్యాన్ని చాటుకుంటూనే వస్తోంది. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో ఇంతవరకు పాకిస్తాన్ ప్రభుత్వం ఎటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. ఇప్పటికీ ఆ ప్రాంత ప్రజలకు సరైన రోడ్డు సౌకర్యం లేదు. తాగునీటి సౌకర్యం కూడా అంతగా లేదు.. హిమాలయ పర్వతాలకు దగ్గరగా ఉంటారు కాబట్టి అక్కడి లోయల్లో ప్రవహించే నీటిని అక్కడి ప్రజలు వివిధ అవసరాల కోసం ఉపయోగించుకుంటారు. ఇక్కడ సహజమైన ప్రకృతి ఉండడంతో పర్యాటకంగా బాగుంటుంది. కానీ ఆ ప్రాంతాలను పర్యటకంగా అభివృద్ధి చేయడంలో పాకిస్తాన్ విఫలం అవుతూనే ఉంది. ఇక ఇటీవల కాలంలో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో ఆందోళనలు తారస్థాయికి చేరుకున్నాయి. అయితే వాటిని బయట ప్రపంచానికి తెలియకుండా పాకిస్తాన్ ప్రభుత్వం తొక్కి పెడుతోంది.


# నక్సల్స్‌తో చర్చల్లేవ్.. లొంగిపోండి

- అమిత్ షా హెచ్చరిక
- 2026 మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు

జగదల్పూర్: నక్సల్స్తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్షా మరోసారి స్పష్టం చేశారు. లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్గఢ్ లోని జగదల్పూర్లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు. బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు.'కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్గఢ్లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. స్వదేశీకి పట్టం కడితే : దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, .'కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్గఢ్లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా




కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్షా ప్రశంసించారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.



"ప్రతి కష్టం మధ్యలో అవకాశం ఉంటుంది." - ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"విజయం అంతిమం కాదు, వైఫల్యం ప్రాణాంతకం కాదు: కొనసాగించాలనే ధైర్యం ముఖ్యం." - విన్స్టన్ చర్చిల్



"మనం భయపడాల్సిన ఏకైక విషయం భయమే." - ఫ్రాంక్లిన్ డి. రూజ్వెల్ట్

ఇండ్ల మధ్య ఫైర్ స్టేషన్‌తో

# టీచర్స్ కాలనీ ప్రజల ఇబ్బందులు

● అగ్ని ప్రమాదం జరిగితే ఇరుకు రోడ్ల మధ్య ఫైర్ ఫైటర్స్ పరుగుతీసేదెలా?

● కంటోన్ మెంట్ ఫైర్ స్టేషన్ అధికారుల ఆంక్షలతో స్థానికుల జీవితాలు అగమ్యగోచరం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : "ప్రజలకు సమస్యలు వస్తే పాలకులకు చెప్పుకుంటే పరిష్కరిస్తారు. ప్రజలు తప్పు చేస్తే పాలకులే వాటిని సరిచేస్తారు. మరి సమస్యలను పరిష్కరించే పాలకులే తప్పు చేసి ప్రజలకు సమస్యలను సృష్టిస్తే.. ఆ ప్రజలు ఎవరికి చెప్పాలి ? ఆ సమస్యలు పరిష్కారమయ్యేది ఎలా? ప్రజా ప్రయోజనాల కోసం ఓ కాలనీకి చెందిన స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగిస్తే ఆ స్థలాన్ని ఉపయోగించుకుని ఆ కాలనీ ప్రజలకే సమస్యలు ఎదురవుతున్నాయి. గత రెండేళ్లుగా ఈ పరిస్థితిని సికింద్రాబాద్ తిరుమలగిరిలోని టీచర్స్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య ఇదీ. వివరాల్లోకి వెళితే..ఇండ్ల మధ్యలో కంటోన్ మెంట్ ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం వల్ల ఫైర్ స్టేషన్ అధికారులు విధిస్తున్న ఆంక్షలతో కాలనీవాసులకు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విస్తృత ప్రజా ప్రయోజనం దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం దురదృష్టవశాత్తు కాలనీవాసులకు శాపంగా మారింది. ఈ ప్రాంతంలో 2024లో ఏర్పాటు చేసిన కంటోన్ మెంట్ ఫైర్ స్టేషన్ అత్యవసర కార్యకలాపాలకు సరైన రోడ్డు సౌకర్యం లేదు. నివాస భవనాల మధ్య నడిచే 20 అడుగుల వెడల్పు గల రోడ్డు. ఈ ఇరుకైన మార్గం ఎప్పుడు ఏ సమయంలోనైనా భారీ అత్యవసర వాహనాలను పార్క్ చేస్తున్నారు. ఫలితంగా ఈ ప్రాంతం సురక్షిత రహిత పరిస్థితిని సృష్టిస్తున్నది. ఒకప్పుడు నిశ్శబ్దంగా, నివాసయోగ్యంగా ఉన్న ప్రాంతం ప్రస్తుతం నిరంతర ఒత్తిడి, సమస్యాత్మక ప్రాంతంగా మారింది.టీచర్స్ కాలనీ, పరిసర ప్రాంతాల బస్తీల నివాసితులు తెలిపిన వివరాల ప్రకారం విద్య, వైద్య, తదితర సామాజిక ప్రజా అవసరాల కోసం టీచర్స్ కాలనీకి చెందిన సొంత స్థలాన్ని ప్రభుత్వానికి ఇచ్చింది. కాలనీ ఇచ్చిన స్థలాన్ని కాలనీ ప్రజలు ఆశించిన అవసరాల కోసం కాకుండా అక్కడ 'కంటోన్ ఫైర్ స్టేషన్'ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాలనీకి అందుబాటులో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం మంచిదే కానీ, కాలనీ ప్రధాన రహదారిపై కాకుండా ఇండ్ల మధ్య ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసి రాత్రి పగలు అని తేడా లేకుండా స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఒక బహుళ అంతస్థుల భవన నిర్మాణానికి అనుమతి కోసం వాణిజ్య భవనానికి చుట్టుపక్కల కనీసం 40 ఫీట్ల రోడ్లు, నివాస భవనానికి కనీసం 30 ఫీట్ల రోడ్లు ఉంటేనే అగ్ని మాపక శాఖ ఆ భవన నిర్మాణానికి అనుమతి ఇస్తుంది. ఇంతటి కఠిన నిబంధనలు ఉండగా, ఆ అగ్నిమాపక శాఖ ఫైర్ స్టేషన్ ఏర్పాటు, అందులోని ఫైర్ ఫైటర్ వాహనాల రాకపోకలు సాగించడానికి ఇంకా పెద్ద రోడ్లు అవసరమనేది అందరికీ తెలిసిందే. అయితే ఒక వైపు కేవలం 20 ఫీట్ల రోడ్డు మరో రెండు వైపులా 15 ఫీట్ల రోడ్లు మాత్రమే ఉన్న కాలనీ ఇండ్ల మధ్యలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసిన అగ్నిమాపక శాఖ అధికారుల పనితీరు చూసి స్థానికులు ఆశ్చర్యాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడే స్థానికులకు అసలు సమస్యలు మొదలయ్యాయి. ఫైర్ స్టేషన్ ఇరువైపులా ఉన్న రోడ్లు చిన్నవి కావడంతో కాలనీ వాసులు వారి ఇళ్ళ ముందు కార్లు పార్క్ చేసుకుంటే చలాన్లు వేస్తున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు నిలిపినా ఫైర్ స్టేషన్ సిబ్బంది అభ్యంతరం చెబుతున్నారు. కనీసం పిల్లలు కూడా ఆడుకోవద్దని బెదిరిస్తున్నారు. పైగా ప్రతి రోజు సాయంత్రం సిబ్బంది పరేడ్ నిర్వహించి మోగించే సైరన్లతో పెద్ద ఎత్తున సౌండ్ సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు కంటోన్ మెంట్ చుట్టు పక్కల ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా ఫైర్ స్టేషన్ లో నిలిపి ఉంచిన వాహనాలు సులభంగా, తొందరగా బయటకు వెళ్లే పరిస్థితి కూడా లేదు. ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసే స్థలం, నివాసాల గురించి కంటోన్మెంట్ బోర్డు సిఈఓ సహా ఉన్నత అధికారులకు తెలిసినప్పటికీ అక్కడ ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది కాలనీ ప్రజల భద్రత, మౌలిక సదుపాయాలలో ప్రణాళిక, ప్రజా సంప్రదింపులు, దీర్ఘకాలిక దృక్పథం గురించి తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తుతున్నదంటున్నారు. అత్యవసర పరిస్థితులకు స్పందించడానికి ఉద్దేశించిన ఫైర్ స్టేషన్ అలాంటి సమస్యలనే సృష్టించే విధంగా ఏర్పాటు చేయడం విచారకరం. కాలనీలో ఫైర్ స్టేషన్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను స్థానికులు స్థానిక కంటోన్ మెంట్ సిఈఓకు, జిల్లా కలెక్టర్ అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఇలా సంబంధిత అన్ని శాఖల అధికారులకు తెలియజేశారు. స్థానికులకు ఇబ్బందికరంగా, ఇన్ని సమస్యలకు కారణంగా మారిన ఇండ్ల మధ్య ఉన్న కంటోన్ మెంట్ ఫైర్ స్టేషన్ కాలనీలోనే ఖాళీగా ఉన్న విశాలమైన, ప్రధాన రోడ్డుకు దగ్గరగా ఉండే మరో ప్రాంతంలో ఏర్పాటు చేయాలని సూచించారు.

ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసింది ప్రభుత్వమే కాబట్టి ఏ ప్రభుత్వ అధికారికి సమస్య తెలియజేసినా చూస్తాం.. చేస్తాం అని చెప్పడం తప్ప పట్టించుకున్నదిలేదూ... పరిష్కరించిదీలేదూ. చివరకు ఈ ప్రాంతం కంటోన్ పరిధిలో ఉండడంతో కేంద్ర ప్రభుత్వ గ్రివెన్స్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా, నివాసాల మధ్య ఫైర్ స్టేషన్ ఏర్పాటు అనైతికమని, కాలనీ నుంచి ఫైర్ స్టేషన్ ను తరలించాలని కేంద్ర ప్రభుత్వం సూచించినా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం. ఫలితంగా ఫైర్ స్టేషన్ వల్ల తమకు ఎదురవుతున్న ఇబ్బందులు, పరిస్థితిని ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక కాలనీ ప్రజలు నిత్యం నరకయాతనను, మనోవేదనను అనుభవిస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత కంటోన్ మెంట్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఫైర్ స్టేషన్ తరలించే విషయాన్ని అత్యవసర ప్రాధాన్యతతో తిరిగి పరిశీలన చేయాలని స్థానికులు కోరుతున్నారు. అగ్నిమాపక కేంద్రం కోసం అందుబాటులో మరింత అనువైన పలు స్థలాలు కంటోన్ మెంట్ ప్రాంలో ఉన్నాయని, వాటిని గుర్తించి అక్కడ ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. తద్వారా స్థానిక నివాసితుల భద్రత విషయంలో రాజీ పడకుండా అగ్నిమాపక శాఖ తన విధులను మరింత సమర్థవంతంగా నిర్వర్తించడానికి వీలవుతుందని, ఇందుకు తమ వంతు సహకారాన్ని కూడా అందిస్తామని స్థానికులు అంటున్నారు.


**స్థానికుల ప్రాణాలతో ఫైర్ స్టేషన్ చెలగాటం**

కాలనీ నివాసి ఆది శేషు ఆవేదన "టీచర్స్ కాలనీలోని కంటోన్ మెంట్ ఫైర్ స్టేషన్ వాహనాల రాకపోకలతో జనసాంద్రత కలిగిన నివాస ప్రాంతంలో ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉన్నది. ఇంటి ముందు ఆడుతున్న పిల్లలను కూడా ఆడకూడదని అధికారులు నిత్యం బెదిరిస్తున్నారు. నాతో సహా టీచర్స్ కాలనీ, పరిసర బస్తీల నివాసితులు మా ఇళ్ల దగ్గర మా సొంత వాహనాలను పెట్టుకోలేకపోతున్నాం. మా ఇంటికి వచ్చే సందర్శకుల వాహనాలు నిలిపితే ఫైర్ స్టేషన్ అధికారుల నుండి నిరంతరం హెచ్చరికలు, బెదిరింపులను ఎదుర్కొంటున్నాం. ఫైర్ స్టేషన్ అధికారుల చర్యల వల్ల మేము మానసిక కుంగిపోతున్నాం. మా ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. ఫైర్ స్టేషన్ మా దైనందిన జీవితాన్ని దెబ్బతీయడమే కాకుండా ఫైర్ స్టేషన్ పని విధానాన్ని కూడా దెబ్బతీస్తుంది" అని కాలనీ నివాసి పి.ఆది శేషు చెప్పారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన పల్లవి

అభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లో సత్తా చాటిన ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన తాల్లూరి పల్లవిని చూసి ఖమ్మం జిల్లా మొత్తం గర్విస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. జిల్లాకు చెందిన బిడ్డ జాతీయ స్థాయిలో సత్తా చాటడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో జాతీయ స్థాయిలో టాపర్ గా నిలవడం మనందరికీ గర్వకారణం అని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పల్లవి శనివారం జాతీయ అవార్డును స్వీకరించడం సంతోకరమని అన్నారు.తాల్లూరి పల్లవిని ఆదర్శంగా చేసుకుని యువత ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, శాస్త్రపాంకేతిక రంగాల్లో తమ ప్రతిభను చాటాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తాల్లూరి పల్లవి తల్లిదండ్రులు తల్లూరి రవి, అజితలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు.

## అమెరికాలో మరణించిన ...డెంటల్ విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన హరీశ్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అమెరికాలో దుండగుల కాల్పుల్లో మరణించిన డెంటల్ విద్యార్థి చంద్రశేఖర్ పోలే కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు శనివారం నాడు పరామర్శించారు. ఎల్బీనగర్కు చెందిన దళిత విద్యార్థి చంద్రశేఖర్ పోలే బీడీఎస్ పూర్తిచేసి పై చదువుల కోసం అమెరికాలోని డల్లాస్ వెళ్లి చదువుకుంటున్న సమయంలో ఈరోజు తెల్లవారుజామున దుండగులు జరిపిన కాల్పుల్లో దుర్మరణం పాలవడం అత్యంత విషాదకరమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు గారు చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఉన్నత స్థాయిలో ఉంటాడనుకున్న కొడుకు ఇక లేడు అన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న అవేదన చూస్తే గుండె తరుక్కు పోతున్నది అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చంద్రశేఖర్ పార్థివదేహాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి తరలించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశారు.

## యువత మేలుకోవాలి స్థానిక సంస్థల్లో పోటీ చేయాలి

బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రాజ్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రతి ఒక్క యువత మేలుకోవాలని, స్థానిక సంస్థ ఎన్నికలలో అభ్యర్థులుగా పెద్ద ఎత్తున యువత పోటీ చేయాలి అని.బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రాజ్ కుమార్ పిలుపు ఇచ్చారు ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు ఫీజులు బకాయిలు చెల్లించలేక స్కాలర్షిప్లు ఇవ్వలేక ఒకటి కాదు రెండు కాదు 14 లక్షల మంది విద్యార్థుల యొక్క ఆర్తనాదాలు ప్రభుత్వానికి తెలియాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్ద ఎత్తున యువత పాల్గొని అధికార పార్టీ నాయకులకు సమాధానం చెప్పేలాగా మొదటి వరుసలో అభ్యర్థులుగా యువత పోటీ చేయాలని టి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు.

## వచ్చే వారంలో హౌసింగ్ బోర్డు భూముల విక్రయాలు

● ఇందుకోసం చింతల్‌లో బహిరంగ వేలం ● రావిర్యాల,కేపీహెచ్‌బి లోని భూములకు ఇ-వేలం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో రేపు 6 వ తేదీ సోమవారం నుంచి జిహెచ్ ఎంసి పరిధితో సహా పలు పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఖాళీ ప్లాట్ల విక్రయాలు జరగనున్నాయి. సోమవారం నాడు నగరంలోని చింతల్, నిజాంపేట బాచుపల్లి ప్రాంతంలో ఉన్న 22 రెసిడెన్షియల్ ప్లాట్లు భూమలు, ఫ్లాట్లను లను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ను గత నెల 15 తేదీన ప్రభుత్వం జారీ చేసింది. చింతల్ ప్రాంతంలో 18 ఎంఐజి, హెచ్ ఐజి ప్లాట్లు , నిజాం పేట బాచుపల్లిలో 4 ఫ్లాట్లు ను బహిరంగ వేలం వేయనున్నారు. ఇటీవల కెపిహెచ్ బి కాలనీ ప్రాంతంలో హౌసింగ్ బోర్డు పలు దఫాలుగా నిర్వహించిన భూముల విక్రయాల్లో ఎకరా భూమి సుమారు 70 కోట్లకు ఇ-వేలం ద్వారా విక్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కెపిహెచ్ బి కాలనీలో నాలుగు కమర్షియల్ ప్లాట్లను అక్టోబర్ 7, 8 వ తేదీల్లో ఇ-వేలం ప్రక్రియ ద్వారా విక్రయించనున్నారు. ఫేజ్ 1 మరియు 2 పరిధిలో ఉన్న 6549 చదరపు గజాలతో పాటు, 2420 చ.గజాలు, 2397 చ. గజాలు, 726చ. గజాల విస్తీర్ణంలోని ప్లాట్ లకు మంగళవారం నాడు ఇ-వేలం నిర్వహిస్తున్నారు. అలాగే నాంపల్లి ప్రాంతంలోని 1148 చదరపు గజాల కమర్షియల్ ప్లాట్ ను కూడా 8 వ తేదీన ఇ-వేలం ద్వారానే విక్రయిస్తున్నట్లుగా తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వీటితో పాటు అక్టోబరు 9, 10 వ తేదీల్లో చింతల్ లోని 10,890 చదరపు గజాల కమర్షియల్ భూమి, మహేశ్వరం మండలంలోని రావిర్యాల ప్రాంతంలోని 13,503 చ.గ.లు, 5,953.20 చ.గ.లు, 3,630 చ.గజాల విస్తీర్ణంలోని భూములను కూడా ఇ-వేలం ద్వారా విక్రయించనున్నారు. ఇవే కాకుండా వచ్చే పది రోజుల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని హౌసింగ్ బోర్డు ప్లాట్ల విక్రయానికి కూడా నోటిఫికేషన్ ఇచ్చారు. వీటిలో సంగారెడ్డి - సదాశివపేట లోని ప్లాట్లు, జోగులాంబ గద్వాల,నిజామాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన భూములు ఉన్నాయి. ఇందుకు సంబంధించి కొద్దిరోజుల క్రితమే వివిధ రకాల నోటిఫికేషన్లను హౌసింగ్ బోర్డు అధికారులు విడుదల చేశారు.

# మూసీ నదికి మళ్లీ వరదలు ..?

● పరివాహక ప్రజలకు అలర్ట్.. ● ముందే అప్రమత్తమైన అధికారులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి.. హైదరాబాద్ సహా దాదాపు అన్ని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది.. దాదాపు అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అయితే.. వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడంతో హైదరాబాద్ అధికారులు, జలమండలి అధికారులు అలర్ట్ అయ్యారు. ఉస్మాన్సాగర్ 4 గేట్లు, హిమాయత్సాగర్ 1 గేట్ ద్వారా ముందస్తుగా నీటిని విడుదల చేశారు. ఇటీవల హైదరాబాద్ మూసీ పరివాహక ప్రాంతాల్లో భారీగా వరదలు రావడంతో .. ముందస్తు జాగ్రత్తగా జంట జలాశయాలకు చేరుతున్న నీటిని జలమండలి బయటకు వదిలారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి జంట జలాశయాలను అధికారులతో కలిసి సందర్శించారు.జంట జలాశయాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడంతో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.. రెవెన్యూ, సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ఉస్మాన్సాగర్(గండిపేట):** ఉస్మాన్సాగర్(గండిపేట) రిజర్వాయర్కు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరుతుండటంతో గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. 4 గేట్లను 2 ఫీట్ల మేర ఎత్తి 920 క్యూసెక్కులు నీటిని మూసిలోకి వదులుతున్నారు. ప్రస్తుతం ఉస్మాన్సాగర్కు 100 క్యూసెక్కుల ఇన్ఫ్లో కొనసాగుతోంది.

**హిమాయత్సాగర్:** హిమాయత్సాగర్ జలాశయానికి భారీగా వరదనీరు చేరుతోంది. ఇప్పటికే రిజర్వాయర్ పూర్తిస్థాయి సామర్థ్యానికి చేరువలో నీరు ఉండటంతో 1 గేట్ ను 3 ఫీట్ల మేర ఎత్తి 1017 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం హిమాయత్సాగర్కు 400 క్యూసెక్కుల ఇన్ఫ్లో కొనసాగుతోంది.ఆరెంజ్ అలర్ట్ %-% వాతావరణ సూచనలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్త చర్యగా, హిమాయత్ సాగర్ నుండి నీటి విడుదలను దశలవారీగా 2000 క్యూసెక్కులకు, ఉస్మాన్ సాగర్ నుండి 3000 క్యూసెక్కులకు పెంచబడుతుందని అధికారులు ప్రకటనలో తెలిపారు. రెండు రిజర్వాయర్ల నుండి కలిపి మొత్తం విడుదల మధ్యాహ్నం 3:00 గంటల నుండి 5000 క్యూసెక్కులను దిగువనకు వదిలినట్లు అధికారులు తెలిపారు.

దుర్గా మాత పూజలో

## క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ కోఠిలోని విక్టరీ ప్లే గ్రౌండ్ లో దుర్గమాత పూజ కార్యక్రమంలో క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శనివారం నాడు పాల్గొన్నారు. అక్కడ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల భారీ దుర్గ మాత విగ్రహం ను మంత్రి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, గంగపుత్ర సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు,ఇతరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక....

# బీఆర్ఎస్‌కు జీవన్మరణ సమస్యేనా ?

బీజేపీ సైతం జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం అంతర్గత విభేదాలలతో అల్లాడుతోందా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయాల ట్రెండ్ ను బయట పెట్టబోతున్నాయా.? అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఈ ఎన్నిక ఇటు అధికార కాంగ్రెస్ కు 'శీల' పరీక్ష కాగా అటు ప్రతిపక్ష బీఆర్ఎస్ కు 'బల'పరీక్ష వంటిది. అలాగే బీజేపీ కి బిఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ వేటుతో బయటకొచ్చిన కవిత కు ఈ ఎన్నిక అగ్ని పరీక్ష వంటిది. ఇప్పటికే బిఆర్ఎస్ మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత ను తన పార్టీ అభ్యర్థిగా ప్రకటించగా ఇక కాంగ్రెస్ ఎప్పటి మాదిరిగానే అధిష్టాన ఆమోద ముద్ర కోసం నిరీక్షిస్తుంది. అలాగే బీజేపీ సైతం ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి కోసం అంతర్గత విభేదాలతో అల్లాడుతోంది. ఇక కవిత ఈ ఎన్నిక ఫలితాల ఆధారంగా తన భవిష్యత్ రాజకీయ ప్రయాణాన్ని ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఈ ఉపఎన్నికలు ముఖ్యంగా కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల అభిప్రాయాన్ని వెల్లడించడంతో పాటు బిఆర్ఎస్ భవిష్యత్ ని కేసీఆర్ బలాన్ని నిర్దేశిస్తుంది. బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ మరణం తో ఏర్పడిన ఉప ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికలలో గెలుపు బిఆర్ఎస్ కు ప్రాణం పోస్తుంది, లేదంటే బిఆర్ఎస్ ప్రాణం తీస్తుంది. కావున బిఆర్ఎస్ కు ఈ ఉపఎన్నిక జీవన్మరణ సమస్యగా మారబోతుంది. సార్వత్రిక ఎన్నికలలో ఓటమి తరువాత బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇంతవరకు ప్రజా క్షేతరంలోకి అడుగు పెట్టలేదు. బిఆర్ఎస్ చుట్టూ ఎన్ని వివాదాలు చుట్టి ముట్టినా చివరికి కన్న కూతురే బిఆర్ఎస్ ఉంటే ఎంత పోతే ఎంత.? అంటూ పార్టీ ఉనికినే ఇబ్బంది పడే స్థాయికి వెళ్లినా కేసీఆర్ మాత్రం తన గళం విప్పలేదు, పార్టీ శ్రేణులకు భరోసా ఇవ్వలేదు. నాటి నుంచి నేటి వరకు పార్టీ బాధ్యతలు భుజాన వేసుకుని పార్టీని తన నాయకేతవరంలో నడిపిస్తున్న కేటీఆర్ ఇప్పటి వరకు కవిత వివాదం పై ప్రత్యక్షంగా స్పందించలేదు.

అయితే ఈ ఉపఎన్నికలో పార్టీని ఓటమి నుంచి తప్పించి అటు అధికార పార్టీకి బిఆర్ఎస్ బలం తెలపాలి, అలాగే కవిత చర్యలు తప్పటడుగులే అని రుజువు చెయ్యాలి. పోటీలో ఉన్నది మాగంటి సునీత అయినా ఆ గెలుపు కేసీఆర్ ది అవుతుంది లేదా బిఆర్ఎస్ కు వస్తుంది. అలాగే పార్టీ ఓడిపోయినా అది కేసీఆర్ ఓటమే అవుతుంది బిఆర్ఎస్ పతనం కిందకే వస్తుంది. కాబట్టి ఈ ఉపఎన్నికలు బిఆర్ఎస్ కు జీవన్మరన సమస్యగానే భావించాల్సి ఉంటుంది.

న్యూ బోయిన్ పల్లి

## దుర్గామాత పూజలో కల్వకుంట్ల కవిత




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సికింద్రాబాద్ న్యూ బోయిన్ పల్లి దుర్గామాత నిమజ్జనోత్సవ శోభాయాత్రలో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శనివారం నాడు పాల్గొని అమ్మవారికి హారతి ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు ఆర్. టింకుగౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల కవిత పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు పూజలు అందుకున్న దుర్గామాత అమ్మవారి శోభాయాత్ర శనివారం వైభవంగా నిర్వహించడం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కాగా అమ్మవారి వాహనానికి గడపగడపకు మహిళలు నీళ్లు పోస్తూ కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. యువకులు డ్యాన్స్ లు, పలు నృత్యాలతో అమ్మవారికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ టింకు గౌడ్ నేతృత్వంలో స్థానిక మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీజీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు షాక్

● సిటీ బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటన ● హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీల పెంపు అమలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దసరా పండుగ తరువాత ఆర్టీసీ నగరవాసులకు షాకిచ్చింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో తిరిగే ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఈ పెంపు ఉంటుంది. పెరిగిన ఆర్టీసీ ఛార్జీలు ఈ నెల 6 (సోమవారం) నుంచి అమల్లోకి రానున్నాయి.సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్ప్రెస్ బస్సుల్లో మొదటి మూడు స్టేజీల వరకు రూ.5 పెంపు ఉంటుది. 4వ స్టేజి నుంచి రూ.10 అదనపు ఛార్జీ వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ తెలిపింది. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5 పెంచగా, రెండో స్టేజీ తర్వాత అదనంగా రూ.10 ఛార్జీ వసూలు చేయనుంది. ఆర్టీసీ కొత్త ఎండీ నాగిరెడ్డి 4 రోజుల క్రితమే బాధ్యతలు స్వీకరించారు. అకస్మాత్తుగా ఈ నిర్ణయం వెలువడింది.జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆర్టీసీ అంచనా : విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగరంలో పూర్తిస్థాయిలో ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ఆర్టీసీ పక్కా ప్రణాళికలతో ముందుకెళుతుంది.అందులో భాగంగా ప్రణాళికలు రూపొందించింది.ముఖ్యంగా గ్రేటర్లో 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొస్తే వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గడంతో పాటు ప్రజా రవాణా వినియోగం పెరుగుతుందని ఆర్టీసీ భావిస్తోంది..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చుకునేందుకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే చర్యలు చేపట్టింది. రాబోయే రెండేళ్లలో దశల వారీగా ఎలక్ట్రిక్ బస్సులను వాడకంలోకి తెచ్చేలా ప్రణాళిక రూపొందించింది. ఎలక్ట్రిక్ బస్సులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకుంటోంది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ లో 25 డిపోలున్నాయి. అందులో 6 డిపోల పరిధిలో 265 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. ఈ ఏడాదిలో మరో 275 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయని ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. ఒక్కో డిపోలో రూ.8 కోట్ల వ్యయంతో పూర్తిస్థాయిలో చార్జింగ్ కోసం హెచ్.టీ కనెక్షన్లను టీజీఎస్పీడీసీఎల్, ట్రాన్ కో ద్వారా ఏర్పాటు చేసింది.హైదరాబాద్ భవిష్యత్ బాగు కోసం వాడకంలోకి తీసుకువస్తున్న ఎలక్ట్రిక్ బస్సులను ప్రజలు ఆదరించాలని, నగర ప్రజా రవాణా ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చబోతున్న ఈ గ్రీన్ జర్నీలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలని సంస్థ కోరుతోంది. ఈ పర్యావరణహిత కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తోంది.



# తెలంగాణలో స్థానిక సమరం

## బిసీలకు 43శాతం రిజర్వేషన్ అమలు

## ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామా పంచాయితీ కి సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించింది రాష్ట్ర ఎన్నికల సంఘం. మొత్తం ఐదు దశలలో ఈ ఎన్నికలు నిర్వహించబోతున్నట్టు ప్రకటించారు రాష్ట్ర ఎన్నికల కమిషన్ రాణికుముదిని. అయితే తొలి రెండు దశలలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయని, ఇక మిగిలిన మూడు విడుతలలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తామంటూ ప్రకటించారు ఎస్ఈసీ. తెలంగాణలో మోగిన ఈ ఎన్నికల నగారా తో తెలంగాణలో రాజకీయం రంగు మార్చుకోబోతుందా.? అనే చర్చ ఊపందుకుంది.**

అధికార కాంగ్రెస్ ను దాటుకుని, బిఆర్ఎస్ లో కవిత రేపిన కల్లోలాన్ని తట్టుకుని, కాళేశ్వరం %-% ఈ ఫార్ములా కేసులను మరిపించి గులాబీ కారు తెలంగాణ రాజకీయాలలో తిరిగి తన వేగాన్ని పెంచుకుంటుందా.? ఇక రాష్ట్ర అధ్యక్ష మార్పులతో టి. బీజేపీలో రేగిన అంతర్గత కల్లోలాన్ని బీజేపీ సరిదిద్దుకుని అటు అధికార కాంగ్రెస్ కు ధీటుగా ఇటు ప్రతిపక్ష బిఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా తెలంగాణలో కాషాయ కమలం వికసిస్తుందా.? స్థానిక ఎన్నికలలో బీజేపీ తన సత్తా చాటి తెలంగాణ రాజకీయ నెంబర్ గేమ్ లో అడుగు ముందుకేస్తుందా.? అలాగే రేవంత్ సర్కార్ సైతం రైతుల యూరియా సమస్యను దాటుకుని, భారీ వర్షాలు తెచ్చిన బురదను కడుక్కుని, హైడ్రా కూల్చివేతలను తట్టుకుని స్థానిక ఎన్నికలలో గెలుపు గుర్రంగా నిలబడగలుగుతుందా.? పదేళ్ల తరువాత కాంగ్రెస్ చేతికొచ్చిన అధికారాన్ని హస్తం చేజార్చుకోకుండా కాపాడుకోగలుతుందా.? ఇలా అనేక ప్రశ్నలు ఈ మూడు పార్టీలను వెంటాడుతున్నాయి. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ %-% బిఆర్ఎస్ %-% బీజేపీ ల మధ్య జరగబోయే ఈ ట్రై యాంగిల్ రాజకీయ యుద్ధం తెలంగాణ రాజకీయ ముఖ్య చిత్రాన్ని ఏ దిశగా ముందుకు తీసుకెళ్ళనుందో మరికొన్ని రోజులలో తేలనుంది. అలాగే ఇటు జాగృతితో కవిత అటు టీఆర్పీ తో తీన్మార్ మల్లన్న రాజకీయంగా తమ తొలి అడుగు వేయనున్నారా అన్న దాని మీద కూడా ఒక స్పష్టత రానుంది.

**జీవో జారీలో పక్కా వ్యూహం :**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రత్యేక ఉత్తర్వును విడుదల చేయాలని ప్రభుత్వం కసరత్తు కొనసాగిస్తోంది. ఈ జీవో విడుదలైన వెంటనే, ఎన్నికల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామంటూ ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయనుంది. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం ఆగమేఘాలపై ఎన్నికల షెడ్యూల్‌ను జారీ చేసే అవకాశాలు ఉన్నాయని, ఆ మరుసటి రోజే నోటిఫికేషన్ కూడా వెలువడవచ్చునని తెలుస్తోంది.
ఈ జీవో జారీలో ఒక కీలకమైన ప్రక్రియ ఇమిడి ఉంది. ముందుగా, విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సంక్షేమశాఖ లేదా ప్రణాళిక శాఖ ఒక జీవోను జారీ చేసే అవకాశం ఉందని సమాచారం. ఆ తర్వాతే, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించిన జీవోను ఇవ్వాల్సి ఉంటుందని తెలుస్తోంది. అయితే, ఈ రెండు జీవోలు కూడా వెంటవెంటనే వెలువడే అవకాశాలను కొట్టిపారేయలేమని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన ఈ ఉత్తర్వులను 2018 పంచాయతీరాజ్ చట్టంలో చేసిన సవరణలకు అనుగుణంగా ప్రభుత్వం విడుదల చేయనుంది.

**కోర్టు గడువు – ప్రభుత్వం పరుగు :** స్థానిక సంస్థల ఎన్నికలను ఈ నెలాఖరుకల్లా (సెప్టెంబర్ 30లోగా) నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం అత్యంత వేగంగా రిజర్వేషన్ల జీవోను విడుదల చేసేందుకు కసరత్తు చేస్తోంది. అయితే, న్యాయస్థానంలో బీసీలకు 42 శాతం జీవో నిలబడకపోయినా, లేదా ఇతర ఆటంకాలు ఏవైనా ఎదురైనా ఎన్నికలు ఆగే అవకాశం ఉందని కొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు, ఎన్నికల నిర్వహణకు జరుగుతున్న కసరత్తు, రిజర్వేషన్ల అంశాన్ని హైకోర్టుకు తెలియజేసి, ఎన్నికల నిర్వహణకు మరింత గడువు అంటే నవంబర్ ఆఖరులోగా నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి కోరే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల ప్రజలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కేంతవరకు అందరూ కలిసి కాపలా కాద్దామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఇప్పటికే సభలో ప్రకటించారు.


**తొలుత ఏ ఎన్నికలు?**
స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని వ్యవహారాలు పూర్తి కావడంతో, మొదట ఏ ఎన్నికలు నిర్వహిస్తారు అనే చర్చ తెరపైకి వచ్చింది. అధికార వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని, ఆ తరువాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారని పేర్కొంటున్నారు.
మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, సర్పంచ్ ఎన్నికలు రెండు దశల్లో ఉండొచ్చనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కూడా, తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించి, ఆ తర్వాత రెండో దశలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించిన ఆనవాయితీని ఇక్కడ అధికార వర్గాలు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా అదే ఆనవాయితీని కొనసాగించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యేక జీవో విడుదలైన అనంతరం, ఏ ఎన్నికలు మొదట నిర్వహిస్తారనే దానిపై ప్రభుత్వం నుంచి మరింత స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో పెరిగిన 'లోకల్ జోష్'**
ప్రభుత్వం స్థానిక ఎన్నికల సమరానికి రంగం సిద్ధం చేస్తుండడంతో, క్షేత్రస్థాయిలో ఎన్నికల జోష్ మొదలైంది. ఎన్నికల్లో పోటీ చేయాలని ఆసక్తిగా ఉన్న ఆశావహులు ఇప్పుడు రిజర్వేషన్ల ఖరారు అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తమ గ్రామం, మండలంలో ఏ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లను కేటాయించారనే వివరాలను తెలుసుకునేందుకు మండల అధికారుల నుంచి జిల్లా అధికారుల వరకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. గతంలో ఉన్న రిజర్వేషన్లు ఈ దఫా మారబోతున్నాయనే అంచనాలతో, ఎవరికివారు తమకు ఈసారి అవకాశం వస్తుందో, రాదోనంటూ లెక్కలు వేసుకుంటున్నారు.
మొత్తంమీద, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ కానున్న ఈ జీవో, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు గట్టి పునాది వేయనుంది. పకడ్బందీ వ్యూహం, సాంకేతిక సంసిద్ధత, వేగవంతమైన నిర్ణయాత్మకతతో ప్రభుత్వం ముందుకు కదులుతోంది. ఈ స్థానిక సమరం రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించనుంది.

**31 జిల్లాల్లో 565 మండలాల్లో**
రాంట్రంలోని 31 జిల్లాల్లో 565 మండలాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ క్షణం నుంచే ఎన్నికల నిబంధనలు అమలులోకి వస్తాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జెడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.–మొత్తం గ్రామ పంచాయితీలు 12,733లకు గానూ 1,12, 288 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయి షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అలాగే, మూఢు విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించారు. అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎస్ఈసీ తెలిపింది. పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నారు. ఈమేరకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది స్టేట్ ఎలక్షన్ కమిషన్. తక్షణమే ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని తెలిపారు.
తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఎవరూ అనర్హులో ఎన్నికల సంఘం ప్రకటించింది. నామినేషన్ల పరిశీలన తేదీ సమయానికి 21 ఏళ్లు నిండిన వారు మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులని రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. అలానే ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థులకు వారి గ్రామం లేదంటే స్థానిక నియోజకవర్గంలో తప్పకుండా ఓటు హక్కు కలిగి ఉండాలని తెలిపింది. అలానే ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లు, జడ్పీటీసీ, సభ్యులుగా పోటీ చేయడానికి కావాల్సిన అర్హతలపై మార్గదర్శకాలను విడుదల చేసింది.

**ఎం.వి.ఎస్. సత్య**
**హైదరాబాద్**

## ఎన్నికల యంత్రాంగం రెడీ




ఎన్నికల నిర్వహణకు సంబంధించిన లాజిస్టికల్ ఏర్పాట్లను ముమ్మరం చేయడం ప్రభుత్వ వ్యూహంలో అత్యంత కీలక భాగం. ఇది యంత్రాంగం సంసిద్ధతను తెలియజేస్తుంది:
1. కేంద్రాల సంసిద్ధత: గ్రామ, మండల, జడ్పీటీసీల వారీగా పోలింగ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వివరాలను సిద్ధం చేశారు.
2. అధికారుల నియామకం: ఆయా కేంద్రాలకు అవసరమైన రిటర్నింగ్ అధికారులు (%=ాం%), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సామగ్రి, మరియు యంత్రాంగానికి సంబంధించిన జాబితాలు కూడా సిద్ధమయ్యాయి.
3. శిక్షణా సూచనలు: ఎన్నికల నిర్వహణకు అవసరమైన శిక్షణకు సిద్ధంగా ఉండాలంటూ పంచాయతీరాజ్ శాఖ నుంచి జిల్లా కలెక్టర్లకు, ఎంపీడీవోలు సహా ఇతర అధికార యంత్రాంగానికి బుధవారం సాయంత్రం సందేశాలు వెళ్లాయి.
4. సామగ్రి పంపిణీ: గ్రామాల వారీగా అవసరమైన బ్యాలెట్ బాక్సులు, అత్యవసరం కోసం వినియోగించే బాక్సులను కూడా ఇప్పటికే మండలాలకు చేరవేశారు.
5. బ్యాలెట్ పత్రాలు: నమూనా బ్యాలెట్ పత్రాలు కూడా మండలాలకు చేరాయని, నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యాక, ఖరారైన అభ్యర్థులకు కేటాయించిన గుర్తుల ప్రకారం బ్యాలెట్ పత్రాలను ముద్రించే ఏర్పాట్లు చేస్తున్నారు.
ఈ సమగ్ర సన్నాహాలు, ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే, నిమిషాల వ్యవధిలో ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు యంత్రాంగం పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాయి.

## షెడ్యూల్ ఇలా...

మొదటగా రెండు విడతల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు.. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.
- 31 జిల్లాల్లో 565 మండలాల్లో ఎన్నికల నిర్వహణ
- 5749 ఎంపీటీసీలు.. 565 జెడ్పీటీసీలు..
- మొత్తం గ్రామ పంచాయితీలు 12,733
- మొత్తం వార్డులు 1,12, 288
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు
- అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు
- నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు

## వీరంతా పోటీ చేయడానికి అనర్హులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలతో పాటుగా.. గ్రామ సేవకులు, స్థానిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, స్థానిక సంస్థల ఎయిడెడ్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు..ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులని తెలిపింది. అలానే అసెంబ్లీ, పార్లమెంటు చట్టం ప్రకారం ఏర్పాటు చేసిన సంస్థలోని ప్రతినిధి పోటీ చేయడానికి అనర్హులని ఈసీ ప్రకటించింది.
పూర్తి స్థాయి బదిరులు, మతిస్థిమితం లేనివారు కూడా పోటీకి అనర్హులు. మతసంబంధమైన సంస్థల సభ్యులు, ఛైర్మన్లు కూడా పోటీ చేయడానికి వీళ్లేదని ప్రకటించింది. అలానే ఆర్టీసీ, సింగరేణిలో మేనేజింగ్ ఏజెంట్, సెక్రటరీ, మేనేజర్ హోదాలో పని చేస్తున్న వారు పోటీ చేయడానికి వీల్లేదు. వీరు కాక మిగిలిన ఉద్యోగులు పోటీ చేయడానికి అర్హులు. అలానే రేషన్ డీలర్లు ఈ ఎన్నికల్లో పోటీ చేయవచ్చు.
క్రిమినల్ కోర్టులో ఏవైనా నేరాలకు శిక్ష పడిన వ్యక్తి అనర్హుడు. వారు శిక్ష విధించిన డేట్ నుంచి 5 సంవత్సరాల వరకు సదరు వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేయకూడదు. జిల్లా పరిషత్, మండల, పంచాయతీలలో.. రాష్ట్ర, కేంద్రం ప్రభుత్వాల్లో ఏవైనా కాంట్రాక్టు, నిర్వహణకు ఒప్పందం చేసుకున్నా కాంట్రాక్టర్లు కూడా పోటీ చేయడానికి కూడా అనర్హులని ఎన్నికల సంఘం తెలిపింది.






## పకడ్బందీగా రిజర్వేషన్ల ప్రక్రియ

ఈ ఎన్నికల సన్నాహాల్లో రిజర్వేషన్ల ఖరారును అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని చూస్తున్నారు. వార్డు సభ్యుల స్థానం నుంచి జడ్పీ చైర్‌పర్సన్ వరకు అన్ని స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించే సీట్లను ఆయా సామాజిక వర్గాల జనాభా శాతాన్ని బట్టి ఇప్పటికే ఖరారు చేశారు.
ఈ ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు
1. రిజర్వేషన్ల ఖరారు సమీక్ష: రిజర్వేషన్ల ఖరారులో ఏమైనా తప్పొప్పులు ఉంటే సరిచూసుకునేందుకు బుధవారం వరకు జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.
2. వివరాల పరిశీలన: ఆ మేరకు కలెక్టర్లు ఖరారైన రిజర్వేషన్లు, జనాభా, సామాజిక వర్గాల వివరాలను మరోసారి పరిశీలించారు.
3. గోప్యత, నివేదన: ఈ వివరాలన్నింటినీ సీల్డ్ కవర్లలో భద్రపరిచి ఉంచగా, ఒక సెట్‌ను బుధవారం రాత్రి ప్రభుత్వానికి అందజేశారు.
4. అధికారుల కసరత్తు: ఈ అందిన సమాచారాన్ని పంచాయతీరాజ్ శాఖ క్రోడీకరించి, గురువారం సాయంత్రానికి సమగ్ర నివేదికలను ప్రభుత్వానికి అందించనుంది.
5. అధికారిక పర్యవేక్షణ: బుధవారం సచివాలయంలోని పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో పీఆర్ఆర్డీ డైరెక్టర్, ఇతర అధికారులు జీవో జారీకి అవసరమైన కసరత్తును నిర్వహించారు. అంతకుముందు జిల్లా స్థాయిలో జరిగిన రిజర్వేషన్ల ఖరారు కసరత్తును కూడా సీఎస్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి, పీఆర్ఆర్డీ డైరెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షించినట్టు తెలుస్తోంది.
రిజర్వేషన్ల గణాంక వివరాలు: ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ఆధారంగా ఖరారు చేశారు. అయితే, బీసీ రిజర్వేషన్లను కులగణన (ఎస్ఈఈఈపీసీ) సర్వే 2024 ప్రకారం పూర్తి చేశారు. అంతేకాకుండా, షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ సీట్లన్నీ కూడా ఎస్టీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా, మొత్తం సీట్లలో 50 శాతానికి తగ్గకుండా చేశారు. అన్ని కేటగిరీలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయడం జరిగింది.

# వెస్టిండీస్ చిత్తు చిత్తు



## రెండు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ లో మొదటి మ్యాచ్ లో టీమిండియా అద్భుత విజయం

## 31ఏళ్ల రికార్డు చెక్కు చెదరలేదు..

ఇంగ్లాండ్ తో జరిగిన 5 టెస్ట్ మ్యాచ్ల సిరీస్ను సమం చేసుకున్న తర్వాత, భారత జట్టు వెస్టిండీస్ తో జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్ల సిరీస్ లో మొదటి మ్యాచ్లో అద్భుత విజయం సాధించింది.

అహ్మదాబాద్ లో జరిగిన ఈ టెస్ట్ మ్యాచ్ మూడవ రోజునే వెస్టిండీస్ జట్టు చిత్తు అయింది. ఈ మ్యాచ్ లో వెస్టిండీస్ జట్టు బ్యాటింగ్ లో కానీ, బౌలింగ్లో కానీ ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. మరోవైపు, టీమిండియా తరపున ముగ్గురు ఆటగాళ్లు సెంచరీలు సాధించగా, వెస్టిండీస్ బ్యాట్స్మెన్ లు ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయారు. భారత బౌలర్ల ధాటికి నిలబడలేక, వెస్టిండీస్ ఒక ఇన్నింగ్స్, 140 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. దీంతో టీమిండియా 31 ఏళ్ల రికార్డును పదిలం చేసుకుంది.

టీమిండియాకు వ్యతిరేకంగా వెస్టిండీస్ బ్యాటింగ్ రెండు ఇన్నింగ్స్లలో పూర్తిగా విఫలమైంది. మొదటి ఇన్నింగ్స్లో వెస్టిండీస్ జట్టు కేవలం 162 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి సమాధానంగా టీమిండియా 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి, తమ ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేసింది. 286 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ను ప్రారంభించిన వెస్టిండీస్ జట్టు నుండి మంచి ప్రదర్శన ఆశించినప్పటికీ జట్టు మొత్తం పేకమేడలా కూలిపోయింది. మూడవ రోజు రెండో సెషన్ లోనే వెస్టిండీస్ కేవలం 146 పరుగులకు ఆలౌట్ అయింది.

వెస్టిండీస్ తరపున ఎలిక్ అథానాజ్ అత్యధికంగా 38 పరుగులు చేశాడు. జస్టిన్ గ్రేవ్స్ 25 పరుగులు, జైడెన్ సీల్స్ 22 పరుగులు చేశారు. మిగిలిన ఏ బ్యాట్స్మెన్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. భారత బౌలర్లు ఈ టెస్ట్ మ్యాచ్ లో వెస్టిండీస్ బ్యాట్స్మెన్ లను స్వేచ్ఛగా ఆడకుండా అడ్డుకున్నారు. రెండు ఇన్నింగ్స్లలోనూ అతిథి జట్టు తరపున ఏ బ్యాట్స్మెన్ కూడా హాఫ్ సెంచరీ సాధించలేకపోయారు. రవీంద్ర జడేజా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ సిరాజ్ 3 వికెట్లు, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు చరికొట్టారు. భారత బౌలర్లు సంయుక్తంగా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, వెస్టిండీస్ ను తక్కువ స్కోరులకే పరిమితం చేశారు. దీంతో భారత జట్టు సిరీస్లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ విజయం టీమిండియా బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల బలాన్ని మరోసారి నిరూపించింది.





# వరుసగా విఫలమవుతున్న సాయి సుదర్శన్



ఐపీఎల్ లో మంచి ఫార్మ్ కనబర్చిన సాయి సుదర్శన్ టెస్ట్ క్రికెట్ లో స్ట్రగుల్ అవుతున్నట్టు కనిపిస్తుంది. ఐపీఎల్లో అద్భుతంగా ఆడి ... టీమిండియాలో చోటు దక్కించుకున్న సుదర్శన్ కెరీర్ను నిలబెట్టుకోవడానికి తడబడుతున్నాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీ టెస్టు క్రికెట్లో కూడా పెద్దగా రాణించలేదు. అయినా కూడా వెస్టిండీస్ తో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ లో చోటు దక్కించుకున్నాడు. కానీ సొంతగడ్డపై కూడా విఫలమవుతున్నాడు.

భారత్ - వెస్టిండీస్ మధ్య జరుగుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్ లో మూడో స్థానంలో వచ్చిన సాయి సుదర్శన్ తొందరగా పెవిలియన్ చేరాడు. కేవలం ఏడు పరుగులు మాత్రమే చేసి రోస్టన్ ఛేజ్ బౌలింగ్లో ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. అయితే, విండీస్ సిరీస్కు ముందు ఆస్ట్రేలియా ఏతో జరిగిన అన్ అఫిసియల్ టెస్ట్ సిరీస్లో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలు సాధించి మంచి ఫామ్ కొనసాగించాడు. ఇలా వరుసగా సాయి సుదర్శన్ ఫెయిల్ అవుతుండడంతో విమర్శలు ఎదుర్కుంటున్నాడు. కరుణ్ నాయర్ ను పక్కన పెట్టి సాయి సుదర్శన్ కు టీమ్ లో చోటు ఇస్తే.. ఇలా అవకాశాన్ని వదులుకోకూడదని అంటున్నారు ఫ్యాన్స్.

## మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు

# ఉండడం కుదరదు

## అగార్కర్ కామెంట్స్



ఈ నెలలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్న భారత జట్టు ఖరారైంది. ఈ టూర్లో వన్డే సిరీస్ను సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ కెప్టెన్సీలోనే టీమ్ఇండియా ఆడుతుందని అంతా భావించారు. కానీ, సెలక్టర్లు రెగ్యులర్ కెప్టెన్గా ఉన్న రోహిత్ను తప్పించి ఆ బాధ్యతలు యంగ్ బ్యాటర్ శుభ్మన్ గిల్కు అప్పగించారు. దీంతో ఈ సర్ప్రైజ్కు అంతా షాకయ్యారు. అయితే జట్టు ప్రకటన సందర్భంగా టీమ్ఇండియా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గురించి మాట్లాడాడు. కెప్టెన్సీ మార్పుపై స్పందించాడు. మరి అతడు ఏమన్నాడంటే?

**భారత కెప్టెన్సీపై అజిత్ అగార్కర్ బీ** "మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు ఉండటం సాధ్యమయ్యే పని కాదు.అంతేకాదు ఈ మధ్య వన్డే ఫార్మాట్లో మ్యాచ్కు అతి తక్కువగా ఆడుతున్నాం. ప్రస్తుతం మా ఫోకస్ అంతా టీ20 వరల్డ్కప్పైనే ఉంది. అందుకు తగ్గట్లుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని గిల్కు చెప్పాం" అని అగార్కర్ చెప్పాడు.

**రోహిత్, విరాట్ ఫిట్నెస్పై :** "జట్టు ఎంపికకు కావాల్సిన అన్ని ఫార్మాలిటీలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పూర్తి చేసుకున్నారు. ఆయా ఆటగాళ్ల ఫిట్నెస్ కన్ఫార్మ్ చేయాలని జట్టులో ఎంపికైన వాళ్ల పేర్లను ఎప్పటికప్పుడు సెంటర్ ఫర్ ఎక్సెలెన్స్కు పంపించాం. అలాగే 2027 వన్డే వరల్డ్కప్ టోర్నీకి రోహిత్, విరాట్ ఎంపికపై ప్రస్తుతం ఎలాంటి చర్చ లేదు" అని పేర్కొన్నాడు.కాగా, ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ వన్డే, టీ20 సిరీస్లు ఆడనుంది. టీ20 సిరీస్కు సూర్యకుమార్ను కెప్టెన్గా ఎంపిక చేయగా, వన్డేలకు శుభ్మన్ గిల్ సారథిగా ఎంపికయ్యాడు. శ్రేయస్ అయ్యర్ను వన్డే జట్టుకు వైస్కెప్టెన్గా ఎంపిక చేశారు. టీ20 జట్టు సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్, గిల్, సంజు, తిలక్ వర్మ, రింకూ సింగ్, నితీష్ రానా, దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్, కుల్దీప్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్వన్డే జట్టు: శుభమన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టె న్), అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, అర్ష్దీప్ సింగ్, ప్రసిద్ కృష్ణ, ధ్రువ్ జురెల్, యషస్వీ జైస్వాల్

**ఆస్ట్రేలియా పర్యటన పూర్తి షెడ్యూల్ :** అక్టోబర్ 19 – తొలి వన్డే– పెర్త్, అక్టోబర్ 23 – రెండో వన్డే– అడిలైడ్, అక్టోబర్ 25 – మూడో వన్డే– సిడ్నీ, అక్టోబర్ 29 – తొలి టీ20– కాన్బెర్రా, అక్టోబర్ 31 – రెండో టీ20– మెల్బోర్న్, నవంబర్ 02 – మూడో టీ20– హెూబర్ట్, నవంబర్ 06 – నాలుగో టీ20– గోల్డ్ కోస్ట్, నవంబర్ 08 – ఐదో టీ20– బ్రిస్బేన్

# ఏసీసీ చీఫ్ నఖ్వీ యూటర్న్..

## ఆసియాకప్పుపై కీలక నిర్ణయం.. - బీసీసీఐ వార్నింగ్ కు తోకముడిసిన పాక్ మినిస్టర్

ఆసియాకప్ లో నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడినట్లే తెలుస్తోంది. ఈ టోర్నమెంట్ ఫైనల్లో పాకిస్థాన్ ను ఓడించిన ఇండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. అయితే మ్యాచ్ ముగిశాక కప్పుతో పాటు విన్నర్ మెడళ్లను టీమిండియాకు అప్పగించకుండా ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్ మోహిసిన్ నఖ్వీ తనతోపాటే తీసుకెళ్లాడు. అయితే అన్ని వైపులా ఒత్తిడి రావడంతోపాటు ఏసీసీ చీఫ్ గా నఖ్వీ పదవీచ్యుతి కోసం రెసల్యూషన్ తీసుకొస్తామని చెప్పడంతో నఖ్వీ.. కాస్త వెనుకంజ వేసినట్లు తెలుస్తోంది. కప్పు, మెడళ్లను టోర్నీ ఆతిథ్య బోర్డు యూఏఈకి అప్పగించి, తను సొంతదేశం పాక్ కు వెళ్లుతున్నట్లు సమాచారం.

**పొలిటికల్ మైలైజీ కోసం..** ఇక ఇండియా, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను క్యాష్ చేసుకుని తన పొలిటికల్ మైలేజీ పెంపు కోసమే నఖ్వీ ఇలా చేశాడని తెలుస్తోంది. పాక్ హెూం మినిస్టర్ అయిన నఖ్వీ.. రాగద్వేషాలకు అతీతంగా ఉండాల్సింది పోయి, భారత్ ను ఇబ్బంది పెట్టేలా వ్యవహరించాడని అతని వ్యవహారశైలిని బట్టి గమనించవచ్చు. పాక్ లో ఇండియన్ టీమ్ ను ఇబ్బంది పెట్టి, తన వ్యక్తిగత మైలేజీని పెంచుకోవాలని తను భావించాడు. ఇక ఈ విషయంలో బీసీసీఐ పెద్దలు .. ఇప్పటికే అతనితో సమావేశమైనప్పటికీ ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. ఆ సమావేశంలో నఖ్వీ, బీసీసీఐ సభ్యుల మధ్య చర్చ జరిగింది. అయితే తన ఆఫీస్ కు వచ్చి, ట్రోఫీ తీసుకోవాల్సిన నఖ్వీ సూచించగా, అందుకు బోర్డు అంగీకరించలేదు. ఈ సమావేశంలో బోర్డు నుంచి ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, మాజీ ట్రెజరర్ ఆశీష్ పాల్గొన్నారు.

**ఐసీసీ వద్ద తేల్చుకోనున్న..** చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రాంతీయ బోర్డు చైర్మన్ .. ఒక దేశానికి వత్తాసు పలికే విధంగా వ్యవహరించడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. నఖ్వీ వ్యవహార శైలిపై ఇప్పటికే ఐసీసీకి ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. అలాగే వచ్చేనెలలో జరిగే సమావేశంలో ఈ విషయాన్ని తేల్చుకోవాలని బోర్డు పట్టుదలగా ఉంది. మరోవైపు త్వరలోనే యూఏఈ బోర్డు నుంచి కప్పుతోపాటు మెడళ్లను బీసీసీఐ సొంతం చేసుకుంటుందని తెలుస్తోంది. ఇక ఎన్నడూ లేని విధంగా ఈసారి దాయాదులు ఇండియా, పాక్ మధ్య మ్యాచ్ లు ఉద్రిక్తంగా



జరిగిన సంగతి తెలిసిందే. మూడుసార్లు జరిగిన ఈ మ్యాచ్ ల్లో టీమిండియానే గెలిచి హ్యాట్రిక్ సాధించడంతోపాటు అజేయంగా నిలిచి కప్పును సొంతం చేసుకుంది. ఓవరాల్ గా ఇది ఇండియాకు తొమ్మిదో ఆసియాకప్పు టైటిల్ కావడం విశేషం.

# వన్డే కెప్టెన్గా రోహిత్ను తప్పించిన బీసీసీఐ..!

## ఆసీస్ తో వన్డే సిరీస్కు కెప్టెన్ యంగ్ ప్లేయర్ శుభ్ మన్ గిల్కు పగ్గాలు



టీమిండియా సీనియర్ ప్లేయర్, కెప్టెన్గా 2024లో టీ20 వరల్డ్ కప్, 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన రోహిత్ శర్మకు బీసీసీఐ ఊహించని షాకిచ్చింది. తాజాగా ఆస్ట్రేలియా వన్డే సిరీస్ కోసం ప్రకటించిన జట్టులో రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించింది. అతని స్థానంలో యంగ్ ప్లేయర్, భారత టెస్టు జట్టు కెప్టెన్ శుబ్మన్ గిల్కు వన్డే కెప్టెన్సీ పగ్గాలు అప్పగించింది. కాగా టీ20 వరల్డ్ కప్ విజయం తర్వాత టీ20 ఫార్మాట్కు, ఆ తర్వాత టెస్టు ఫార్మాట్కు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు.

రోహిత్ వన్డే వరల్డ్ కప్ 2027 వరకు ఈ ఫార్మాట్ ఆడాలని అనుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. మరి అప్పటి వరకు రోహితే కెప్టెన్గా ఉంటాడని అంతా భావించారు. కానీ, అనూహ్యంగా రోహిత్ను తప్పించి, అతని ప్లేస్లో శుబ్మన్ గిల్ను బీసీసీఐ కెప్టెన్గా నియమించింది. దీంతో టెస్టు, వన్డే రెండు ఫార్మాట్లకు టీమిండియా కెప్టెన్గా అయ్యాడు గిల్. టీ20 జట్టుకు మాత్రం సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్గా వ్యవహరిస్తున్నాడు. కాగా గిల్ కెప్టెన్గా టీమిండియా ఆస్ట్రేలియాతో వారి దేశంలో ఈ నెల 19 నుంచి మూడు వన్డేలు ఆడనుంది. అలాగే 5 టీ20ల సిరీస్ కూడా ఆడుతుంది.

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికారు. ఇప్పుడు ఇద్దరూ వన్డే క్రికెట్పైనే దృష్టి పెట్టారు. ఛాంపియన్స్ ట్రోఫీని గెలిచిన తర్వాత, ఇద్దరు దిగ్గజాలు ఏడు నెలల పాటు అంతర్జాతీయ క్రికెట్కు దూరంగా ఉన్నారు, కాని ఇద్దరూ తమ బ్యాట్తో తాము ఇంకా టీమ్ ఇండియాకు ముఖ్యమని నిరూపించారు. కోహ్లీ పాకిస్తాన్పై సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ-ఫైనల్లో జట్టు కోసం అత్యధిక పరుగులు చేశాడు. అదే సమయంలో, రోహిత్ న్యూజిలాండ్తో జరిగిన ఫైనల్లో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు.

**గాయపడిన ఆటగాళ్ల కొరత :** ఈ సిరీస్లో భారత్కు హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్ లేకపోవడం లోటుగా ఉంటుంది. హార్దిక్ క్వాడ్రిస్ప్స్ గాయంతో బాధపడుతుండగా, పంత్ ఇప్పటికీ కాలి గాయం నుంచి పూర్తిగా కోలుకోలేదు. అటువంటి పరిస్థితిలో, మిడిల్ ఆర్డర్, ఫినిషర్ పాత్రపై సెలెక్టర్లకు సవాలు ఉంటుంది.

**ప్రస్తుతానికి పెద్ద నిర్ణయం లేదు :** ఈ సీజన్లో భారత్ ఆస్ట్రేలియాతో మూడు వన్డేలు, న్యూజిలాండ్తో మూడు వన్డేలు ఆడాల్సి ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. కాబట్టి, పెద్ద మార్పులకు అవకాశం తక్కువ. వచ్చే ఏడాది స్వదేశంలో జరిగే టీ20 ప్రపంచ కప్, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ పాయింట్లు సాధించడం బోర్డు ప్రాధాన్యత.

**సంకేతం ఇచ్చిన జియో హాట్స్టార్ :** ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జియో హాట్స్టార్ వన్డే సిరీస్ ప్రమోషనల్ టీజర్లో రోహిత్, కోహ్లీ చిత్రాలను చేర్చింది. ఇద్దరు దిగ్గజాలు ఈ సిరీస్లో భాగమవుతారని, రోహిత్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టవచ్చని ఇది సూచిస్తుంది.



# వరుసగా ఆరు ఓటములు



వెస్టిండీస్తో తొలి టెస్టులో గెలుపు పట్ల టీమిండియా కెప్టెన్ శుబ్మన్ గిల్ హర్షం వ్యక్తం చేశాడు. ఇదొక సంపూర్ణ మ్యాచ్ అని.. రెండు ఇన్నింగ్స్లో బౌలర్లు రాణించిన తీరు అద్భుతమని కొనియాడాడు. బ్యాటింగ్ పరంగానూ తాము గొప్పగా ఆడామని.. ముగ్గురు సెంచరీలు చేయడం సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నాడు.ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా టీమిండియా టెస్టు సారథిగా గిల్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ గడ్డ మీద బ్యాటర్గా, కెప్టెన్గా రాణించిన ఈ కుడిచేతి వాటం ఆటగాడు.. ఐదు మ్యాచ్ల సిరీస్ను 2-2తో సమం చేసుకున్నాడు. అయితే, ఇంగ్లండ్ గడ్డ మీద ఐదు టెస్టుల్లోనూ గిల్ టాస్ ఓడిపోయాడు.

తాజాగా వెస్టిండీస్తో తొలి టెస్ట్ లోనూ ఇదే రిపీటైంది. అయితే, సారథిగా టాస్ ఓడినా మ్యాచ్లు మాత్రం గెలిచాడు గిల్. ఈ నేపథ్యంలో విండీస్పై విజయానంతరం మాట్లాడు తూ.. "వరుసగా ఆరుసార్లు టాస్ ఓడిపోయాను.అయితే, మ్యాచ్లు మాత్రం గెలుస్తూనే ఉన్నాం. కాబట్టి టాస్లో ఓడిన ప్రభావం పడిందని అనుకోను. దానిని అసలు లెక్కచేయను. ఇదొక సంపూర్ణ మ్యాచ్. విజయం పట్ల సంతోషంగా ఉంది.

**ఎలాంటి ఫిర్యాదులూ లేవు :** ముగ్గురు సెంచరీలు చేశారు. ఈ మ్యాచ్లో మా ఫీల్డింగ్ రెండు ఇన్నింగ్స్లోనూ భేషుగ్గా ఉంది. ఏ విషయంలోనూ ఎలాంటి ఫిర్యాదులూ లేవు. ఈ పిచ్ బ్యాటింగ్కు బాగానే ఉంది.

అయితే, నేను, జైస్వాల్ మెరుగ్గా ఆడలేకపోయాము. శుభారంభం అందుకున్నా దానిని కొనసాగించలేకపోయాము. ఇక మా స్పిన్నర్ల గురించి ప్రత్యేకంగా చెప్పేదేమీ లేదు. నాణ్యమైన స్పిన్నర్లు జట్టులో ఉన్నారు. వారిని రొటేట్ చేసుకోవడమే కష్టం. అయితే, ఇలాంటి సవాలు ఎదురుకావడం జట్టుకు మంచిదే.

**కెప్టెన్గా చాలా విషయాలు నేర్చుకుంటున్నా** అవసరమైనప్పుడు ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండి పని పూర్తి చేస్తారు. మా జట్టులో యువకులు ఎక్కువగా ఉన్నారు. కెప్టెన్గా నేను చాలా విషయాలు నేర్చుకుంటున్నా. క్లిష్ట పరిస్థితులను ఎలా అధిగమించాలో తెలుసుకుంటున్నా. జట్టుగా మేమంతా ఇప్పటికీ నేర్చుకునే దశలోనే ఉన్నాం.

అనుభవం గడించే కొద్దీ మేము మరింత సానుకూలంగా.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలం" అని గిల్ చెప్పుకొచ్చాడు. కాగా విండీస్తో తొలి టెస్టులో కేఎల్ రాహుల్ (100), ధ్రువ్ జురెల్ (125), రవీంద్ర జడేజా (104- నాటౌట్) సెంచరీలు చేయగా.. గిల్ 50 పరుగులు సాధించాడు. ఇక బౌలర్లలో పేసర్లు సిరాజ్ ఓవరాల్గా ఏడు వికెట్లు తీయగా.. బుమ్రా మూడు వికెట్లు కూల్చాడు. స్పిన్నర్లలో రవీంద్ర జడేజా నాలుగు, కుల్దీప్ యాదవ్ నాలుగు, వాషింగ్టన్ సుందర్ రెండు వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు.

# 'మహాశక్తి' పవర్ ఫుల్ ఫస్ట్ లుక్



నయనతార లీడ్ రోల్ లో సుందర్ సి దర్శకత్వంలో తమిళ చిత్ర పరిశ్రమలోని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలలో ఒకటైన వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, ఐవీ ఎంటర్టైన్మెంట్తో కలిసి బిగ్గెస్ట్ పాన్ ఇండియా ఎంటర్టైనర్లలో ఒకటైన 'మూకుతి అమ్మన్ 2'ను నిర్మిస్తోంది. అవ్ని సిని మాక్స్ (పి) లిమిటెడ్, రౌడీ పిక్చర్స్ సహ నిర్మాతలు. మూకుతి అమ్మన్ పార్ట్ 1 భారీ విజయాన్ని సాధించింది, తెలుగు డబ్బింగ్ వెర్షన్ అమ్మోరు తల్లికి బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ లభించింది. దసరా శుభ సందర్భంగా 'మూకుతి అమ్మన్ 2' తెలుగు టైటిల్ ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి మహాశక్తి అనే టైటిల్ పెట్టారు. నయనతారని అమ్మవారి రూపంలో ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పవర్ ఫుల్ గా వుంది.

వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ డాక్టర్ ఇషారి కె గణేష్ ఐవీ ఎంటర్టైన్మెంట్తో కలిసి మూమహాశక్తిని భారీ స్థాయిలో విజువల్ వండర్ గా నిర్మిస్తున్నారు.

'మూకుతి అమ్మన్ 2' అన్ లిమిటెడ్ నవ్వులతో కూడిన ఎక్సయిటింగ్ కథాంశంతో వుంటుంది. సుందర్ సి, నయనతార తొలిసారి కలిసి నటిస్తున్న చిత్రం కావడంతో అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. నయనతార లీడ్ రోల్ లో నటిస్తుండగా, దునియావిజయ్, రెజీనా కాసాం డ్రా, యోగి బాబు, ఊర్వశి, అభినయ, రామచంద్ర రాజు, అజయ్ ఘోష్, సింగం పులి, విచ్చు విశ్వనాథ్, ఇనియా, మైనా నందిని ఈ చిత్రంలో ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి హిప్ హాప్ ఆది సంగీతం అందిస్తు న్నారు. గోపీ అమర్నాథ్ సినిమాటోగ్రాఫర్, ఫెన్నీ ఆలివర్ ఎడిటర్. వెంకట్ రాఘవన్ సంభాషణలు అందిస్తున్నారు, గురురాజ్ ఆర్ట్ వర్క్ను పర్యవేక్షిస్తున్నారు. రాజశేఖర్ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రఫీ చేస్తున్నారు. మహాశక్తి ఎక్సయిటింగ్ యాక్షన్, బలమైన కథాంశం, అన్ లిమిటెడ్ నవ్వులతో కూడిన పూర్తి స్థాయి ఎంటర్టైనర్గా ఉంటుంది. ఈ చిత్రం అన్ని దక్షిణ భారత భాషలు, హిందీలో పాన్ ఇండియా విడుదల కానుంది.

# నవంబర్ 7న 'ది గర్ల్ ఫ్రెండ్'



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు.

ఈ రోజు ఓ స్పెషల్ వీడియోతో "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. నవంబర్ 7న ఈ చిత్రాన్ని హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. 'ప్రేమికులుగా మనం ఒకే టైపా, ఒకరికొకరం ఎంతవరకు కరెక్ట్ ?, రకరకాల కారణాలతో కలిసే ప్రేమికుల్లో ఎంతమందికి ఈ క్లారిటీ ఉంటుంది ?. మీకు ఉందా ?, నవంబర్ 7న థియేటర్స్ కు రండి డిస్కస్ చేద్దాం..' అంటూ ప్రేక్షకుల్ని రశ్మిక, దీక్షిత్ ఇన్వైట్ చేస్తున్న రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ వీడియో ఇన్నోవేటివ్ గా ఉండి ఆకట్టుకుంటోంది.

# శ్రీ విష్ణు x రామ్ అబ్బరాజు2 అనౌన్స్‌మెంట్



ప్రతిష్టాత్మక పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ మరో ఎక్సయిటింగ్ కొత్త ప్రాజెక్ట్ను అనౌన్స్ చేసింది. హిలేరియస్ బ్లాక్బస్టర్ సామజవరగమనను అందించిన తర్వాత కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు, దర్శకుడు రామ్ అబ్బరాజు మరోసారి ఈ వెంచర్ కోసం జతకడుతున్నారు. ఇది మరింత వైల్డ్, ఫన్ గా ఉంటుందని హామీ ఇస్తుంది. 'శ్రీ విష్ణు %ఇ% రామ్ అబ్బరాజు 2' కంప్లీట్ డిఫరెంట్ స్టయిల్ లో కొత్త కథాంశంతో కూడిన ఫ్రెష్ స్క్రిప్ట్. కాన్సెప్ట్, హై-వోల్టేజ్ హ్యూమర్ ఎక్కువగా వుండే కథనంతో, ఈ చిత్రం నాన్-స్టాప్ వినోదాన్ని అందించబోతోంది. ఈ చిత్రం దసరా శుభ సందర్భంగా గ్రాండ్ గా లాంచ్ చేశారు. ముహూర్తపు సన్నివేశానికి సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ క్లాప్ కొట్టారు. స్క్రిప్ట్ను నారా రోహిత్తో కలిసి నిర్మాతలకు అందజేశారు. నరేష్, వెన్నెల కిషోర్, సుదర్శన్, దర్శకులు వివేక్ ఆత్రేయ, హసిత్ గోలి కూడా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. సామజవరగమనకి పని చేసిన రైటర్స్ భాను భోగవరపు, నందు సావిరిగణ మరోసారి స్క్రిప్ట్ రాయడానికి చేతులు కలిపారు. వారి సహకారం మరో మెమరబుల్ మూవీని అందించబోతోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బలమైన తారాగణం, టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. త్వరలో మేకర్స్ మిగతా వివరాలు తెలియజేస్తారు.

# 'మిత్ర మండలి' చూడదగ్గ క్లీన్ ఎంటర్టైనర్



బివి వర్క్స్ బ్యానర్పై బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్పై కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్ఎమ్, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా నటించారు, వీరిలో వెన్నెల కిషోర్, సత్య, వి.టి.వి. గణేష్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. టీజర్, 'కట్టండుకో జానకి', 'స్వేచా స్టాండు', 'జంబర్ గింబర్ లాలా' వంటి పాటలతో 'మిత్ర మండలి'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. ఇక ఈ క్రమంలో సినిమా ప్రమోషన్స్లో భాగంగా ఇటీవలే ఈ చిత్ర బృందం విజయవాడ ఉత్సవ్ ఈవెంట్లో సందడి చేసింది. దసరా సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో.. ప్రెజెంటర్ బన్నీ వాస్ మాట్లాడుతూలి .. 'మేము 'లిటిల్ హార్ట్స్'తో ఎంతగా అయితే నవ్వించామో ఈ 'మిత్ర మండలి'తోనూ అంతే స్థాయిలో ఖచ్చితంగా నవ్విస్తాము. ఆడియెన్స్ను ఎంటర్టైన్ చేసేందుకే ఈ చిత్రాన్ని రూపొందించాం. సినిమా చూసి మీరు నవ్వి నవ్వి కడుపునొప్పితో థియేటర్ నుంచి బయటకు వెళ్తారు' అని అన్నారు. నిర్మాత భాను ప్రతాప మాట్లాడుతూ .. 'మా ఈ కార్యక్రమానికి విచ్చేసిన విజయవాడ ప్రజలకు ధన్యవాదాలు. మా 'మిత్ర మండలి' బృందంతో ఈ ఉత్సవ్లో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. అక్టోబర్ 16న అందరినీ నవ్వించేందుకు మేం థియేటర్లోకి వస్తున్నామ'ని అన్నారు.

# అశ్లీలతకు తావు లేని 'శశివదనే'



రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన చిత్రం 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్స్ కంపెనీ, ఎస్.వి.ఎస్ స్టూడియోస్ బ్యానర్స్పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల సినిమాను నిర్మించారు. సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. అక్టోబర్ 10న రిలీజ్ కానున్న ఈ మూవీ శనివారం నాడు మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్లో హీరో రక్షిత్ అట్లూరి మాట్లాడుతూ .. 'నాకు మూడేళ్ల క్రితం తేజ గారు ఈ కథ గురించి చెప్పారు. సాయి చెప్పిన కథ మొదట్లో నాకు నచ్చలేదు. ఆయనేం చెబుతున్నాడో కూడా అర్థం కాలేదు. కథగా అయితే అర్థం కాలేదు కానీ ఆయన చెప్పిన సీన్లు నచ్చాయి. ఆయన తీసిన షార్ట్ ఫిల్మ్స్ కూడా చూశాను. ఇందులో ఆయన రాసుకున్నట్టుగా ఫాదర్ అండ్ సన్ ఎమోషనల్ సీన్స్ ఇంత వరకు తెలుగులో రాలేదు. శ్రీమాన్ గారు చేసిన పాత్ర అందరికీ గుర్తుండిపోతుంది. సినిమా చాలా బాగా వచ్చింది. గోదావరి జిల్లాల్ని అద్భుతంగా చూపించిన సాయి కుమార్ పనితనం గురించి అందరూ చెప్పుకుంటారు. గౌరీ గారి క్యాస్ట్యూమ్స్, శర్వా మ్యూజిక్, అనుదీప్ ఆర్ఆర్ అన్నీ అద్భుతంగా కుదిరాయి. కోమలి గారు అద్భుతమైన నటి. తేజ గారికి, అభిలాష్ గారికి మంచి సక్సెస్ రావాలి. సాయికి డైరెక్టర్గా మంచి పేరు రావాలి. కెమెరామెన్ సాయి గారికి ఆల్రెడీ ప్రశంసలు వస్తున్నాయి. అశ్లీలతకు తావు లేకుండా నిజాయితీగా ఓ మంచి సినిమాను చేశాం. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఆనందంతో బయటకు వస్తారు. ఏ ఒక్కరినీ నిరాశ పర్చదు అని మాత్రం చెప్పగలను. అక్టోబర్ 10న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

డైరెక్టర్ సాయి మోహన్ మాట్లాడుతూ .. 'నేను ఇండస్ట్రీలోకి రావాలన్నది మా నాన్న కల, కోరిక. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన తేజ గారికి, గౌరీ గారికి థాంక్స్. రక్షిత్ గారు ఓ పది రోజుల షూటింగ్ తరువాత నన్ను చాలా గట్టిగా నమ్మారు. 'శశివదనే' సినిమాను మీడియా ముందుకు తీసుకు వెళ్తోంది. సాయి కుమార్ నాకు మంచి విజువల్స్ ఇచ్చారు. నేను రాసుకున్న కథను అందమైన పెయింటింగ్లా మార్చాడు. శర్వా, అనుదీప్ నాకు మంచి మ్యూజిక్, ఆర్ఆర్ ఇచ్చారు. నేను ఎంత అందంగా రాసుకున్నానో.. అంతకు మించి అనేలా కోమలి గారు నటించారు. అని అన్నారు.

హీరోయిన్ కోమలి ప్రసాద్ మాట్లాడుతూ .. "శశివదనే' నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. నేను ఇందులో పోషించిన పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఈ టీంలోని చాలా మంది కొత్త వారే. అందరూ ప్రాణం పెట్టి పని చేశారు. అక్టోబర్ 10న మా చిత్రం రాబోతోంది. క్లైమాక్స్ చాలా కొత్తగా ఉంటుంది. థియేటర్లో అందరినీ మా సినిమా కచ్చితంగా సర్ ప్రైజ్ చేస్తుంది' అని అన్నారు.

## నందు, అవికా గోర్ జంటగా

# 'అగ్లీ స్టోరీ' టీజర్



నందు, అవికా గోర్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'అగ్లీ స్టోరీ'. రియా జియా ప్రొడక్షన్స్ పతాకం మీద సీహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ నిర్మిస్తున్నారు. ప్రణవ స్వరూప్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదˆలైన టైటిల్ గ్లింప్స్, 'హే ప్రియతమా' లిరికల్ సాంగ్ రిలీజ్ ఎక్స్ట్రాడినరీ రెస్పాన్స్ అందుకున్నాయి. దసరా సందర్భంగా ప్రేక్షకు లకు శు భాకాంక్షలు చెబుతూ ఇంటెన్స్ టీజర్ రిలీజ్ చేశారు. మంటల మీదుగా సిగరెట్ కాలుస్తున్న నందును 'అగ్లీ స్టోరీ' టీజర్లో ముందుగా పరిచ యం చేశారు. అతడిది పర్వర్ట్ క్యారెక్టర్ అన్నట్టు సన్నివేశాలు ఉన్నాయి. తర్వాత అవికా గోర్ పరిచయం జరిగింది. నందును కాకుండా అవికా గోర్ మరొక అబ్బాయిని ప్రేమిస్తుంది. మరొకరిని ప్రేమించానని, పెళ్లి కూడా చేసుకోవాలని అనుకుంటున్నామని అవికా గోర్ చెప్పినా సరే నందు వదలడు. వేధిస్తాడు. 'వాళ్ళది ప్రేమ, అందుకే కలిసుకున్నారు. నీది కోరిక, అందుకే నువ్వు ఇక్కడ ఉన్నావ్' అని డైలాగ్ వస్తుంటే స్క్రీన్ మీద అవికా గోర్ - రవితేజ మహాదాస్యం పెళ్లిని, మెంటల్ ఆస్పత్రిలో నందును చూపించారు. కథలో ట్విస్టులతో పాటు చివర్లో అవికా గోర్ ప్రేమ కోసం నందు ఎందుకు కన్నీళ్లు పెట్టుకున్నాడు? అనేది సినిమాలో చూడాలి. నందు, అవికా గోర్ జంటగా నటిస్తున్న ఈ సినిమాలో శివాజీ రాజా, రవితేజ మహదాస్యం, ప్రజ్ఞ లాంటి టాలెంటెడ్ కాస్ట్ నటిస్తున్నారు. సినిమాటోగ్రఫీ శ్రీ సాయికుమార్ దారా, కొరియోగ్రఫీ ఈశ్వర్ పెంటి, ఎడిటింగ్ శ్రీకాంత్ పట్నాయక్, సోమ మిథున్, ఆర్ట్ డైరెక్షన్ విఠల్ కోసనం, పీఆర్ఓ మధు వీఆర్ లాంటి టీమ్ ఈ ప్రాజెక్ట్కి స్ట్రెంగ్త్ యాడ్ చేసింది.

# 'ఉత్తర' ఫస్ట్ లుక్ పోస్టర్



శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నటుడు శివాజీ నిర్మాతగా తెరకెక్కిస్తున్న చిత్రంలో నటి లయ ముఖ్య పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే. శివాజీ ప్రొడక్షన్ హౌస్లో రానున్న ఈ చిత్రానికి సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈటీవీ విన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు.. దసరా సందర్భంగా అక్టోబర్ 2న ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ మూవీ నుంచి దసరా స్పెషల్గా నటి లయ పోషించిన పాత్రకు సంబంధించిన పరిచయాన్ని చేశారు. లయ ఈ చిత్రంలో ఉత్తర అనే గృహిణి పాత్రను పోషిస్తున్నారు. ఈ క్యారెక్టర్లో ఎన్నో వేరియేషన్స్ ఉన్నాయని పోస్టర్ను చూస్తేనే తెలుస్తోంది. పైకి ఒకలా.. లోపల ఇంకోలా ఎమోషన్స్ను దాచుకునే ఈ పాత్రలో లయ చాలా కొత్తగా, డిఫరెంట్ గా కనిపించబోతోన్నారని తెలుస్తోంది. బయటకి సాధారణ మహిళగా కనిపిస్తూనే, లోపల క్రిమినల్ నేచర్ ను దాచిపెట్టుకుంటూ, డ్యూయల్ బిహేవియర్ తో (రెండు రకాల మనస్తత్వాలతో) సాగే ఈ పాత్రలో లయ తన నట విశ్వరూపాన్ని చూపించబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. తన కుటుంబం జోలికి వస్తే, ఎంత దూరమైనా వెళ్ళడానికి సిద్ధపడే వ్యక్తిగా, మల్టిపుల్ షేడ్స్ ఉన్న ఇలాంటి పాత్రలో లయ కనిపించబోతున్నారు. ఈ పోస్టర్లో లయను, ఆమె చేతిలో ఉన్న ఆయుధాలను చూస్తే, ఆమె పాత్రలో ఎన్ని షేడ్స్ ఉంటాయో అర్థం అవుతుంది. ఇక ఈ మూవీకి మిథిల్ కుమార్, సుధీర్ శ్రీరామ్ కథను అందించారు. ఈ సినిమాకు రిత్విక్ రెడ్డి కెమెరామెన్గా, రంజిన్ రాజ్ సంగీత దర్శకుడిగా పని చేస్తున్నారు.

# 'మావా' పూజా కార్యక్రమాలతో ప్రారంభం



ప్రేమ్, వాసంతిక హీరో హీరొయిన్లు గా దళపతి, రాహుల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మావా సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం అయ్యింది, వెంకటేష్ మూవీస్ ప్రొడక్షన్ నెంబర్ 2 గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఏ.ఆర్.ప్రభావ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు, వెంకటేష్ బాలసాని నిర్మాతగా ఈ మూవీ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు గ్రాండ్ గా జరిగా యి. మూవీ నిర్మాత వెంకటేష్ బాలసాని క్లాప్ ఇవ్వగా ఆయన సతీమణి పద్మ కెమెరా స్విచ్ ఆన్ చేశారు, మూవీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సత్య సిరికి గౌరవ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# 'పురుష' చిత్రీకరణ పూర్తి



కంటెంట్ ఈజ్ కింగ్ అని కొత్తగా చెప్పాల్సిన పని లేదు. అలాంటి కంటెంట్లో హాస్య భరితమైన చిత్రాలు ఎవర్ గ్రీన్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కామెడీతో పాటుగా, సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే చిత్రాలు అయితే ఆడియెన్స్ను ఇట్టే ఆకట్టుకుంటాయి. అలాంటి ఓ డిఫరెంట్ కామెడీ మూవీని కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల కోటేశ్వరరావు ఆడియెన్స్కు అందించనున్నారు. పవన్ కళ్యాణ్ను తెలుగు తెరకు పరిచయం చేస్తూ 'పురుష:' అనే సినిమాను బత్తుల కోటేశ్వరరావు భారీ ఎత్తున నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీతో వీరు ఉలవల దర్శకుడిగా పరిచయం కానున్నారు. వీరు ఉలవల ఇంతకు ముందు మళ్లీ రావా, జెర్సీ, మసూద చిత్రాలకు సహాయ దర్శకుడిగా పని చేసారు. ఈ కామెడీ బేస్డ్ చిత్రంలో పవన్ కళ్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ ప్రధాన పాత్రల్లో నటించారు. వెన్నెల కిషోర్, వి.టి.వి.గణేష్, అనంత శ్రీరామ్, పమ్మి సాయి, మిర్చి కిరణ్ వంటి కమెడియన్స్ అద్భుతమైన పాత్రల్ని పోషిస్తున్నారు. అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైన్మెంట్ ఇచ్చే ఈ మూవీలో వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్లు కథానాయికలుగా నటిస్తున్నారు. గబి రాక్, అనైరా గుప్తా కీలక పాత్రలు పోషించారు. తాజాగా ఓ ప్రత్యేక గీతంతో షూటింగ్కు గుమ్మడికాయ కొట్టేశారు. చిత్రీకరణ ముగియడంతో యూనిట్ అంతా కూడా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. కొత్త హీరో అయినప్పటికీ తన పర్ఫామెన్స్తో అదరగొట్టేశాడని యూనిట్ చెబుతోంది. నిర్మాతకు మొదటి ప్రాజెక్ట్ అయినప్పటికీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# 10న వరల్డ్ వైడ్‌గా 'అరి'



ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ( ఆర్ వీ రెడ్డి ) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి, శేషురెడ్డి మారంరెడ్డి, నాయుడు నిర్మిస్తున్న సినిమా 'అరి'. లింగ గుబపనేని కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "పేపర్ బాయ్" చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. విజయదశమి సందర్భంగా 'అరి' సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'అరి' సినిమాను ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించే కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటు ఒక మంచి మెసేజ్ తో 'అరి' సినిమాను రూపొందించారు దర్శకుడు జయశంకర్. ఇప్పటికే ఈ సినిమా పాటలు ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ప్రమోషనల్ కంటెంట్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే థియేట్రికల్ గా 'అరి' మూవీ ఘన విజయాన్ని సాధిస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044